


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

వరంగల్ | 21-06-2026 ఆదివారం | సంపుటి : 11 | సంచిక : 359 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur | Follow us on






# తెలంగాణకు అత్యంత కీలకమైన ప్రాజెక్టు

- ఢిల్లీ వేదికగా మెట్రో పంచాయితీ
- మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీకి సీఎం రేవంత్ ముందడుగు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ లేఖ
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై నజర్

**హైదరాబాద్, జూన్ 20 (వుదయం) :** భాగ్యనగర రవాణా రంగానికి తలమానికంగా మారిన హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పెండింగ్ అంశాల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం వేగం పెంచింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం ఒక లేఖ రాశారు. ముఖ్యంగా మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ (IRFC) ఫైనాన్సింగ్ వంటి కీలక అంశాలపై కేంద్రంతో చర్చించాల్సి ఉందన్నారు. 22, 23 తేదీల్లో ఢిల్లీ పర్యటన.. కేంద్ర మంత్రితో భేటీకి విజ్ఞప్తి ఈ నెల 22, 23వ తేదీల్లో (సోమ, మంగళవారాలు) తాను అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీలో ఉంటానని లేఖలో సీఎం పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అత్యంత కీలకమైన ప్రాజెక్టు: సీఎం రేవంత్‌రెడ్డి "మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రానికే అత్యంత కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలపై కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవడం ఎంతో అవసరం. కేంద్ర రైల్వే మంత్రితో భేటీ ఖరారైతే.. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని రకాల అవసరమైన పత్రాలు, నివేదికలతో స్వయంగా హాజరవుతాను. ఈ సమావేశం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వీలైనంత త్వరగా తెలియజేయాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి తన లేఖలో స్పష్టం చేశారు.

# యోగాసనాలతో మెరిసిన సికింద్రాబాద్

## గవర్నర్, కేంద్ర మంత్రి, సినీ తారల యోగా సాధన







**హైదరాబాద్, జూన్ 20 (వుదయం) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానం యోగా సాధకులతో కిక్కిరిసిపోయింది. ఇక్కడ నిర్వహించిన భారీ యోగా ప్రదర్శనలో ప్రజలు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఆసనాలు వేశారు. ఈ వేడుకకు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై యోగా సాధన చేశారు. వారితో పాటు ఎంపీలు ఈటల రాజేందర్, డాక్టర్ కె. లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.నిత్యం యోగాతోనే రోగాలకు దూరం: కిషన్‌రెడ్డి ఏటా నిర్వహిస్తున్న తరహాలోనే ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా ఏర్పాటు చేశామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఎలాంటి శారీరక, మానసిక రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండొచ్చని ఆయన పిలుపునిచ్చారు.

# సంకెళ్ల నుంచి బెంగాల్‌కు విముక్తి

- టీఎంసీ, కాంగ్రెస్‌లపై ప్రధాని మోదీ నిప్పులు
- ఓటు బ్యాంకు కోసం మమత చొరబాట్లను ప్రోత్సహించారు
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే చొరబాట్లు



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడటంలో అక్కడి ప్రజలు చూపిన చొరవ అమోఘమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి దూరమై, సంకెళ్లలో బందీగా ఉన్న బెంగాల్.. ఇప్పుడు ఆ బంధనాల నుంచి విముక్తి పొందిందని ఆయన వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం బెంగాల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తోందని అభినందించారు.

**దేశ విభజన వేళ కాంగ్రెస్ కుట్రలు విఫలం!**

గతంలో బెంగాల్ ఎంతో రక్తపాతాన్ని, ప్రాణనష్టాన్ని చవిచూసినప్పటికీ తన ఉనికిని కోల్పోలేదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్‌ను భారతదేశం నుంచి విడదీయడానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నాలు ప్రజల చైతన్యం ముందు విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరించినందుకు గానూ ప్రజలు కాంగ్రెస్‌కు, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన ఒకే ఒక్క ఎన్నికల తీర్పు రాష్ట్రవ్యాప్తంగా తెచ్చిన విప్లవాత్మక మార్పు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు.


**ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే చొరబాట్లు..**

గత టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి రక్షణ కంచె ఏర్పాటు చేయడానికి మమతా బెనర్జీ ప్రభుత్వం భూమిని కేటాయించకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించిందని దుయ్యబట్టారు.

**నిర్ణయాత్మక అడుగు వేసిన భాజపా ప్రభుత్వం**

"కేవలం తమ ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే నాటి సీఎం మమతా బెనర్జీ విదేశీ చొరబాటుదారులను రాష్ట్రంలోకి స్వేచ్ఛగా అనుమతించారు. దేశ భద్రతను సైతం పణంగా పెట్టారు. అయితే, ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించి, పనులను వేగవంతం చేశాం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# నేను పెత్తనం చేయాలనుకోలేదు



**వాషింగ్టన్ :** ఫ్రాన్స్ వేదికగా ఇటీవల ముగిసిన సంపన్న దేశాల కూటమి 'గ్రూప్ ఆఫ్ సెవెన్' (G7) 52వ శిఖరాగ్ర సదస్సులో తాను చేసిన సంచలన వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు స్పందించారు. సదస్సు సందర్భంగా ప్రపంచ దేశాల అధినేతలందరి ముందు 'నేను బాస్' (I am the boss) అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా విపరీతంగా వైరల్ కావడంతో పాటు పెద్ద ఎత్తున చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా ఒక అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. అంతా సరదాకే అన్నాను.. కానీ..! "జీ7 సదస్సులో భాగంగా మీరు వేదిక లోపలికి వచ్చి, ప్రపంచ దేశాల నేతలందరి ముందు మిమ్మల్ని మీరు బాస్‌గా అభివర్ణించుకున్నారు కదా.. మీ మాటను ఎంతమంది నమ్మి ఉంటారు?" అని ఇంటర్వ్యూలో హోస్ట్ ప్రశ్నించారు. దీనికి అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ.. "అక్కడ ఉన్నవారంతా నా మాటను నమ్ముతారు. కానీ, నేను ఆ వ్యాఖ్యలను కేవలం సరదాకే అన్నాను. ఆ వేదికపై ఉన్న దేశాల నాయకులంతా నాకు బాగా తెలిసినవారే. లోపలికి వెళ్లగానే వారిని చూసి సరదాగా 'నేను బాస్‌ను' అని అన్నాను. అదంతా ఒక జోక్ మాత్రమే. కానీ, ఆ చిన్న మాట ప్రపంచమంతా ఇంతలా పాకుతుందని నేను అస్సలు ఊహించలేదు" అని పేర్కొన్నారు. పెత్తనం చలాయించడం నా ఉద్దేశం కాదు: ట్రంప్ ప్రపంచ నేతల మధ్య కాస్త ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించి, అందరినీ నవ్వించాలనే ఉద్దేశంతోనే ఆ వ్యాఖ్యలు చేశానని, అంతేకాని ఎవరిపైనా పెత్తనం చలాయించాలనే ఆలోచన తనకు లేదని ట్రంప్ స్పష్టం చేశారు.

# బండి భగీరథ్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు



**హైదరాబాద్, జూన్ 20 (వుదయం) :** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో, దాదాపు నెలరోజులుగా చర్లపల్లి జైల్లో రిమాండ్‌లో ఉన్న ఆయన ఇవాళ (శనివారం) మధ్యాహ్నం విడుదలయ్యారు. గత నెల (మే) 16వ తేదీన పేట్ బషీరాబాద్ పోలీసులు భగీరథ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దాఖలైన బెయిల్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి.. ఈ నెల 28వ తేదీ వరకు (వారం రోజుల పాటు) షరతులతో కూడిన తాత్కాలిక బెయిల్‌ను మంజూరు చేస్తున్నట్లు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఓటు హక్కే లక్ష్యం




**హైదరాబాద్, జూన్ 20 (వుదయం) :** అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాతో నమోదు చేయాలని, అనర్హులైన వారి పేర్లను జాబితా తొలగించాలని ఉద్దేశ్యంతోనే భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) శ్రీ సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం బిఆర్ కె భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిఇఓ సదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి గణన ఫారమ్స్ (Enumeration Forms) ను పంపిణీ చేసే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. గణన ఫారమ్స్ పంపిణీ కార్యక్రమాం నెల రోజుల (25.06.2026 నుండి 24.07.2026 వరకు) పాటు కొనసాగనున్నదని, ఈ గడువు పొడిగింపు ఉండదని తెలిపారు. ఇంటింటికీ బిఎల్ఒలు ఓటర్లకు గణన ఫారమ్ లను పూరించడంలో సహాయం చేస్తారని, ఇందుకోసం వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. బిఎల్ఒలు ప్రతి ఇంటిని కనీసం మూడుసార్లు సందర్శిస్తారని, ఆ సమయంలో ఫారమ్ లను పంపిణీ చేయడంతో పాటు, ఓటర్లు పూరించిన ఫారమ్ లను కూడా సేకరిస్తారని, ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఒలు కీలక పాత్ర పోషిస్తారని, అలాగే బూత్ స్థాయి ఏజెంట్లు (BLAలు) కూడా సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలో గణన ఫారమ్‌లను పూరించడంలో BLOలకు సహకరించేందుకు తగిన శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఓటర్లు తమ గణన ఫారమ్‌లను ఆన్‌లైన్ ద్వారా voters.eci.gov.in వెబ్‌సైట్‌లో కూడా సమర్పించవచ్చని చెప్పారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ2026 కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు.

గణన ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కోసం BLOలు ఇంటింటికీ వచ్చినప్పుడు ఓటర్లందరూ SIR ప్రక్రియకు సహకరించాలని CEO విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి శ్రీమతి ఎం. సత్యవాణి, ఐఏఎస్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ శంకర్, సహాయ కార్యదర్శి శ్రీ ఎ.ఎస్. చారి, శ్రీ బి. చెన్నయ్య (SGDC) మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యామంత్రి దిగిపోయే వరకు కదిలేది లేదు



**న్యూఢిల్లీ, జూన్ 20 (ఎఎంస్) :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'నీట్' (NEET) సహా పలు ఇతర పోటీ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ పార్టీ (CJP) మరోసారి నిరసన గళం విప్పింది. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శనివారం సీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి విద్యార్థులు, యువత, పార్టీ మద్దతుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం!**

విద్యావ్యవస్థలో పదే పదే జరుగుతున్న పేపర్ లీకేజీలు, అక్రమాల వల్ల దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతోందని ఆందోళనకారులు మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇంకా పదవిలోనే కొనసాగడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల విద్యార్థులకు జరుగుతున్న తీరని నష్టంపై స్పందించాలని, తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీజేపీ ప్రతినిధులు ఒక లేఖ రాశారు.

**మంత్రి దిగిపోయే వరకు జంతర్‌మంతర్ వీడం: అభిజీత్ దీప్కే**

"కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసేవరకు తాము జంతర్‌మంతర్‌ను వీడే ప్రసక్తే లేదు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ వద్ద మరికొన్ని రోజుల పాటు శాంతియుతంగా నిరసన కొనసాగించేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ఢిల్లీ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదు

**న్యూఢిల్లీ, జూన్ 20 (ఎఎంస్) :** పాకిస్థాన్‌లో మీడియాకు స్వేచ్ఛ లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. అందువల్లే ఇరాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి (MoU) సంబంధించిన పూర్తి వివరాలను విడుదల చేయడంలో జాప్యం జరిగిందని తెలిపారు. అమెరికాఇరాన్ డీల్‌కు ఖతార్‌తో కలిసి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జూన్ 15న మధ్యంతర శాంతి ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించగా.. రెండు రోజుల తర్వాత ఈ ఒప్పందం అధికారిక పత్రం విడుదలైంది. పాకిస్థాన్ , ఖతార్‌లో పత్రికా స్వేచ్ఛ సరిగ్గా లేకపోవడం, పారదర్శకతపై ఉన్న ఆందోళనల కారణంగానే వివరాలను విడుదల చేయడానికి వాషింగ్టన్ సమయం తీసుకుందని వాన్స్ పేర్కొన్నారు.



# ఈ నెల 21న "అక్షరాల అలువ"

**- పీర్లపండుగ కవిసమ్మేళనం**

**నాగర్ కర్నూల్ జూన్ 20 (వుదయం బ్యూరో)**

తెలంగాణలో పీర్ల పండుగ. మత సామరస్యానికి ప్రతీక. మనుషులంతా ఒక్కతాన ఆడి పాడుకునే సంస్కృతి. ఊరూర పీర్లతో అలాయి నిప్పులతో ఎరుపుదట్టి మెరుపుదట్టి వన్నెల గులాబి దట్టీ అంటూ కలిసిమెలిసి ఆడిపాడే పండుగ పీర్లపండుగ . ఇట్టి కవిసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్, ఎదిరెపల్లి కాశన్న కల్వకోల్ మద్దిలేటి తదితరులు తెలిపారుతెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అలాయి బలాయికుల వేదిక
నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21న ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు రవీంద్ర భారతి, పైడి జయరాజు హాల్ హైదరాబాద్ లో పీర్ల పండుగ (మొహరం)పై కవి సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. సబ్బండ కులాల సవార్ల పండుగపై కళాకారుల దూల ఆటపాట ఉంటుందని తెలిపారు.ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా వనపట్ల సుబ్బయ్య, ముఖ్యఅతిథిగా గోరటి వెంకన్న, దేశపతి శ్రీనివాస్, యాకూబ్ , సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, కొల్లాపురం విమల, జిలుకర శ్రీనివాస్ కవి సమ్మేళనానికి సభాధ్యక్షులుగా స్కై బాబా, వందన సమర్పణ బడే సాబ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.. కవులు అందరు హాజరై కవిసమ్మేళనాన్ని జయప్రదం చేయాలనికోరారు

# ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్

**- బంధుకు పిలుపునిచ్చిన ABVP జిల్లా కన్వీనర్ సాయి కృష్ణ**

**వట్టిపల్లి జూన్ 20 (వుదయం ప్రతినిధి)**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP వట్టిపల్లి మండలం . ఈ సందర్భంగా ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు ABVP పిలుపునిచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో 27,000ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000ల స్కూళ్లను ఎత్తివేసి మూడు లేదా నాలుగు మండలాలకి కలిపి ఒకటే తెలంగాణ పబ్లిక్ స్కూల్ లేదా ఇంటిగ్రేటెడ్ పేరుతో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాలనే ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఖాళీగా ఉన్న MEO, DEO పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, గురుకుల పాఠశాలలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, NEP 2020 ని అమలు చేయాలని, ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్,యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి జూన్ 20 (వు దయం)**

నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు తుక్కుగూడ లోని ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ కంపెనీలో గత రెండు వారాల క్రితం ఇంటర్వ్యూకు హాజరైన వారిలో ఉద్యోగాలు సాధించిన నియోజకవర్గంలోని వివిధ మండలాల 9 మంది నిరుద్యోగ యువత జాయినింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు వారిని అభినందించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత కష్టపడి చదివి, నైపుణ్యాలను పెంపొందించుకొని ప్రతిష్టాత్మక సంస్థల్లో, కంపెనీలల్లో ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఉద్యోగం సాధించిన యువత ఇతర నిరుద్యోగులకు ఆదర్శంగా నిలవాలని, తమ వృత్తిలో రాణిస్తూ , ఆర్థికంగా బలోపేతం అవుతూ , ఉజ్వలమైన భవిష్యత్ నిర్మాణం కోసం అడుగులు వేయాలని ఆకాంక్షించారు.
అలాగే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్‌లు, ఉచిత శిక్షణా కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు , అవగాహన కార్యక్రమాలు మరింత మంది యువతకు ఉపయోగపడాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నిరుద్యోగ యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ , సహకారాల కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని అర్హత ఉన్న నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
ఈ సందర్భంగా నిరుద్యోగ యువత మాట్లాడుతూ మా భవిష్యత్ గురించి ఆలోచిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మాకు తోడ్పాటునందిస్తున్నందుకు ,ఇంత మంచి అవకాశం కల్పించినందుకు ఎల్లవేళలా సుంకిరెడ్.

# చదువు జ్ఞానాన్ని పెంచుతుంది- ఎంఈఓ ప్రవీణ్ బాబు



**దుబ్బాక,వుదయం (జూన్ 20):**

చదువు జ్ఞానాన్ని పెంచుతుందని ఎంఈఓ ప్రవీణ్ బాబు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ రమేష్ ,ఉప సర్పంచ్ బాల కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు,వాటర్ బాటిల్స్, ప్యాడ్ లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత మార్గాన్ని ఎంచుకోవడానికి చదువు ఎంతో ముఖ్యమని అన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలన్నారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించి వారి విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి గ్రామంలో పాఠశాలలు ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ...



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనానికి గ్రామ సర్పంచ్ కనకరాజు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మహిళా సమైక్య భవనానికి స్థలం లేనందున గ్రామ సర్పంచ్ కనక రాజు ఆయన సొంత డబ్బులతో 150 గజాల స్థలాన్ని కొనివ్వడం జరిగిందన్నారు. గ్రామంలో మహిళా భవనం కోసం స్థలాన్ని ఇప్పించి భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభించిన సర్పంచ్ కు గ్రామ మహిళలు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శరత్, సీసీ రవీందర్,ఉప సర్పంచ్ రమేష్, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు కనకరాజు,నవీన్ కుమార్, సంధ్య, చంద్రకళ,శ్రీకాంత్, మాజీ సర్పంచ్ నారా గౌడ్,సొసైటీ డైరెక్టర్ నారా గౌడ్, వివో రేణుక,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో నేషనల్ ఒలింపిక్స్ డే కార్యక్రమం



**మహబూబ్ నగర్ జిల్లా 20జూన్ (వు దయం బ్యూరో )**

శనివారం మహబూబ్ నగర్ జిల్లా స్టేడియంలో నేషనల్ ఒలింపిక్స్ డే సందర్భంగా నిర్వహించిన నేషనల్ ఒలింపిక్స్ డే రన్నింగ్ కార్యక్రమనికి ముఖ్య అతిధి మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి (MSR ), ఉమ్మడి జిల్లా ఓలంపిక్స్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది NP వెంకటేష్
, మార్కెట్ యార్డ్ చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి పాల్గొని కార్యక్రమన్ని ప్రారంభించి నిర్వహితులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఒలింపిక్స్ స్పోర్ట్స్ పైన పిల్లలకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమలా ద్వారా ఆరోగ్యం, పిల్లల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఏర్పార్చుకొని జాతీయ స్థాయిలో రాణించాలాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాజి మొగ్గ నర్సిములు , జిల్లా ఒలింపిక్స్ అధ్యక్షులు, సెక్రటరీలు, మాజీ స్పోర్ట్స్ మెంబర్స్, స్పోర్ట్స్ విద్యార్థులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన ప్రభుత్వ విప్

**మహబూబ్ నగర్ జిల్లా 20జూన్ (వుదయం బ్యూరో )**



తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రివర్యులు మహ్మద్ అజారుద్దీన్ మహబూబ్ నగరం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**హుస్నాబాద్, జూన్ 20(వుదయం )**

హుస్నాబాద్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన ఆడిచర్ల అక్షయ (569 మార్కులు), ఐలేని సహస్ర (567 మార్కులు), మొలుగూరి శ్రీదేవి (562 మార్కులు), కదారి వెన్నెల (562 మార్కులు)లను అభినందించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, హుస్నాబాద్ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత పదవులను అధిరోహించాలని సూచించారు.
పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోనే కాకుండా సమాజ సేవలో కూడా ముందుండి ఆదర్శప్రాయులుగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# వైభవంగా గృహప్రవేశం.. తరలివచ్చిన ప్రముఖులు!



**గద్వాల జూన్ 20 (వుదయం బ్యూరో)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. గట్టు మాజీ సర్పంచ్ ధనలక్ష్మి-కృష్ణమూర్తి దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవం బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బాసు శ్యామల హనుమంత నాయుడు ఈ వేడుకకు మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. నూతన గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, లక్ష్మీనారాయణుల కృపాక టాక్షాలు ఆ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గృహ యజమానులను ఆత్మీయంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహం ఆ కుటుంబంలో సరికొత్త వెలుగులు నింపాలి. సకల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఆయుష్షు ప్రజా ప్రజా జీవితంలో వారు మరింత ఉన్నతంగా ఎదగాలి."— బాసు శ్యామల హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ ఇంచార్జిరాజకీయ, సామాజిక ప్రముఖుల కోలాహలం:ఈ గృహప్రవేశ వేడుక రాజకీయ, సామాజిక వర్గాల ఆత్మీయ కలయికను తలపించింది. నూతన దంపతులను ఆశీర్వదించేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు మోనేష్, లక్ష్మారెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, రమేష్, నరసింహులు, మాలిక్, రజినిబాబు, జగదీష్, ప్రహ్లాద్, తిమ్మప్ప, రాముడు, ఆంజనేయులు, హరి, కృష్ణతో పాటు స్థానిక కాలనీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు.

# వైకుంఠ రథానికి 25 వేల సహాయాన్ని అందించిన మాజీ జెడ్పిటిసి..

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి మాజీ జెడ్పిటిసి బిజెపి సీనియర్ నాయకులు పంజా విజయ్ కుమార్ గ్రామ వైకుంఠ రథానికి 25 వేల రూపాయలు అందించడం జరిగింది. వైకుంఠ రథానికి సహకరించిన పంజా విజయ్ కుమార్, కు గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు పిట్ల స్వామి,బుర్ర సంతోష్ కుమార్ గౌడ్,ఎనగంటి నరేష్,వార్డు సభ్యులు ఉడెపు కృష్ణ, గ్రామస్తులుపాతూరి బాల్ రెడ్డి, పిట్ల ఆంజనేయులు, పాతూరి కిష్టారెడ్డి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట సర్పంచ్ నరేందర్, ఉప సర్పంచ్ గెరిగంటి బాబు,వార్డ్ సభ్యులు బండారి ఎల్లం, దుర్గయ్య, బిజెపి మండల్ వైస్ ప్రెసిడెంట్ పప్పుల సిద్ధరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా స్వశక్తీకరణ

**— మునిసిపల్ వైస్ చైర్మన్ శిరీషా సురేందర్ రెడ్డి**

**జహీరాబాద్, జూన్ 20:(వుదయం )**



మహిళలను ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన దిశగా ఎదగాలని జహీరాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీషా సురేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో,కోల్ ఇండియా లిమిటెడ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న "మహిళా స్వశక్తికరణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం"కోహీర్ మండలం మాచిరెడ్డి పల్లి లో శనివారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం మరియు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా కొనసాగడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం రెండు నెలల కాలపరిమితితో నిర్వహించబడుతుందని, మహిళలకు వివిధ ఉపాధి ఆధారిత రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచేందుకు అవసరమైన మార్గదర్శకత్వం కల్పించాలని ఆమె నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో మెటల్‌కుంట, సజ్జాపూర్, మాచిరెడ్డి పల్లి, దిడ్గి, కావెల్లి, ధనసిరి, వేమారెడ్డి నగర్ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.ఈ మహిళా సాధికారత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో మొత్తం 12 బ్యాచ్‌లు నిర్వహించబడతాయని, ప్రతి బ్యాచ్‌కు రెండు నెలల పాటు శిక్షణ అందించబడుతుందని వికాస్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు వివరించారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికిమునిసిపల్ వైస్ చైర్మన్ శిరీషా సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో అవసరమని, ఈ కార్యక్రమం మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు.కోల్ ఇండియా లిమిటెడ్ అందిస్తున్న ఆర్థిక సహకారం ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలకు నాణ్యమైన శిక్షణ అందించడం సాధ్యమవుతోందని ఈ మేరకు నిర్వాహకులకృషి చేయాలని కోరారు. శిక్షణ పొందుతున్న మహిళలు సైతం ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ భవిష్యత్తు ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ సంస్థ భవిష్యత్తులో కూడా మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం ఇలాంటి ట కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు వెల్లడించింది.

# యూరియా కోసం రోడ్డుపై ధర్నా చేపట్టిన రైతన్నలు

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల కేంద్రంలో యూరియా వచ్చిందని సమాచారంతో రైతులు ఫర్టిలైజర్ షాపుకు ఉదయం 6 గంటలకు చేరుకొగా యూరియా బస్తాలను ఐదు నిమిషాల్లో యాప్ లో 1000 యూరియా బస్తాలు బుక్ అయ్యాయని వచ్చిన రైతులకు యూరియా బస్తాలు దొరకకపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.దీంతో రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సీఎం డౌన్ డౌన్, వ్యవసాయ అధికారి రావాలంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ధర్నా విరమింప చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం రైతులు ఎంత ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించకపోవడం దారుణం అన్నారు. యాప్ ద్వారా రైతులు నష్టపోతున్నారే కానీ బస్తాలు దొరకడం లేదని ప్రభుత్వం వెంటనే యాప్ ను తొలగించి పాత పద్ధతి మాదిరిగా యధావిధిగా పాసుబుక్ ల ద్వారా యూరియా బస్తాలను అందించాలని డిమాండ్ చేశారు. యాప్ పేరిట ఫర్టిలైజర్ దుకాణదారులు బ్లాకు దందా కొనసాగిస్తున్నారని యాప్ ను తొలగించాలన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు చేపట్టాలి



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలంలోని ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజులు నియంత్రణ మరియు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి కోరుతూ శనివారం టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్ ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి,కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలకు ప్రైవేట్ స్కూల్లో చదివించాలని ఆశ ఉంటుందని ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫీజులను విచ్చలవిడిగా పెంచి విద్యార్థులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని వీటిని నియంత్రియాల్సిన బాధ్యత మీపై ఉంటుందని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని లక్ష్మణ్, జీడి నవీన్ గౌడ్, పంపరి శివకుమార్, లు ఉన్నారు.

# చిన్నారుల ఆనందకర బాల్యానికి కృషి చేయాలి




**గద్వాల జూన్ 20 (వుదయం కరస్పాండెంట్)**

చిన్నారులపై జరిగే వివిధ రకాల అఘాయిత్యాలను నివారించేందుకు వారి ఆనందకరమైన బాల్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు రాజేంద్ర అన్నారు. గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "పిల్లలపై నేరాల నివారణ" అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలల హక్కులను పరిరక్షించడం సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలు పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అదే విధంగా పోక్సో చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంరక్షకులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలు, వేధింపులు, ప్రమాదకర పరిస్థితులకు భయపడకుండా పెద్దలకు తెలియజేయాలని, ప్రభుత్వం అందుబాటులో ఉంచిన సహాయ వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 100 (పోలీస్ అత్యవసర సేవలు) మరియు 15100 హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు శ్రీనివాసులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మన్న స్వామి, విద్యా శాఖ, భరోసా, సఖి సెంటర్ కోఆర్డినేటర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల వాహనాలపై తనిఖీలు నిర్వహించాలి

**జిల్లా రవాణా అధికారికి వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు**

**గద్వాల జూన్ 20 (వు దయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న స్కూల్ బస్సులు, వ్యాన్లు, ఇతర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారి (డిటిఓ)కి పిడిఎస్ యు,టిఎన్ ఎస్ ఎఫ్,యుఎస్ ఎఫ్ఐ. నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భద్రత విషయంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసిన వాహనాలు విద్యార్థులను తరలిస్తున్నాయి.
పర్మిట్, బీమా (ఇన్సూరెన్స్), పియుసి. సర్టిఫికెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారు. ప్రైవేట్ (వైట్ బోర్డ్) కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలను అక్రమంగా స్కూల్ వాహనాలుగా వినియోగిస్తున్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన ఈ అంశాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు.జిల్లా అధ్యక్షులు హాలింపాష, టిఎన్ ఎస్ ఎఫ్.నాయకులు సుభాన్,యుఎస్ ఎఫ్ ఐ. నాయకులు రంగస్వామి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.





# రాజీ మార్గంలో కేసుల పరిష్కారం ఉత్తమం

**జిల్లా సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్**

**గద్వాల జూన్ 20 (వుదయం కరస్పాండెంట్)**

ఏళ్లుగా పరిష్కారం కానీ వివిధ రకాల కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కక్షిదారులకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని మొదటి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ పేర్కొన్నారు. గద్వాల కోర్టు ఆవరణలో శనివారం హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదికగా పనిచేస్తోందన్నారు. కక్షిదారులు సమయం, ధనం, శ్రమను ఆదా చేసుకోవడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ వివాదాలకు ముగింపు పలికి ప్రశాంతమైన జీవితం గడపడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. పాత కేసులు పరిష్కారం కావడం ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల కు విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల విచారణ కొనసాగుతున్న కేసులు కూడా లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మోటార్ ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాల వసూళ్ల కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, తదితర సంబంధించి
జిల్లా వ్యాప్తంగా మొత్తం 7046 కేసులను పరిష్కరించినట్లు వివరించారు. భవిష్యత్తులో కూడా ప్రజలు రాజీ కాగల కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్వా, అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు, న్యాయవాదుల బృందం, సీఐలు, ఎస్సైలు, పోలీసు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు

**వుదయం ప్రతినిధి జూన్ 20 :**

విష్ణు ఉన్నత పాఠశాల నర్సాపూర్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఒకరోజు ముందుగానే నిర్వహించడం జరిగింది. మొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రార్థనాగీతంతో ప్రారంభించడం జరిగింది. తరువాత విద్యార్థుల చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగా గురువు జి. ప్రవీణ్ రెడ్డి గారు, బి.వి. ఆర్. ఐ.టి. పి.డి మాధవి గార్లు విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను వివరించి, వివిధ యోగాసనాలను చేయించారు. తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి గారు ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ గారు యోగ విశిష్టత గురించి ప్రసంగించారు. పాఠశాల ఏ.ఓ. సురేష్ గారు ఇతర ఉపాధ్యాయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గ్రేటర్ హైదరాబాద్



## సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష




**- సెప్టెంబర్ 15లోగా పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ**
**- పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి ప్రాజెక్టులపై కలెక్టరేట్‌లో ఉన్నతస్థాయి సమీక్ష**

**నాగర్ కర్నూల్, జూన్ 20 (వుదయం బ్యూరో)**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. పెండింగ్ అంశాలను సెప్టెంబర్ 15లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.
శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, రెవెన్యూ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల వారీగా క్షుణ్ణ సమీక్ష సమావేశంలో మంత్రి ప్రాజెక్టుల వారీగా, నియోజకవర్గాల వారీగా భూసేకరణ పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత భూమి సేకరించారు, ఎంత పీడీ, పీఎం దశలో ఉంది, ఎన్ని అవార్డులు ప్రకటించారు, ఎంత పరిహారం చెల్లించారు, ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలపై అధికారులను ప్రశ్నించారు ."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది. సాగునీటి వనరుల విస్తరణతోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, డిండి ప్రాజెక్టులు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు పెరుగుతాయి" అని మంత్రి జూపల్లి తెలిపారు. రైతులకు న్యాయమైన పరిహారం "భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకూడదు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించడంతో పాటు వారి సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించాలి. రైతుల అభ్యంతరాలు, భూవివాదాలు, పరిహారం చెల్లింపులను త్వరితగతిన పరిష్కరించాలి. ప్రజల సహకారంతోనే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయి" అని మంత్రి సూచించారు.
రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం మెరుగుపడాలని, ప్రతి 15 రోజులకు పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజాప్రతినిధుల సూచనలు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టులతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని, పంటల ఉత్పాదకత పెరిగి రైతుల ఆదాయం వృద్ధి చెందుతుందన్నారు.ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, ప్రాజెక్టులు పూర్తయితే రైతాంగానికి శాశ్వత ప్రయోజనాలు చేకూరతాయని, వలసలు తగ్గి గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. రైతులకు అందాల్సిన పరిహారంపై ముఖ్యమంత్రితో చర్చించి నిధులు విడుదల చేయిస్తామని తెలిపారు.ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ రాజేష్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని రైతుల సమస్యలను మావేశం దృష్టికి తెచ్చారు. పరిహారం చెల్లింపులు త్వరగా పూర్తి చేసి, పారదర్శకంగా భూసేకరణ చేపట్టాలని కోరారు. కలెక్టర్ల నివేదిక నాగర్‌కర్నూల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లు భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కేసులు, కోర్టు వివాదాలపై సమగ్ర నివేదికలు సమర్పించారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పురోగతిని వివరించారు. నిర్ణీత గడువులోగా భూసేకరణ పూర్తిచేసి ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో పాలమూరురంగారెడ్డి సీఈ విజయభాస్కర్ రెడ్డి, అదనపు కలెక్టర్ అమరేందర్, సాగునీటి ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌తో కడమంచి ముత్తయ్య భేటీ



***- ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ కృషి ఆదర్శనీయం : కడమంచి ముత్తయ్య***
***- ఏఐసీసీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా.. కాంగ్రెస్ అగ్రనేతను కలిసి అభినందించిన ముత్తయ్య***

**హైదరాబాద్, జూన్ 20 (వుదయం):**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీని స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం రాహుల్ గాంధీ నిరంతరం చేస్తున్న పోరాటం దేశ యువతకు, కాంగ్రెస్ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని ముత్తయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా కడమంచి ముత్తయ్య మాట్లాడుతూ, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడని అన్నారు.సాధారణ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం నిరంతరం గళమెత్తడం ఆయన నాయకత్వంలోని ప్రత్యేకత అని కొనియాడారు.దేశ వ్యాప్తంగా ప్రజలతో మమేకమవుతూ చేపట్టిన పాదయాత్రలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు కోట్లాది మంది ప్రజల్లో కొత్త ఆశలను నింపాయని తెలిపారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకునే నాయకత్వ లక్షణం రాహుల్ గాంధీని ఇతర నాయకుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ముత్తయ్య పేర్కొన్నారు.దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు భరోసా ఇవ్వడం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తీసుకువస్తున్న ఆలోచనలు భవిష్యత్ భారత నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు.ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా రాహుల్ గాంధీ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కడమంచి ముత్తయ్య మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం కావాలని కోరుకున్నారు.ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన పాత్ర మరింత విస్తరించాలని, దేశ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా విజయవంతంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## బీరంగూడ దేవాలయాల్లో వివేక్ కుటుంబం



**ఆమీన్ పూర్, జూన్ 20 ,(వుదయం).**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి తన సతీమణి, కుమారుడు ఎంపీ వంశీ కృష్ణతో కలిసి కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు.
మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బీరంగూడలో స్మశాన కబ్జా అడ్డుకట్ట



**బీరంగూడ**
గ్రామంలోని గుట్టకమాన్ ప్రాంతంలో, బీరంగూడ కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న సుమారు 1500 గజాల ప్రభుత్వ స్మశాన వాటిక స్థలాన్ని కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాల ఆధారంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించగా, గ్రామస్తులు అప్రమత్తమై ఆ యత్నాన్ని అడ్డుకున్నారు.దాదాపు రూ.10 కోట్ల విలువైన ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు చేసిన ప్రయత్నాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించి, వెంటనే రెవెన్యూ శాఖ మరియు హైడ్రా (HYDRA) అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేయాలనే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలంతా కలిసి చట్టపరమైన పోరాటం చేపడతామని స్పష్టం చేశారు.తప్పుడు డాక్యుమెంట్లతో కబ్జాకు ప్రయత్నించిన మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్‌లను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా మరియు రెవెన్యూ అధికారులు స్పందిస్తూ గ్రామస్తులకు న్యాయం జరుగుతుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.
బీరంగూడ గ్రామ అధ్యక్షుడు అడెల్లి రవీందర్, గ్రామ పెద్దలు, మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, ప్రకాష్ రెడ్డి, రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను తప్పుడు పత్రాలతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా మరియు రెవెన్యూ అధికారులను కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ భూముల కబ్జాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు అడెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, ప్రకాష్ రెడ్డి, రమేష్ గౌడ్, మాకం మల్లేష్, పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, చిన్న వీరేష్, పెద్ద వీరేష్, బంటు ప్రవీణ్, శివ, ఎడ్ల అశోక్, సారా నవీన్, మాకం భిక్షపతి, కుత్తడి ప్రభాకర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో బీరంగూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం ఈఎస్ఐ ఆస్పత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీ



**రామచంద్రాపురం,జూన్ 20(వుదయం)**
పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆస్పత్రిని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రితో కలిసి ఆస్పత్రిని పరిశీలించారు.ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది పనితీరును వారు పరిశీలించారు. వార్డులను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆస్పత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాహుల్‌తో కప్పెర దుర్గేష్ భేటీ



**- ఏఐసీసీ కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు**
**- రాహుల్ గాంధీ సాదాసీదా వ్యక్తిత్వం యువతకు ఆదర్శం : కప్పెర దుర్గేష్**
**- .ప్రజల పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న నాయకుడు రాహుల్ గాంధీ : దుర్గేష్**

**రంగారెడ్డి, జూన్ 20 (వుదయం ):**
భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కప్పెర దుర్గేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీని స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జాతీయ స్థాయి నాయకుడిని ప్రత్యక్షంగా కలిసి అభినందించడం తనకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగించిందని దుర్గేష్ పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ సాదాసీదా జీవనశైలి, ప్రజలతో మమేకమయ్యే స్వభావం, అణగారిన వర్గాల పట్ల చూపుతున్న చిత్తశుద్ధి తనను ఎంతో ప్రభావితం చేశాయని తెలిపారు.యువత, రైతులు, కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారి హక్కుల కోసం గళమెత్తే నాయకుడిగా రాహుల్ గాంధీ నిలిచారని కొనియాడారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటంలో ఆయన చేస్తున్న కృషి దేశ రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్రలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు కోట్లాది మంది ప్రజల్లో కొత్త నమ్మకాన్ని కలిగించాయని దుర్గేష్ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం వంటి అంశాలపై ఆయన అవలంబిస్తున్న విధానాలు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న నాయకత్వం రాహుల్ గాంధీదేనని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కప్పెర దుర్గేష్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**: సిఎంసీ భాజపా నాయకులు**

**బాచుపల్లి, జూన్ 20, (వుదయం ప్రతినిధి ).**
బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ సబీర్ అలీని కలిసి వివిధ సమస్యల పైన చర్చించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డంప్ యార్డ్ సమస్య వలన సంబంధిత కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఇంప్లిమెంట్ చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపవచ్చని ఈ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం నిజాంపేట సర్కిల్లో ఇంప్లిమెంట్ చేయాలని, బండారి లేఔట్ కాలనీ ఇంటర్నల్ రోడ్స్ అన్నీ పాడైపోయి ఉన్నాయని వాటిని వెంటనే మరమతు చేయించాలని, తురక చెరువు సుందరీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పాపయ్య కుంటకు సంబంధించి అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని, డ్రైనేజీ తూములకు సంబంధించి వరద నీరు పోయే విధంగా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాట్మెంట్ చేయాలని ఇప్పటికే టెండర్ పూర్తయిన వాటిని గుర్తించి తిరిగి కమిషనర్ స్పందిస్తూ డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని సమస్యలన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సచిన్, సెక్రటరీ సతీష్ కృష్ణ, పాండు, కౌశిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం



**జిన్నారం జూన్ 20(వుదయం ప్రతినిధి)**
జిన్నారం కోర్టులో జడ్జి తేజశ్రీ ఆధ్వర్యంలో శనివారం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కృష్ణస్వామితో మాట్లాడుతూ.. కేసులు త్వరితగతిన పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. సివిల్ క్రిమినల్ చెక్ బౌన్స్ కేసులలో వాది ప్రతివాది కాలయాపనతో కాకుండా రాజీ పడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరస్పర రాజీ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ మెంబెర్స్ బాలకిషన్, మోహన్, కృష్ణ స్వామి అడ్వకేట్స్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

**- ప్రజాధనాన్ని కాపాడి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు**

**జిన్నారం జూన్ 20 (వుదయం ప్రతినిధి)**
బొల్లారం డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న సిసి పనులు నాసిరకంగా చేపడుతుండడంపై స్థానికంగా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ప్రజలకు మౌలిక వసతులు సమకూర్చాలని పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం బయటపడడం పై స్థానికులు మండిపడుతున్నారు. వైయస్సార్ కాలనీ నుంచి గండిగూడెం వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు పూర్తిగా నాసిరకంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు కొనసాగుతున్న తీరును అధికారులు సైతం పర్యవేక్షించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు వాపోతున్నారు. కింది వరకు మట్టి తీయకుండా డస్ట్ కంకర వేయకుండా కాంక్రీట్ పై పైన వేస్తూ నిర్మాణాలు జరుపుతున్న కాంట్రాక్టర్ల తీరుపై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వృధాగా మారుతున్న ప్రజాధనాన్ని కాపాడాలని బొల్లారం డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాజీ మార్గం ద్వారా 5300 కేసుల పరిష్కరణ

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**

**నారాయణపేట జూన్ 20 (వుదయం ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ ఆధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా ప్రాంగణంలో 5 బెంచులను ఏర్పాటు చేసి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ నారాయణ పేట బోయ శ్రీనివాసులు,లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్, జూనియర్ సివిల్ జడ్జి మక్తల్ సుష్మిత,ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్ హాజరై శనివారం నారాయణపేట,మక్తల్ , కోస్గి కోర్టు ఆవరణలలో జరిగిన రెండవ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని కోర్టుల పరిధిలో 5300 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్ల తో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట మరియు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు అన్నారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 44,57,474/ ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని ప్రధాన న్యాయమూర్తి తగిన అవార్డులు కక్షిదారులకు అందచేశారు.తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ గౌడ్, సీతారామారావు, నందు నామాజీ, పి.సతీష్ కుమార్, కే. నవీన్ గౌడ్ ఇతర న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





**IN THE COURT OF THE HON`BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S. No. 1622 of 2026**
**BETWEEN :**
**Prem Kumar Sadarangani ...Plaintiff**
**AND**
The Tahsildar & Anr. ....DEFENDANTS

To
All Concerned
(RESPONDENT NO.2)
**...Respondent No.2**
Please take notice that the above suit is filed vide O.S.No.1622 of 2026 before the Hon'ble X Junior Civil Judge, City Civil Court, At Hyderabad by the Plaintiff. You are hereby required to enter appearance on 17.07.2026 at 10:30 a.m. in the forenoon in person or by a Pleader/ Advocate. Take Notice that in case of default the suit will be heard and determined in your absence.

**// BY ORDER OF THE HONOURABLE COURT//**
Sd/-

**P.V.V. Gopal Krishna Murthy**
**Vidya Sagar Buchupati**
**Advocates**
**#7557, Block No.7, Wing 3**
**Janapriya Metropolis,**
**Moti Nagar, Erragadda,**
**Hyderabad - 500018**




“ కొద్దిగా బుర్ర ఉపయోగించండి..

“కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి హెజ్‌బొల్లాపై ఇజ్రాయిల్ దాడులకు దిగటం సరికాదు. ఇట్లాంటి విషయాల్లో కొద్దిగా బుర్ర ఉపయోగించి పని చేయాలి. హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవాలంటూ నేను ఇజ్రాయిల్ ను కోరా. అయితే ప్రస్తుతం ఇజ్రాయిల్ లెబనాన్ సరిహద్దుల్లో చోటు చేసుకుంటున్న ఉద్రిక్తతలు ఇరాన్‌తో శాంతి ఒప్పందాలను, దౌత్య ప్రయత్నాలను దెబ్బతీస్తాయి. అందువల్ల సంయమనం పాటించాలి. ఇరు దేశాలు ప్రశాంతంగా ఉండాలి...”” ”

**-డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు**

## వే'మన' పద్యం



**పూజకన్న నెంచ బుద్ధిప్రధానంబు**
**మాటకన్న నెంచ మనసు దృఢము**
**కులముకన్న మిగులు గుణము**
**ప్రధానంబు**
**విశ్వదాభిరామ వినుర వేమా**

# సంపాదకీయం

# మాటలతో మోడీ మోసం...

చేద్దామంటే కొలువు రాదు.. సాగిద్దామంటే వ్యాపారం లేదు. ఇది.. ఇప్పుడు దేశంలో ఉద్యోగం, ఉపాధి కరువైన కోట్లాదిమంది గోస. బీజేపీ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ గారి మాటలు నమ్మిన ఈ దేశపు యువత మూడో సారి అధికారాన్ని కట్టపెడితే.. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ మొదట్లో ఊదరగొట్టారు. తరువాత పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగమేనని సెలవిచ్చారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ, స్టార్టప్ రంగాలు తీవ్రమైన ‘లేఆఫ్’ల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నిన్నమొన్నటి వరకు ఐటీ ఉద్యోగం అంటే ఒక హోదా, విలాసవంతమైన జీవితం, ఆర్థిక భద్రతకు కేరాఫ్ అడ్రస్‌గా భావించేవారు. కానీ, నేడు ఏ క్షణంలో ఏ ఉద్యోగికి ‘పింక్ స్లిప్’ వస్తుందో తెలియని ఉత్కంఠ భరిత, భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో మన ప్రధాని యువతకు విదేశాలలో ఉద్యోగాలంటూ కొత్త పల్లవి అందు కున్నారు. తన విదేశీ పర్యటనలే అందుకంటు తేనె పలుకులు పలుకుతు న్నారు. ఆయన మాటలు వింటే ‘స్వదేశంలో పకోడీలు.. విదేశాల్లో కొలువులు’ అన్న చందంగా ఉన్నాయి.

విదేశాలలో భారతీయ యువతకు ఉద్యోగాల కల్పన కోసమే తాము దౌత్య సంబంధాలను నెరుపుతున్నామన్న ప్రధాని ప్రకటన... దేశంలో వేళ్లూనుకు పోయిన నిరుద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. వాస్తవానికి మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య మునుపెన్నడూ లేనంత ఆందోళనకర స్థాయికి చేరింది. తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) గణాంకాల ప్రకారం, దేశంలో నిరుద్యోగిత రేటు క్రమంగా పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా 1529ఏండ్ల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగిత రేటు దాదాపు పదిహేను శాతానికి పైగా ఉండటం తీవ్రమైన సంక్షోభానికి అద్దం పడుతోంది.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ శక్తులకు ధారాదత్తం చేయడం, దేశీయ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టడమే లక్ష్యంగా ప్రస్తుత పాలన సాగుతుందంటే అతిశయోక్తి కాదు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ముఖ్యంగా రైల్వే, బ్యాంకింగ్, రక్షణ వంటి కీలక రంగాలలో దాదాపు 30 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయకుండా, కొన్ని వేల మందికి నియామక పత్రాలు ఇస్తూ ‘రోజ్‌గార్ మేళా’ల పేరుతో ప్రధాని చేస్తున్న ప్రచారం కేవలం రాజకీయ గారడీ. నెలకు పది లక్షల మంది కొత్తగా ఉపాధి మార్కెట్లోకి వస్తుంటే, ప్రధాని విదేశీ పర్యటన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికే అని చెప్పడం యువతను హేళన చేయడమే అవుతుంది. దీనికితోడు దేశంలో శాస్త్ర, సాంకేతిక, వైద్య రంగాలలోని ఉత్తమ ప్రతిభావంతులు విదేశాలకు తరలిపోతుండటం దేశ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు. విదేశీ ప్రయోజనాల కోసం స్వదేశీ మేధస్సును తరలించడాన్ని ఘనతగా ప్రభుత్వ అధినేత ప్రాజెక్ట్ చేయడం దారుణం. మన దేశ నిధులు, పన్నులతో చదువుకున్న యువత సేవలు దేశ వికాసానికి కాకుండా, విదేశీ శక్తుల లాభాల కోసం ధారపోయాల్సి రావడం పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ రూపమే.

వాస్తవానికి మోడీ గారి హయాంలో పెరిగింది పకోడీ విక్రేతలు, చౌకీదార్లు, చాయ్‌వాలాలే తప్ప.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కావు. మోడీ వల్లెవేస్తున్న ‘అచ్చేదిన్’లో యువతకు ఉపాధి అవకాశాలు పెరగకపోగా, గతంలో ఉన్న ఉద్యోగాలకే దిక్కులేదని వారి లెక్కలే చెబుతున్నాయి. కేంద్రంలో బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం కొందరు వ్యాపారులు లక్షల కోట్లకు పడగలెత్తుతుంటే.. ధరల కాడి మోయలేక సామాన్యుల వెన్ను విరుగుతోంది.

తాజా గణాంకాల ప్రకారం.. గత పదేండ్లలో సంఘటిత రంగంలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా తగ్గాయి. దేశంలో ప్రతినెలా పదిహేను లక్షల మంది కొత్తగా ఉద్యోగాల కోసం క్యూ కడుతున్నారు. దీనివల్ల ప్రతీచోటా పోటీ తీవ్రమైంది. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఒక్కో పోస్టుకు వేల సంఖ్యల్లో నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. ప్రపంచంలోనే రెండవ అతి వేగంగా పెరిగే ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి అని గొప్పగా చెప్పుకుంటున్న దేశంలో ఉపాధి పరిస్థితి ఈ రకంగా అడుగంటడం ఘోరాతి ఘోరం. ప్రస్తుతం దేశంలో ఉన్నత విద్యావంతులైన యువతలో నిరుద్యోగిత రేటు ఆందోళనకరంగా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, ఖాళీగా ఉన్న లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం, కునారిల్లుతున్న ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలు నిరుద్యోగాన్ని మరింత పెంచుతున్నాయి. యువతకు కావలసింది విదేశాల్లో ఉపాధి వెతుక్కునే ‘వలస దౌత్యం’ కాదు. స్వదేశంలోనే గౌరవప్రదమైన వేతనంతో కూడిన శాశ్వత ఉద్యోగ అవకాశాలు. విదేశీ పర్యటనల ప్రచార ఆర్భాటాలు దేశీయ ఆకలి కేకలను, నిరుద్యోగ సెగలను దాచలేవు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విధానాలను వీడి, ప్రభుత్వ రంగ బలోపేతం, దేశీయ పారిశ్రామికీకరణ, శ్రామిక పక్షపాత ఆర్థిక విధానాల ద్వారా అంతర్గతంగానే ఉద్యోగ విప్లవాన్ని తీసుకురావాలి.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# చదువుల భారం...

విద్య అనేది సమాజ వికాసానికి, సామాజిక సమానత్వానికి పునాది. కానీ, నేడు దేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో విద్యావిధానం పెట్టుబడిదారుల చేతుల్లో చిక్కి ఒక క్రూరమైన వ్యాపార వస్తువుగా మారిపోయింది. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయాఉదారవాద ఆర్థిక విధానాలే ప్రధాన కారణం. పాలకవర్గాల ఉదాసీనత, చిత్తశుద్ధి లేమి కారణంగా ప్రయివేట్ విద్యావ్యవస్థ ఒక రక్కసిలా తయారై, ప్రభుత్వ విద్యారంగాన్ని కబలిస్తోంది. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం వల్ల ‘చదువు’కోవాల్సిన విద్యార్థులు, చదువు ‘కొనాల్సిన’ పరిస్థితి దాపురించింది. నేడు మండల స్థాయిలో వెలుస్తున్న కాన్వెంట్ స్కూళ్ల నుండి నగరాల్లోని భారీ ప్రయివేటు విశ్వవిద్యాలయాల వరకు అంతా లాభార్జనే ధ్యేయంగా సాగుతోంది. కార్పొరేట్ విద్యాసంస్థలకు మానవీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం కంటే, విద్యార్థులను కేవలం ర్యాంకులు ఉత్పత్తి చేసే యంత్రాలుగా మార్చడమే పరమావధిగా తయారైంది. ర్యాంకుల వేటలో పడి అడ్డదారులు తొక్కడం, ప్రశ్నపత్రాల లీకేజీలు, నకిలీ సర్టిఫికెట్ల దందాలు సాగించడం బహిరంగ రహస్యంగా మారింది. ఈ కృత్రిమ ర్యాంకుల మాయాజాలంలో చిక్కుకున్న రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్లు, సంపన్న వర్గాలు సైతం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత దిగజార్చుతున్న పరిస్థితి నెలకొంది.

మరోవైపు, గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు సైతం ఈ మాయాజాలానికి బలై, తమ రెక్కల కష్టాన్ని కార్పొరేట్ ఫీజుల రూపంలో ధారపోస్తున్నారు. ప్రభుత్వాలు డీఎస్సీల ద్వారా అర్హులైన ఉపాధ్యాయులను నియమిస్తున్నామని, మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం కలిగించడంలో విఫల మవుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నాయి లేదా విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ఫీజుల నియంత్రణ చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప, దోపిడీని అరికట్టడంలో పాలక వర్గాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఏ సమాజంలోనైనా అందరికీ సమానమైన విద్యను అందించాల్సిన ప్రాథమిక బాధ్యత ప్రభుత్వానిదే.

కానీ, పాలకులు విద్యకు కేటాయించే బడ్జెట్‌ను నిరంతరం తగ్గిస్తూ వస్తున్నారు. కొఠారి కమిషన్ వంటి నిపుణుల కమిటీలు దేశ జీడీపీలో కనీసం ఆరుశాతం విద్యకు కేటాయించాలని దశాబ్దాల క్రితమే సిఫార్సు చేసినప్పటికీ, నేటికీ ఆ లక్ష్యాన్ని



ఏ ప్రభుత్వాలూ చేరలేదు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాల యాలలో కనీస మౌలిక వసతులు (ల్యాబ్‌లు, లైబ్రరీలు, భవనాలు) కరువై, అవి క్రమంగా మూతపడే స్థితికి చేరుకుంటున్నాయి. జ్ఞానాన్ని పెంపొం దించాల్సిన విద్యాసంస్థలు నేడు ‘లాభాల ఫ్యాక్టరీలు’గా మారిపోయాయి. దీనివల్ల నిరుపేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు పూర్తిగా దూరమవుతున్నారు.

భిన్నత్వంలో ఏకత్వం ఉన్న మన దేశంలో విద్య అనేది ‘ఉమ్మడి జాబితా’లో ఉంది. కానీ, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రాల హక్కులను కాల రాస్తూ, విద్యపై పూర్తి నియంత్రణను సాధించడానికి ప్రయత్నిస్తు న్నాయి. దీనివల్ల చరిత్రను వక్రీకరించడం, సైంటిఫిక్ టెంపర్ ను పూర్తిగా పక్కనబెట్టి మూఢ నమ్మకాలను, నిర్దిష్ట మతపరమైన ఐడియాలజీని సిలబస్‌లో చొప్పించడం ద్వారా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని చంపేస్తున్నారు. చరిత్రలో శ్రామిక వర్గాల పోరాటా లు, ప్రజా ఉద్యమాల పాఠాలను తొల గించడం దీనికి నిదర్శనం. ఇదంతా కేంద్రం ప్రభుత్వం తీసుకున్న వచ్చిన ఎన్‌ఈపి లోనే భాగంగానే జరుగుతుంది. ఆ ఉచ్చులో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పడిపోవడం అత్యంత విషాదం. ఈ సంక్షోభం నుండి విద్యావ్యవస్థను రక్షించాలంటే సమూలమైన మార్పులు అవసరం. విద్య అనేది వ్యాపార సరుకు కాదు, అదొక సామాజిక బాధ్యత. అందుకే, ప్రాథమిక విద్య నుంచి యూనివర్సిటీల వరకు సంపూర్ణ ఉచిత, నాణ్యమైన విద్యా విధానాన్ని ప్రభుత్వమే నిర్మించాలి. విద్యా హక్కు చట్టాన్ని కేవలం పేరుకే కాకుండా పకడ్బందీగా అమలు చేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా, సామాజిక సమానత్వం సాధించాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు,

రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పిల్లలు కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలనే చట్టపరమైన నిబంధనను తీసుకురావాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల నాణ్యత పెరుగుతుంది, వ్యవస్థపై పర్యవేక్షణ బలపడుతుంది.

# జనం ప్రాణాలంటే లెక్కలేదా?



నేటి “మన” పాలకుల దృష్టిలో మనుషుల ప్రాణా లకు, దేశ సంపదకు విలువ లేదు. ఎన్ని ప్రాణాలు పోయినా, ఎన్ని కోట్ల జనసంపద కూలి పోయినా ఖాతరు చేయరు. ప్రమాదాల, విపత్తుల సందర్భాలలో మానవత్వం లేని పక్షపాత రాజకీయ ప్రకటనలు చేస్తారు. ఈ ప్రకటనలలో ఓటు బ్యాంకుల నిలువరింపు, కొత్త ఓట్లను పొందే ప్రయత్నం తప్ప మనిషి తత్వం ఉండదు. నిజాయితీతో, నిబద్ధతతో, పేదల కోసం, శ్రామికుల కోసం జీవితాలను అర్పించిన వామపక్షీయులను అర్థంచేసుకోలేని, ఓడరేవులు సముద్ర తీరాన ఉంటాయని తెలియని, వారసత్వ వీర యువ “నాయకులు” నేటి ప్రజా సంక్షేమ పరికల్పకులు. అధికారం కోసం రాజకీయ రంగులు మార్చిన ఆధునిక మతతాత్విక మాటల వీరులకు సొంత గుత్తేదారులు ఉంటారు. వారితో వారం లోపే చీలి గుంటలు పడని రోడ్లను వేయించుకోలేరు. కదుతుండగానే కూలని వంతె నలను నిర్మించుకోలేరు. రోడ్లలో నడుములు విరిగి, బండ్లు వాటుపడి కాళ్లుచేతులు విరగ్గొట్టుకునే, ప్రాణాలు పోగొట్టుకునే కడగొట్టు మనుషులు వీళ్ల సంపన్నులు కాదు కదా? ఆ సంపద నష్టంలోనే వీళ్ల ప్రయోజనాలు ఉన్నాయి. వీళ్లు తిరగటానికి హెలికాప్టర్లు ఉన్నాయి. ఎన్నికల రోడ్ షోలలో నేలపై తిరగవలసి వస్తే స్పీడ్ బ్రేకర్లను కూడా తీయించు కుంటారు. వాళ్లు పోగానే ఈ స్పీడ్ బ్రేకర్లను మరలా అశాస్త్రీయంగానే అద్దుకదతారు. స్పీడ్ బ్రేకర్ల నిర్మాణంలో సాంకేతిక మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, స్పీడ్ బ్రేకర్లు వాహనాలకు నష్టాన్ని, మనుషులకు భౌతిక/మూగ శరీర గాయాలను చేయరాదని కోర్టులు పలుమార్లు ఆదేశించాయి.

స్పీడ్ బ్రేకర్లను అధికారులే కాదు, అపార్టుమెంట్ల ముందర ఎవరు పడితే వారు వేసు కుంటారు. వీరికి స్పీడ్ బ్రేకర్ల నిర్మాణ నియమాలు తెలియవు. అధికారులు పట్టించుకోరు. పట్టించు కుంటే మామూళ్లు తగ్గు తాయి. అతి వేగంగా దూసుకుపోయే వాసి తక్కువ ప్రైవేటు వాహనాలు, మోటరు సైకిళ్లు, తామే అమ్మిస్తున్న తమ గుత్తేదారుల (తమ పార్టీ వాళ్లు) సారా తాగి నడిపి బసులను కూల్చి వందల ప్రాణాలు తీసే డ్రైవర్ల తప్పులు తమ వాళ్లయిన బసుల యజమానుల పాపాలే. రోడ్లను ఆక్రమిం చిన, వాటిపై అడ్డంకులు కల్పించిన మామూళ్ల వాళ్లూ సర్కారు “సేవకులే”. ప్రైవేటు పరిశ్రమలలో యంత్రాలు పాతవి. చెడిపోయినవాటిని బాగు చేయించకుండా నడుపుతుంటారు. ప్రమాద నిరోధక పద్ధతులు, శ్రామిక భద్రత ఏర్పాట్లు ఉండవు. ప్రభుత్వ రంగ పరిశ్రమలలో పాలక జోస్యం, స్వీయ సౌజన్య పక్షపాత (పాలకులు చెప్పినట్లు చేసే) అధికారుల నియామకాలు నిత్యసత్యాలు. వీళ్లు పాలకుల, తమ సొంత ఆర్థిక ప్రయోజ నాలకు ప్రాధాన్యతను ఇస్తారు. ఆ ప్రభుత్వ రంగ సంస్థ మునిగినా వీరికి లెక్క లేదు. కార్మికుల జీతభత్యాలు, సౌకర్యాలు, పని పరిస్థితులు, బాగోగుల గురించి పట్టించుకోరు. ఈ పరిశ్రమ లను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మి సొమ్ముచేసుకునే ప్రభుత్వ జాతీయ సంపద ద్రవ్యీకరణ విధానంలో అమ్మడానికి అనుకూ లించే సంపదవృద్ధి మౌలిక సౌకర్యాలను కల్పిస్తారు. ప్రమాద నిరోధక చర్యలను, సిబ్బంది భద్రతను పట్టించుకోరు. ఫలితంగా ప్రైవేటు పరిశ్రమలలో శ్రామికుల చావులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలలో ఆస్తి ప్రాణ నష్టాలు రెండూ తప్పవు. ‘స్వయంభువు శంకరుడు’ నేటి “మన” ప్రభుత్వ నేత. ఈయనకు కొందరు హతులే కనబడతారు. తన పాత్ర గల మనుష్య హననా లలో సహజంగానే హతులు మనుషులుగా కనిపించరు. అందుకే 2002 గుజరాత్, 2013 ఉత్తర ప్రదేశ్ లోని ముజఫర్ నగర్, బీహార్ లోని ముజఫర్ పుర్, ఢిల్లీలోని ద్వారకా నగర్ లలో “ఇతరుల (ముస్లింల)”పై జరిగిన వందల సామూహిక లైంగికదాడులు , దారుణ మారణ కాండలలో వేల మరణాలు ఆయనకు కారు కింద పడే కుక్కల చావులు. ఈయన సర్కార్ అశ్రద్ధ వల్ల 2015 మణిపుర్ ఆకస్మిక దాడిలో 18 మంది, తానే కావాలని కల్పించిన జమ్ము కశ్మీర్ లోని 2016 ఉరి దాడిలో 19 మంది, 2016 పఠాన్ కోట దాడిలో ఏడుగురు, 14 ఫిబ్రవరి 2019 పుల్వామా ఉగ్రదాడిలో నలభై మంది భారత సైనికులు మరణించారు. పుల్వామా ఘోరకలి ఆ యేటి ఎన్నికల్లో ఆయన్ను గెలిపించింది. 2018 సుంజువాన్ దాడిలో చనిపోయిన సైనికుల సంఖ్యను బయట పెట్టలేదు. 22 ఏప్రిల్ 2025న పహల్గామ్ దాడిలో 26 మంది చనిపోయారు. అందులో ఒక క్రైస్తవ పర్యాటకుడు, పలువురిని కాపాడిన ఒక స్థానిక ముస్లిం ఉన్నారు. ఎక్కడా గుర్తుకురాని సింధూర్ ఇక్కడే గుర్తుకు వచ్చింది. ఆపరేషన్ సింధూర్ ఇంకా నడుస్తోందని ప్రధాని, రక్షణ మంత్రితో పాటు సైనిక ప్రధాన అధికారి కూడా అంటున్నారు. పాకిస్తాన్ ను ప్రపంచ పటంలో లేకుండా చేస్తామం టున్నారు. ఒక దేశం ఎంత యుద్ధ వినాశ నానికి గురయినా శిధిలదేశంగా మారవచ్చు. భౌగోళికంగా మాయ మవదు.

ఇలాంటి అర్థరహిత అవా క్కులను రాజకీయ లబ్ధి కోసం పాలకులు అంటే వారికి సైన్యాధికారులు వంతపాడి పాకిస్తాన్ పాలకుల, సైనిక ముఖ్యుల కోప స్పందనలను కొనితెచ్చుకోవాలా? మన దేశ సరిహద్దుల్లో చిరిగిన సైనిక గుడారాలు, నాసి రకం హెల్మెట్లు, బూట్లు, సైనిక, వాహనాల భద్రతా రాహిత్యంవల్ల వందల సంఖ్యలో సైనికులు చనిపో యారు. తాత్కాలిక సైనికులు అగ్నివీర్ లు అసమగ్ర శిక్షణతో ఎక్కువగా అమర వీరుల వుతున్నారు. వీరి మరణానంతర సౌకర్యా లలోనూ తేడాలున్నాయి. కూలుతున్న సైనిక విమానాలలో రాలుతున్న వైమానిక వీరులెం దరో? ప్రభుత్వ హత్యలను అరికట్ట డానికి ఘనత వహించిన మన విశ్వగురువులు ఆలోచించరు. హతుల పట్ల “మన” ప్రభుత్వ నేతల వివక్షను వివరించడానికే ఈ ప్రస్తావనలు. మన సైనికుల పట్ల, ప్రజల పట్ల ప్రేమ, గౌరవం లేక కాదు. వారి ప్రాణాల విలువ తెలియక కాదు. దేవుళ్ల సన్నిధిలో చనిపోతున్నవారు, వ్యయ మయిన వ్యవసాయంతో బతకలేక బతుకులు చాలిస్తున్న రైతులు, వీధుల్లోనే కాక నక్షత్రాల హోటళ్లలోనూ వడ్డిస్తున్న క్యాన్సర్ ఉత్పాదక ఆహారాలతో అకాలంలో అంతమ వుతున్నవారు లెక్కలేనంత మంది. దేశమంతా వ్యాపించిన నారాయణ, ఇతర ప్రైవేటు సంస్థలలో విద్యార్థుల యాజమాన్య చావులు ఎక్కువ. ఇండ్లలో ఎవరి దృష్టికీరాని నమోదుకాని చావులెన్నో? మంత్రు లు, పార్లమెంటు సభ్యులు అయిన ఈ విద్యా సంస్థల అధిపతులు చేయించే చట్టాలు, చదువుల విధానాలు హంతకులకే అనుకూలం. ఇన్ని జరిగినా, ప్రమాద రహిత మౌలిత సదుపాయాల వ్యవస్థల నిర్మాణం వైపు పాలకుల అడుగు పడదు. నష్టనివారణ కింద అరకొరగా పరిహారాలు ప్రకటిస్తారు. పరిహారాల ఖర్చును నిర్లక్ష్యాల కారకులయిన ప్రైవేటు యజమానులు, పాలకులు, వారి రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులు, గుత్తేదారులు భరించాలి. కాని ప్రభుత్వం భరిస్తుంది. అంటే ప్రజల మీదకు ఈ ఖర్చును తోస్తుంది. ఔదార్య పాలకులమన్న పేరుపొంది ప్రజాభిమానాన్ని చూరగొనే ప్రవచన ప్రచారాలు చేసుకుంటారు. ప్రభుత్వ అధినేత నుండి అయోధ్య పుణ్య నగరిలో అడుక్కుని బతికేవాని వరకు అందరూ భారతీయులే, సమాన ప్రజలే. వారందరి ప్రాణాలు సమానమే. అయినా ఎందుకు ఈ వివక్ష? అయోధ్యలో పోలీసులు భిక్షకులను నియంత్రిస్తారు. కేంద్రం అయోధ్య భిక్షకులను విచిత్ర క్లుప్తపద పథకం స్మైల్ (సపోర్ట్ ఫార్ మార్జినలైజ్డ్ ఇండివిజువల్స్ ఫార్ లైవ్లిహుడ్ అండ్ ఎంటర్ప్రైజెస్)లో చేర్చింది. అయినా మోడీ ప్రతిష్ఠించిన బాలరాముడు వారిని ఆకర్షిస్తూనే ఉన్నాడు. ఉద్ధరించడం లేదు. అందుకే ప్రభుత్వాలు హత్యలను ఆపడం లేదు.

# ఆరుట్లతోనే ఆగిపోవద్దు...




**పై చదువులకు ప్రైవేటు కళాశాలల్లో ఉచితంగా ఇక్కడి విద్యార్థులను చేర్చుకోవడం తదితర కారణాలతో తమ పిల్లలను ఈ బడిలో చేర్పించడానికి తల్లిదండ్రులు పోటీపడుతున్నారు. ఇందిరానగర్ పాఠ శాలలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు నాలుగు వందల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 10జూన్2026 నాడు పాఠశాలలో ప్రవేశాల కోసం జరిగిన పరీక్షకు ఆరు వందల మంది విద్యార్థులు హాజరు కావడం విశేషం. గతేడాది ఈ పాఠశాలలో 1,236 మంది చదువుకున్నారు. నిజామాబాద్ పట్టణ శివార్లలో ఉన్న బోర్గాం ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయుల కొరత, తరగతి గదుల కొరత ఉన్నప్పటికీ ఆ పాఠశాలలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు, తల్లిదం డ్రులు పోటీ పడుతున్నారు. తమ పిల్లలను చేర్చాలని తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులపై అనేక ఒత్తిళ్లు చేస్తున్నారు.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలల ప్రభుత్వ బడి ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్, అధునాతన సౌకర్యాలు, హంగులతో, డిజిటల్ తరగతులతో ఆర్భాటంగా ప్రారంభమైంది. పేద విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి విద్యను అందించ డమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రతి మండలంలో కనీసం రెండు బడులను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరిట ఏర్పాటు చేసేందుకు సర్కారు ప్రణాళికలు రూపొందించిన నేపథ్యంలో పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లా ఆరుట్ల, మంచాల బడులతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు, పోల్కంపల్లి పాఠశాలలను ఎంపిక చేశారు. ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరమే విద్యాబోధన అమల్లోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఒకే ఏడాది కొత్తగా వెయ్యి మంది పిల్లలు చేరడం విశేషమే! రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 10 తరగతులు బోధించే వెయ్యికి పైగా విద్యార్థులు చదివే పాఠశాలల్లో మూడున్నాయి. సిద్దిపేటలోని ఇందిరానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ హంగులు, ఉత్తమ ఫలితాలు, పై చదువులకు ప్రైవేటు కళాశాలల్లో ఉచితంగా ఇక్కడి విద్యార్థులను చేర్చుకోవడం తదితర కారణాలతో తమ పిల్లలను ఈ బడిలో చేర్పించడానికి తల్లిదండ్రులు పోటీపడుతున్నారు. ఇందిరానగర్ పాఠ శాలలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు నాలుగు వందల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 10జూన్2026 నాడు పాఠశాలలో ప్రవేశాల కోసం జరిగిన పరీక్షకు ఆరు వందల మంది విద్యార్థులు హాజరు కావడం విశేషం. ఫుట్ బాల్, క్రికెట్ ఆడుకునేందుకు వీలుగా సుమారు అరెకరా స్థలంలో బాక్స్ నెట్ ఏర్పాటు చేశారు. ఆధునిక వసతులు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, విద్యార్థులకు విశాలమైన ప్లేగ్రౌండ్స్, ల్యాబ్స్, గాలివెలుతురు పుష్కలంగా ఉండే తరగతి గదులు, లైబ్రరీ, జిమ్, డైనింగ్ హాల్స్‌తో పాటు క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్, క్యారమ్స్ వంటి ప్రతి క్రీడకు సంబంధించిన మైదానాలు, వసతులు ఏర్పాటు చేశారు. ఆయా క్రీడలకు ప్రత్యేక శిక్షకులను కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఆరుట్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థు లను పాఠశాలకు తీసుకురావడానికి ప్రభుత్వం అయిదు స్కూల్ బస్సులను ఏర్పాటు చేసింది. గతేడాది ఈ పాఠశాలలో 1,236 మంది చదువుకున్నారు. నిజామాబాద్ పట్టణ శివార్లలో ఉన్న బోర్గాం ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయుల కొరత, తరగతి గదుల కొరత ఉన్నప్పటికీ ఆ పాఠశాలలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు, తల్లిదం డ్రులు పోటీ పడుతున్నారు. తమ పిల్లలను చేర్చాలని తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులపై అనేక ఒత్తిళ్లు చేస్తున్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కానీ, ఏ ఎన్జీవో నిధులు కానీ, కార్పొరేట్ కంపెనీల సిఎస్ఆర్ నిధులు కానీ రాలేదు. కేవలం ఉపాధ్యాయులు, గ్రామస్తుల కృషి వల్ల ఇంత అభివృద్ధి జరిగింది. నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ వారి రూ.8 కోట్ల పెట్టుబడితో పునరు ద్ధరిం చబడిన పాఠశాల. ఇది ప్రైవేట్ పాఠశాలల వలె ప్రసిద్ధి చెందింది. ఎయిర్ కండిషన్డ్ స్మార్ట్ తరగతి గదులు, కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత బోధన మరియు డిజిటల్ ల్యాబ్‌లు, ఆధునిక క్రీడా సౌకర్యాలతో నాణ్యత, మౌలిక సదుపాయాల వల్ల విద్యను అందించడంతో పరిమిత సంఖ్యలో ఉన్న సీట్లకు వేలాది మంది విద్యార్థులు అడ్మిషన్లకు పోటీ పడుతున్నారు. ఆరుట్ల పాఠశాలకు సోషల్ డెమొక్రటిక్ ఫోరం సంస్థ రూ.3 కోట్లు, రూ.23 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, ప్రహరీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులన్నీ మొత్తం రూ 12 కోట్లు ఖర్చు చేసి పూర్తిచేశారు. జీఎంఆర్ సంస్థ సహకారంతో గ్రీనరీ, ప్రీ ప్రైమరీ పాఠశాలకు అవసరమైన ఆటవస్తువులు, ఫర్నీచర్ సమకూర్చారు. ఫుట్ బాల్, క్రికెట్ ఆడుకునేందుకు వీలుగా సుమారు అరెకరా స్థలంలో బాక్స్ నెట్ ఏర్పాటు చేశారు. ఆధునిక వసతులు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, విద్యార్థులకు విశాలమైన ప్లేగ్రౌండ్స్, ల్యాబ్స్, గాలివెలుతురు పుష్కలంగా ఉండే తరగతి గదులు, లైబ్రరీ, జిమ్, డైనింగ్ హాల్స్‌తో పాటు క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్, క్యారమ్స్ వంటి ప్రతి క్రీడకు సంబంధించిన మైదానాలు, వసతులు ఏర్పాటు చేశారు. ఆయా క్రీడలకు ప్రత్యేక శిక్షకులను కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఆరుట్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడానికి ప్రభుత్వం అయిదు స్కూల్ బస్సులను ఏర్పాటు చేసింది. దీంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు తున్న పిల్లలను సైతం టీపీఎస్‌లో చేర్పించేందుకు తల్లి దండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో మొత్తం 1,814 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రీప్రైమరీ విభాగంలో 150 మంది, ప్రైమరీ స్కూల్‌లో 600 మంది, హైస్కూల్ రెండు బ్లాకుల్లో కలిపి 800 మంది, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 160 మంది, రెండో సంవత్సరంలో 104 మంది విద్యార్థులు ఉన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పే అంత గొప్ప పాఠశాలకు ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కాని అది గొప్ప పాఠశాల అని, అనేక సమూహాలకు ఆ పాఠశాల దర్శించాలని ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారు.

అట్లే సిద్దిపేట, నిజామాబాద్, నల్గొండ పాఠశాలలకు ప్రభుత్వం నిధులేమీ ప్రత్యేకంగా కేటాయించలేదు. సిద్దిపేటకు నాట్కో ఫార్మా, నల్గొండ పాఠశా లకు కోమటిరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం చేయగా, నిజామాబాద్ పాఠశాల ఆమాత్రం నిధుల సహాయం లేకుండా ఈ స్థితికి వచ్చాయి. మరి ప్రభుత్వం ఇటువంటి పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తే విద్యార్థులు చేరరా? ఆ దిశలో ప్రయత్నాలు ఏవి లేకపోవ డంతో విసుగు చెందిన తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపునకు చూస్తున్నారు. నిజానికి ప్రభుత్వానికి కావలసింది ఇదేనా?! విద్యారంగంలో బోధన దీర్ఘకాలి కంగా జరిగే ప్రక్రియ. ఒక విద్యార్థి ఆరో తరగతిలో పాఠశాలలో చేరితే పదో తరగతి వరకు ఐదేళ్లపాటు చదువు కుంటాడు. అటువంటప్పుడు ఆ పాఠశాలలో తగినన్ని తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలం వసతులు ఉన్నాయా? అన్ని సబ్జెక్టుల బోధనకు ఉపాధ్యాయులు ఉన్నారా? అనే అంశాలను చూసి తల్లిదండ్రులు తమ పిల్లలను చేరుస్తారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే పాఠశాలకు కావ లసిన వసతులు అదనంగా కల్పిస్తారని విశ్వాసం తల్లిదండ్రులకు కలగాలి. ఆ గ్యారెంటీ లేనప్పుడు ఎంత గొప్ప పాఠశాల అని చెప్పుకున్నా తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చరు. ఇట్లా అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలను ప్రత్యేక శ్రద్ధతో అక్కడి ఇబ్బందులను తొలగించడానికి విద్యా శాఖ వద్ద ప్రత్యేక ప్రణాళిక ఏదీ లేదు. అంతెందుకు? ఒక సబ్జెక్టు ఉపాధ్యాయుడు పదవీ విరమణ చెందడం ముందుగానే విద్యాశాఖకు తెలుసు! అతడు పదవీ విరమణ చెందగానే మరో ఉపాధ్యాయుడిని నియమించే విధానం మన విద్యాశాఖ చరిత్రలోనే లేదు! ప్రభుత్వం మళ్లీ నియామకాలకు నోటిఫికేషన్లు జారీ చేసి, పరీక్ష నిర్వహించి, ఫలితాలు ప్రకటించి, నియామకాలకు కౌన్సిలింగ్ జరిపితే, లేదా బదిలీల కౌన్సెలింగ్ జరిగితే తప్ప మరో ఉపాధ్యాయుడు రాడనేది ఉన్నతాధికారుల కన్నా మన ప్రజలకు బాగా తెలుసు! ఉన్న బడులను కాపాడానికి సర్పంచులు, ఉపాధ్యాయులు ప్రతి గ్రామాల్లో తిప్పలు పడుతున్నారు. ఎవరి స్ఫూర్తినో ఏమో కానీ ముఖ్యమంత్రి ఇప్పుడు బడులు మూస్తామని బాంబు వేశారు.

ఈ రకమైన అనాలోచిత, దూరదృష్టి రహిత ప్రకటనలతో ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం సడలిపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు విముఖత కలిగిన పర్యవసానమే విద్యార్థుల నమోదు తగ్గిపోవడం అనే వాస్తవాన్ని ప్రభుత్వ పెద్దలు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

# వేగం కోరుకునే తరం...నిర్మాణం కోరుకునే చరిత్ర

మన కాలపు అతిపెద్ద మానసిక మార్పుల్లో ఒకటి వేగం. సమాచారం వేగంగా వస్తుంది. అభిప్రాయాలు వేగంగా మారుతున్నాయి. విజయాలు కూడా వెంటనే రావాలని ఆశించే తరం పెరుగుతోంది. ఈ తరం గురించి మాట్లాడేటప్పుడు చాలామంది Gen_Z అని అంటున్నారు. కానీ ఇది కేవలం ఒక వయసు గుంపు కాదు. ఒక మానసిక స్థితి. ఫలితాలు త్వరగా కనిపించాలి. మార్పు వెంటనే జరగాలి. పోరాటం కన్నా ఫలితం ముఖ్యమనే భావన పెరుగుతోంది. కానీ రాజకీయ చరిత్ర వేరే భాషలో మాట్లాడుతోంది. అది ఓర్పు భాష. నిర్మాణం భాష. దీర్ఘకాలిక అనుసంధానం భాష. తమిళనాడులో విముక్త చిరుతల కచ్చి (వి.సి.కె) పార్టీ ప్రయాణాన్ని చూస్తే ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుంది. ఆ పార్టీ మొన్నటి ఎన్నికలలో రెండు శాసన సభ స్థానాలను గెలిచింది. పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం ఉంది అన్నది మాత్రమే కథ కాదు. అసలు కథనం ఏంటంటే ఒక సామాజిక ప్రశ్నను రాజకీయ చర్చగా మార్చటానికి ఎంతకాలం పట్టింది? ఒక వర్గం తన గౌరవాన్ని రాజకీయ భాషలో వ్యక్తపరచడానికి ఎంత క్రమశిక్షణ అవసరమైంది? ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు తోల్ తిరుమావలవన్ ప్రత్యేకత కూడా ఇక్కడే కనిపిస్తుంది. ఆయనను కేవలం ఎన్నికల నాయకుడిగా చూడడం పూర్తి చిత్రం కాదు. ఒక సామాజిక భావనను, ఒక చారిత్రక అనుభవాన్ని, ఒక రాజకీయ భాషగా మలచిన నాయకత్వంగా చూడాలి. ఎన్నికల విజయం ఒక ఫలితం మాత్రమే. కానీ ఆ ఫలితానికి ముందు సంవత్సరాల నిర్మాణం ఉంటుంది. గ్రామాల మధ్య సంబంధాలు, ప్రజలతో నిరంతర సంభాషణ, ఒక సిద్ధాంతానికి సామాజిక అర్థం కల్పించడం _ ఇవే అసలు పునాదులు. తెలంగాణ ప్రశ్న కూడా ఇదే. ఒక పార్టీ ఎలా పెరుగుతుంది? ప్రతి నేల తన రాజకీయాన్ని తానే ఎలా నిర్మించుకుంటుంది? సభ్యత్వం పెరిగితేనా? సోషల్ మీడియా పోస్టులు వైరల్ అయితేనా?లేక కొంతమంది నాయకులు చేరితేనా? ఇవన్నీ ఉపయోగకరమే. కానీ నిర్మాణం వాటికంటే లోతైనది. ప్రజలు ఒక సంస్థను ఆశల వేదికగా చూడడం ప్రారంభించినప్పుడు మాత్రమే నిర్మాణం ప్రారంభమవుతుంది. మనోవిజ్ఞాన శాస్త్రం చెబుతున్న ఒక సత్యం ఏమిటంటే, మనిషి వెంటనే వచ్చే ఫలితాన్ని ఎక్కువగా ఇష్టపడతాడు. దీనినేn అంటారు. కానీ చరిత్రలో నిలిచిన ఉద్యమాలు ఎక్కువగా మీద నిర్మితమయ్యాయి.



# జాతీయం-అంతర్జాతీయం



## ఫుట్‌పాత్.. పాదాచారుల హక్కు..

- రహదారుల పక్కన అవి ఉండాల్సిందే...
- లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ, ,జూన్ ,20(ఎ.ఎం.ఎస్):** : రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు పాదచారులకు మాత్రమేనని పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. అంతేకాదు, వీటి నిర్వహణకు గైడ్‌లైన్స్ రూపొందించాలనికేంద్రానికి సైతం సూచించింది. తాజాగా, వీటికి సంబంధించి కీలక తీర్పును వెలువరించింది అత్యున్నత న్యాయస్థానం. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుని తేల్చిచెప్పింది. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఓ ఐదేళ్ల చిన్నారి కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రహదారి పక్కన ఫుట్‌పాత్‌లు ఉండాల్సిందేనని, దీనిపై పౌరులు బాధ్యులైన అధికారులపై చర్యలకు చట్టపరమైన పరిష్కారాలను ఆశ్రయించవచ్చని తెలిపింది.

రహదారుల పక్కన కేటాయించిన ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రహదారులపై వాహనాల రాకపోకల కంటే.. నడిచే హక్కుకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించింది. భారత భూభాగంలో ఎక్కడైనా పౌరుడు స్వేచ్ఛగా తిరిగే హక్కును కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1)(D)లో భాగంగా ఈ నడిచే హక్కు కూడా ఉంటుందని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. ఆర్టికల్ 19 (1)(a) 19(1)(b), 19(1)(c), భావప్రకటన స్వేచ్ఛను కల్పించే ఆర్టికల్ 21తో కలిపి చదవాలని కూడా ధర్మాసనం పేర్కొంది.

"ఒక రహదారి ఉందంటే దాని పక్కన పాదచారుల కోసం ఫుట్‌పాత్‌ను ఏర్పాటుచేసి, సక్రమంగా నిర్వహించాల్సి బాధ్యత కచ్చితంగా ఉంది.. ఇది చట్టపరంగా అమలు చేయాల్సి బాధ్యత" అని ధర్మాసనం అభిప్రాయపడింది. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఐదేళ్ల బాలుడి పరిహారానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా కోర్టుపై విధంగా స్పందించింది. బాలుడ్ని తన తండ్రి ఉదయం 9 గంటలప్పుడు స్కూల్‌కు నడుచుకుని తీసుకెళ్తుండగా.. ట్యాంకర్ వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. ఆ ప్రాంతంలో ఎటువంటి ఫుట్‌పాత్‌లు కానీ, రోడ్డు దాటడానికి క్రాసింగ్‌లు కానీ లేవు. ఈ కేసులో మృతిచెందిన బాలుడి తండ్రికి చెల్లించే పరిహారాన్ని రూ.11,44,628కు పెంచిన సుప్రీం కోర్టు.. దీనిని రెండు నెలల్లో చెల్లించాలని ఆదేశించింది. పరిహారాన్ని తగ్గిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పక్కన బెట్టింది. "ప్రత్యేకంగా కేటాయించిన ఫుట్‌పాత్‌లపై నడిచే హక్కుకు భంగం కలిగితే.. పౌరులు తమ హక్కుల పునరుద్ధరణ, పరిహారం కోసం బాధ్యులైన అధికారులపై చట్టపరమైన పరిష్కారాలను ఆశ్రయించవచ్చు.. నష్టపరిహారం కోరవచ్చు.. అయితే ఈ పరిహారం మోటారు వాహనాల చట్టం 1988లతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉంటుంది" అని ధర్మాసనం పేర్కొంది.

సౌకర్యవంతమైన, సురక్షితమైన ఫుట్‌పాత్ లేకపోవడం, వాటిని వాహనాల రాకపోకల కోసం వదిలేయడం అనేది చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్య అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలో నగరాలు, పట్టణాల ప్రణాళికలు వాహనాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రూపొందించారని, దీనివల్ల పాదచారులు దుర్బలమైన స్థితిలో ఉన్నారని కోర్టు తెలిపింది. పట్టణాభివృద్ధి క్రమంగా మోటారు వాహనాల రాకపోకలకు ఎలా అనుకూలంగా మారిందో కోర్టు వివరించింది. చక్రాలు కనుగొనక ముందే మానవులు నడక ప్రారంభించారని, ఆర్టికల్ 19(1)(డి) ప్రకారం సంచార హక్కు నడిచే ప్రాథమిక హక్కేనని అది వ్యాఖ్యానించింది. ఈ హక్కు వాహనాల వినియోగానికి ముందే అందుబాటులో ఉంది కాబట్టి, సురక్షితమైన,

ప్రత్యేకంగా కేటాయించిన ఫుట్‌పాత్‌లను పొందే హక్కు కచ్చితంగా అంతర్భాగమై ఉంటుందని తేల్చిచెప్పింది.

## నేను జోక్ చేశా.. బాగుందా...

- మళ్లీ తింగరగా మాట్లాడిన ట్రంప్
- ప్రపంచవ్యాప్తంగా చర్చ





**న్యూయార్క్, జూన్ 20:** ఫ్రాన్స్ వేదికగా జరిగిన అంతర్జాతీయ జీ7 శిఖరాగ్ర సదస్సులో తీవ్ర సంచలనం సృష్టించిన తన 'ఐ యామ్ ది బాస్' వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు స్పష్టతనిచ్చారు. ప్రపంచ దేశాల అధినేతలంతా కూర్చున్న హాల్లోకి అడుగు పెడుతూ ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్య.. ప్రపంచవ్యాప్తంగా అమెరికా పెద్దరికంపై పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. అయితే 'ది ఆక్సియోస్ షో' ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్.. తాను అక్కడ ఎవరికీ బాస్‌లా ఆర్డర్లు వేయాలని అనుకోలేదని, కేవలం వాతావరణాన్ని తేలికపరచడానికి సరదాగా జోక్ చేశానని చెప్పుకొచ్చారు.

అంతర్జాతీయ వేదికలపై తనదైన శైలి వ్యాఖ్యానిస్తూ.. ఎప్పుడూ వార్తల్లో నిలిచే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా జీ7 సదస్సులోనూ సంచలన కామెంట్లు చేశారు. ముఖ్యంగా తనను తాను 'ఐ యామ్ ది బాస్' (నేనే బాస్‌ను) అని చెప్పుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. అందరూ దీనిపై స్పందించారు. ఇది సరైన పద్ధతి కాదని, జీ7 దేశాల సదస్సులో అందరి భాగస్వామ్యం ఒకేలా ఉంటుందని.. దీనికి ఎవరూ బాస్ కాదని రాసుకొచ్చారు. అయితే తాజాగా దీనిపై ట్రంప్ స్పందించారు. తాను బాస్‌లా అథారిటీ చూపించాలని ఆ కామెంట్ చేయలేదని.. కేవలం జోక్ మాత్రమే చేశానంటూ వివరించారు. తాను కేవలం సరదాగా అందరినీ నవ్వించడానికే ఆ మాట అన్నానని స్పష్టం చేశారు. ప్రముఖ అంతర్జాతీయ టాక్ షో 'ది ఆక్సియోస్ షో' ఇంటర్వ్యూలో ట్రంప్ పాల్గొని.. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన ఆ దౌత్యపరమైన క్షణాల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని వివరించారు.

ఫ్రాన్స్ వేదికగా జరిగిన మూడు రోజుల జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఆ రోజు ఉదయం సెషన్‌కు ప్రపంచ దేశాల అధినేతలందరూ అప్పటికే వచ్చి తమ సీట్లలో కూర్చున్నారు. ఆ సమయంలో రూమ్‌లోకి అడుగు పెట్టిన డోనాల్డ్ ట్రంప్.. గంభీరంగా నడుచుకుంటూ వచ్చి, అక్కడున్న నేతలను చూస్తూ "ఐ యామ్ ది బాస్" అంటూ గట్టిగా వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన ఈ ఆకస్మిక వ్యాఖ్యతో హాల్లో ఒక్కసారిగా నవ్వులు పూశాయి. అక్కడ కూర్చున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ సైతం దీనిని చాలా లైట్‌గా తీసుకుంటూ.. నవ్వుతూ మీరు ఎలా ఉన్నారని ట్రంప్‌ను పలకరించారు. దానికి ట్రంప్ కూడా నవ్వుతూ.."గుడ్, థాంక్యూ" అని సమాధానం ఇచ్చారు. అయితే ఈ చిన్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవ్వడంతో.. ప్రపంచ దేశాలపై అమెరికా తన పెద్దరికాన్ని చూపిస్తోందంటూ పెద్ద ఎత్తున విమర్శలు, చర్చలు మొదలయ్యాయి.

ఇంటర్వ్యూలో హోస్ట్ ట్రంప్‌ను ప్రశ్నిస్తూ.. "మీరు రూమ్‌లోకి నడుచుకుంటూ వచ్చి 'నేనే బాస్‌ను' అన్నారు కదా. అక్కడున్న వారిలో ఎంతమంది ఆ మాటను నమ్మారు?" అని అడిగారు. దానికి ట్రంప్ స్పందిస్తూ.. "అక్కడున్న వారందరూ నమ్మే ఉంటారు (నవ్వుతూ).. కానీ నా ఉద్దేశం అది కాదు. అక్కడ కూర్చున్న వారంతా ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ వ్యక్తులు, ఆయా దేశాల అత్యున్నత నేతలు. నేను కేవలం వాతావరణాన్ని కాస్త తేలిక పరచడానికి, జోక్ చేయడానికి ఆ మాట అన్నాను. కానీ ఈ చిన్న విషయాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఇంతగా ప్రచారం చేస్తారని నేను ఊహించలేదు" అని చెప్పుకొచ్చారు.

ఇటీవలే తన 80వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న డోనాల్డ్ ట్రంప్.. ఆ వెంటనే ఫ్రాన్స్‌లో జరిగిన ఈ ప్రతిష్టాత్మక జీ7 సదస్సుకు హాజరయ్యారు. ఇరాన్ సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వంటి తీవ్రమైన, వివాదాస్పద అంశాలపై మిత్ర దేశాలతో చర్చలు జరపడానికి ఆయన వెళ్లారు. మిత్రదేశాల మధ్య అనేక అంశాలపై బేధాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో ఈ సదస్సు జరిగింది. ప్రపంచంలోని శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాల కూటమి అయిన జీ7 సదస్సుల నిర్వహణ బాధ్యతను ఆయా దేశాలు వంతు వారీగా తీసుకుంటాయి. గత ఏడాది కెనడా అధ్యక్షతన జరగ్గా.. ఈసారి ఫ్రాన్స్ దీనిని నిర్వహించింది. రాబోయే 2027లో ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇవ్వనుంది. 1975లో ఫ్రాన్స్‌లోని రాంబౌలెట్‌లో కేవలం 6 దేశాలతో (ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, యూఎస్) ప్రారంభమైన ఈ కూటమి.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆర్థిక వ్యవస్థలను పునరుద్ధరించడానికి ఏర్పడింది. మరుసటి ఏడాది కెనడా చేరడంతో ఇది జీ7 (G7)గా రూపాంతరం చెందింది.

## లక్షన్నర జీతంలో రూ.15 వేలు ఇవ్వలేరా?





- భార్యకు భరణం చెల్లించాల్సిందే
- సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు సుప్రీంకోర్టు షాక్


**న్యూఢిల్లీ, జూన్ 20:** భార్యాభర్తలు విడాకులు తీసుకున్నాకా.. సతీమణికి భరణం చెల్లించే విషయంలో సుప్రీంకోర్టు ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు గట్టి షాక్ ఇచ్చింది. నెలకు దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయల వేతనం అందుకుంటూ.. భార్యకు కేవలం 15 వేల రూపాయల మధ్యంతర భృతిని ఇవ్వలేనంటూ కోర్టుల చుట్టూ తిరగడంపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "లాయర్ల ఫీజుల కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తూ సుప్రీంకోర్టు దాకా రాగలిగినప్పుడు.. భార్యకు ఆమాత్రం డబ్బులు ఇవ్వలేరా? మీ జీతానికి ఈ మొత్తం చాలా తక్కువ. మేమైతే ఆ భృతిని ఇంకా పెంచుతాం" అని హెచ్చరిస్తూ సదరు టెక్కీ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు పూర్తిగా కొట్టేసింది.

దాంపత్య బంధంలో తలెత్తిన మనస్పర్థల కారణంగా.. తెలంగాణకు చెందిన ఒక జంట 2023లో సంగారెడ్డి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసుపై తుది తీర్పు వచ్చేంత వరకు భార్య పోషణ కోసం నెలకు రూ.18,000 మధ్యంతర భృతిగా చెల్లించాలని ట్రయల్ కోర్టు భర్తను ఆదేశించింది. అయితే బీటెక్ చదివిన తన భార్యకు ఉద్యోగం ద్వారా నెలకు రూ.15,000 ఆదాయం వస్తోందని.. ఆమె తనను తాను పోషించుకోగలదని భర్త వాదించాడు. తనకు నెలకు రూ.1.46 లక్షల జీతం వస్తున్నప్పటికీ.. వృద్ధులైన తల్లిదండ్రులను, సోదరుడిని చూసుకోవాల్సిన బాధ్యత తనపైనే ఉందంటూ భృతి మొత్తాన్ని తగ్గించాలని అతను హైకోర్టును ఆశ్రయించాడు. భర్త వాదనలను పరిశీలించిన హైకోర్టు.. ఆ మొత్తాన్ని రూ.15,000 కు తగ్గిస్తూ గతేడాది నవంబరు 25వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తగ్గించిన రూ.15,000 భృతిని కూడా సవాల్ చేస్తూ సదరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఈ ఏడాది జూన్ 1వ తేదీన సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశాడు. ఈ పిటిషన్ జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వీఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఎదుటకు విచారణకు వచ్చింది. శుక్రవారం విచారణ ప్రారంభం కాగానే జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి జోక్యం చేసుకుంటూ.. భర్త ఆదాయానికి అనుగుణంగా ఈ భృతిని మరింత పెంచాలన్నదే తమ అభిప్రాయమని స్పష్టం చేశారు. ఈ దశలో పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. వధువు కూడా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గానే పని చేస్తోందని కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై న్యాయమూర్తి తీవ్రంగా విభేదించారు.

"ఆమె సాఫ్ట్‌వేర్ రంగమా, హార్డ్‌వేర్ రంగమా అనేది మాకు అనవసరం. దాంతో మాకు సంబంధం లేదు. మీ నెలవారీ ఆదాయం రూ.1.46 లక్షలున్నా హైకోర్టు కేవలం రూ.15 వేలకే పరిమితం చేసింది. దానికి కూడా అభ్యంతరం చెపుతూ ఇక్కడి దాకా వచ్చారు" అని వ్యాఖ్యానించారు. కనీసం హైకోర్టు పరిధిలో మధ్యవర్తిత్వం ద్వారానైనా ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు అవకాశం ఇవ్వాలన్న డిఫెన్స్ లాయర్ విజ్ఞప్తిని సైతం సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఈ భృతి చెల్లించాల్సిందేనని స్పష్టం చేస్తూ కేసును ముగించింది.

## రూ.36 లక్షలు గోవిందా...

- పెళ్లయిన తొమ్మిది రోజులకే విడాకులు
- చైనాలో వింత ఘటన




**బీజింగ్, జూన్ 20:** అతడికి 32 ఏళ్ల వయసు. ఓవైపు తల్లిదండ్రులు ఇంకా పెళ్లి చేసుకోవా.. ఇంకెప్పుడు ఇంకెప్పుడు అంటూ నిరంతరం వేధించారు. దీంతో ఓ మ్యారేజీ బ్యూరోకు వెళ్లిన సదరు వ్యక్తి డబ్బులు చెల్లించి మరీ ఓ అమ్మాయిని చూశాడు. అది కూడా వీడియో కాల్‌లోనే. కేవలం ఐదే ఐదు నిమిషాలు ఆమెతో మాట్లాడి పెళ్లికి సిద్ధమయ్యాడు. మూడ్రోజుల్లోనే పెళ్లి కూడా చేసుకున్నాడు. ఇందుకోసం ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.36.95 లక్షలు ఖర్చు చేశాడు. కట్ చేస్తే.. పెళ్లయిన తొమ్మిది రోజులకే భార్య అసలు బాగోతం బయటపడగా.. లబోదిబోమంటూ విడాకులు కావాలని కోరుతూ కోర్టుకెళ్లాడు. ఆన్‌లైన్ పరిచయాలు, తొందరపాటు నిర్ణయాలు ఒక్కోసారి జీవితాలనే తలకిందులు చేస్తాయి. చైనాలో జరిగిన ఒక వింతైన, షాకింగ్ ఉదంతం ఇప్పుడు అంతర్జాతీయంగా సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం ఐదు నిమిషాల పాటు ఆన్‌లైన్ వీడియో కాల్‌లో చూసుకుని, పరిచయమైన మూడు రోజులకే పెళ్లి చేసుకున్న ఒక వ్యక్తి.. తొమ్మిది రోజులకే విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా పెళ్లి కోసం ఏకంగా రూ. 36 లక్షలకు పైగా ఖర్చు చేసి ఘోరంగా మోసపోయిన సదరు బాధితుడు ఇప్పుడు భార్యతో పాటు పెళ్లి కుదిర్చిన మ్యారేజ్ బ్యూరోపై కూడా న్యాయ పోరాటానికి దిగాడు. చైనాలోని జెజియాంగ్ ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల గు అనే వ్యక్తి తన తల్లిదండ్రులకు ఒకే ఒక్క కుమారుడు. వయస్సు పైబడుతుండటంతో త్వరగా పెళ్లి చేసుకోవాలంటూ కుటుంబం నుంచి అతనిపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. దీంతో అతను స్థానిక మ్యారేజ్ బ్యూరో వద్దకు వెళ్లి 200 యువాన్లు (భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.2,788) చెల్లించి తన పేరును నమోదు చేసుకున్నాడు. ఆ సంస్థ అతడికి షాంగ్సీ ప్రాంతానికి చెందిన ఓ 30 ఏళ్ల మహిళ ప్రొఫైల్‌ను చూపించింది. ఆమె ప్రొఫైల్‌లో ఎలాంటి అప్పులు లేవని, నేర చరిత్ర లేదని, ఎటువంటి తీవ్రమైన లేదా వంశపారంపర్య వ్యాధులు లేవని రాసి ఉంది. పైగా ఆమె తక్కువ సమయంలోనే పెళ్లి చేసుకోవడానికి, సుదూర ప్రాంతానికి కోడలిగా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. దీనితో సదరు సంస్థ వీరిద్దరికీ ఒక ఆన్‌లైన్ వీడియో కాల్ ఏర్పాటు చేసింది. కేవలం 5 నిమిషాల పాటు సాగిన ఆ కాల్‌లో గు అడిగిన ప్రశ్నలకు ఆమె కంటే కూడా ఆ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులే ఎక్కువగా సమాధానాలు చెప్పారు. ఆమె ఒక సేల్స్ పర్సన్ అని, పెళ్లికి ముందే ఆమె క్రెడిట్ రిపోర్ట్, మెడికల్ సర్టిఫికెట్ ఇస్తామని బ్యూరో వారు నమ్మబలికారు. అమ్మాయిని ఒక్కసారి కూడా ప్రత్యక్షంగా చూడకపోయినా, బ్యూరో మాటలు నమ్మి గు కుటుంబం పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వరుడి తరఫు వారు వధువు తరఫు తల్లిదండ్రులను కనీసం కలవనైనా లేదు. పెళ్లి ఖర్చులు, బ్యూరో ఫీజు కింద 1.6 లక్షల యువాన్లు (భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ. 22.31 లక్షలు), అలాగే వధువు కట్నం కింద మరో లక్ష యువాన్లు (రూ. 13.94 లక్షలు) కలిపి.. మొత్తంగా 2.65 లక్షల యువాన్లు (దాదాపు రూ. 36.95 లక్షలు) గు కుటుంబం ఖర్చు చేసింది. మ్యారేజ్ బ్యూరో వారే స్వయంగా ఆ మహిళను వరుడి నగరానికి తీసుకురాగా.. వచ్చిన మూడు రోజులకే వారిద్దరూ చట్టబద్ధంగా పెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే పెళ్లయిన వెంటనే వధువు అసలు రంగు బయటపడింది. భార్య క్రెడిట్ హిస్టరీని తనిఖీ చేయడానికి గు ఆమెను బ్యాంకుకు తీసుకెళ్లగా.. ఆమె పేరు మీద అప్పటికే లక్ష యువాన్ల (రూ. 13.94 లక్షలు) భారీ అప్పు ఉన్నట్లు తేలింది. దీనిపై ఆమెను నిలదీయగా.. ఆ అప్పు తన పాత ప్రియుడిదంటూ దాటవేసింది. అంతేకాదు ఆమె మొబైల్ పేమెంట్ యాప్‌లో ఉన్న అసలు పేరు, మ్యారేజ్ బ్యూరో వారు చెప్పిన పేరు వేరువేరుగా ఉన్నాయి. చివరికి తనకు లివర్ సమస్యలు ఉన్నాయని, బరువు తగ్గాల్సి ఉందనే నిజాలను కూడా ఆమె ఒప్పుకుంది. దీంతో తీవ్రంగా మోసపోయానని గ్రహించిన భర్త గు.. పెళ్లయిన 9 రోజులకే విడాకుల కోసం దరఖాస్తు చేశాడు. మొదట విడాకులకు ఒప్పుకున్న భార్య.. ఆ తర్వాత ప్లేట్ మార్చేసింది. భర్త చర్యల వల్ల తాను డిప్రెషన్‌కు లోనయ్యానని, తనకు 50 వేల యువాన్లు (రూ. 6.97 లక్షలు) పరిహారం కావాలంటూ ఎదురు కేసు వేసింది. అటు మ్యారేజ్ బ్యూరో సైతం డబ్బులు వెనక్కి ఇవ్వడానికి నిరాకరిస్తూ.. ఇదంతా ఈ జంట ఆడుతున్న నాటకమని ఆరోపిస్తోంది. ప్రస్తుతం ఈ విచిత్ర కేసు చైనా కోర్టు పరిధిలో విచారణలో ఉంది.

## రెబల్స్ ఎత్తుకు దీదీ పైఎత్తులు..

- 20 మందిపై అనర్హత పిటిషన్లు
- స్పీకర్ ఓం బిర్లాకు అందజేత

**కలకత్తా, జూన్ 20:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశ రాజకీయాల్లో జరుగుతోన్న పరిణామాలు విస్మయానికి గురిచేస్తున్నాయి. మమతా బెనర్జీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయగా.. అదే దారిలో ఎంపీలు నడిచారు. మొత్తం 20 మంది తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరుతున్నట్టు ప్రకటించారు. తమకు లోక్‌సభలో ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని, బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేకు మద్దతు ఇస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో తిరుగుబాటు ఎంపీలపై టీఎంసీ అనర్హత పిటిషన్లు దాఖలు చేసింది. తిరుగుబాటు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు తృణమూల్ కాంగ్రెస్ శుక్రవారం వినతిపత్రం అందజేసింది. రెబల్స్‌పై వేర్వేరుగా మొత్తం 20 అనర్హత పిటిషన్లను ఓం బిర్లాకు అందించినట్టు మమతా బెనర్జీ మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని, సభలో తమను ఒక ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని రెబల్ ఎంపీలు చేసిన వాదన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. సమావేశం అనంతరం మాట్లాడిన బెనర్జీ.. రెబల్ ఎంపీలు అంతకుముందే స్పీకర్‌ను కలిసి తమను తాము ఒక ప్రత్యేక గ్రూపుగా పరిచయం చేసుకున్నారని చెప్పారు. "20 మంది స్పీకర్‌ను కలిసి తమను ఒక ప్రత్యేక గ్రూపుగా పరిగణించాలని కోరారు. ఆ తర్వాత, ఆ ఎంపీలు NCPI అనే మరో పార్టీలో చేరినట్లు చెప్పుకున్నారని మాకు తెలిసింది.. ఈ గ్రూపు పేరు ఎవరూ వినలేదు.. కనీసం వారు కూడా ఈ పార్టీ పేరు వినలేదు.. పదో షెడ్యూల్‌లోని సెక్షన్ 2 ప్రకారం, ఒక సభ్యుడు స్వచ్ఛందంగా తన అసలు పార్టీ సభ్యత్వాన్ని వదులుకుంటే, అతడు తన సీటును కోల్పోతాడు... కాబట్టి, వారు ఒక పార్టీ గుర్తుపై గెలిచి, రెండేళ్ల తర్వాత కొత్త పార్టీలో చేరుతున్నామని చెబుతుంటే వారు సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అని ఆయన అన్నారు. "ఈ పిటిషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని మేము డిమాండ్ చేశాం...




మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పింది" అని అభిషేక్ వ్యాఖ్యానించారు. ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు లేదా నాయకుడి నియామకం వంటి రెబల్స్ ఇతర డిమాండ్లను ఆయన ద్వితీయమైనవిగా పేర్కొన్నారు. రెబల్స్ కోరుకుంటే భవిష్యత్ ఎన్నికలలో ఏ పార్టీ టిక్కెట్‌పైనైనా పోటీ చేయవచ్చని, అయితే పార్టీని వీడటం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలను వారు ముందుగా ఎదుర్కోవాలని బెనర్జీ అన్నారు. వారు రాజ్యాంగాన్ని బలహీనపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. "వారు పదో షెడ్యూల్‌ను అపహాస్యం చేశారు.. వారు తమ మనస్సాక్షిని, గౌరవాన్ని అమ్ముకున్నారు. బెంగాల్ ప్రజలు వారిని క్షమించరు" అని అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. "వారికి కేంద్ర భద్రత ఉంది. అది పోవాలి. ఎవరూ వారితో నిలబడరు. వారు ఈడీ, సీబీఐలకు భయపడి పార్టీని వీడారు. కోట్లాది రూపాయల ఆశ చూపి, బెదిరింపులతో, భయాలతో ఇలా చేశారు. ఇక్కడ సమాన అవకాశాలు లేవు.'

' అని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని శివసేనలో ఇటీవల జరిగిన పరిణామాలను కూడా అభిషేక్ ప్రస్తావించారు "మహారాష్ట్రలో శివసేనను విచ్ఛిన్నం చేయడానికి వారు ఎలా ప్రయత్నిస్తున్నారో మనం చూశాం.. వారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలలో పోటీ చేయడం లేదు. ఎన్నికల సంఘం, సీబీఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తున్నారు" అని బీజేపీపై బెనర్జీ ఆరోపణలు చేశారు. రెబల్స్‌ను ఒక ప్రత్యేక వర్గంగా గుర్తించాలన్న డిమాండ్‌పై నిర్ణయం తీసుకునే ముందు, తన అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా తృణమూల్ కాంగ్రెస్ లోక్‌సభ నేతను స్పీకర్ ఆహ్వానించిన నేపథ్యంలో శుక్రవారం ఈ సమావేశం జరిగింది. జూన్ 10న తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఒక ప్రత్యేక వర్గంగా చెప్పుకుంటున్న ఏ గ్రూపునకు కూడా ఎలాంటి గుర్తింపు, హోదా లేదా సౌకర్యం కల్పించవద్దని కోరుతూ బెనర్జీ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న ఒక రాజకీయ పార్టీలోనే మరొక ప్రత్యేక గ్రూపుగా ఏర్పడటానికి రాజ్యాంగం, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అనుమతించవని ఆయన వాదించారు. తృణమూల్ కాంగ్రెస్‌ను ఒకే ఒక రాజకీయ పార్టీగా పరిగణించాలని, సభలో దాని ద్వారా అధికారికంగా నియమించిన నాయకుడు, విప్ ద్వారా మాత్రమే ఆ పార్టీకి ప్రాతినిధ్యం ఉండాలని బెనర్జీ కోరారు.

అలాగే ఈ విషయంపై తమ వాదనను వినిపించడానికి పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును బెనర్జీ ఇక్కడ ఉదహరించారు.

## రష్యాలో నల్లని వర్షం

- తలుపులు, కిటికీలు మూసువేయండి
- వాతావరణ శాఖ సూచన



**మాస్కో, జూన్ 20:** రష్యా రాజధాని మాస్కోలోని చమురు రిఫైనరీలు ఇతర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ దాడులు చేసిన కొన్ని గంటల్లోనే ఆ ప్రాంతాల్లో నల్లటి వర్షం కురిసినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వందల డ్రోన్లు ఒక్కసారిగా ప్రయోగించడంతో ఆకాశం మొత్తం నల్లగా మారిపోయినట్టు తెలిపాయి. అది నల్లటి ఆమ్ల వర్షమని తెలిపాయి. ఈ వర్షం కారణంగా ప్రజల్లో తలనొప్పి, శ్వాస సమస్యలు తలెత్తుతున్నాయని భవనాలు, వాహనాలపై కలుషిత జలాలు పేరుకుపోతున్నాయని మాస్కో ప్రజలు వెల్లడించారు. వైమానిక దాడుల అనంతరం కురిసే ఆమ్ల వర్షం అత్యంత ప్రమాదకరమని స్థానిక వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది సాధారణ ఆమ్ల వర్షం కన్నా హానికరమని పేర్కొంది. ఆమ్ల వర్షాలు కురుస్తుండడంతో తలుపులు, కిటికీలు మూసుకోవాలని, బయటకు రావద్దని మాస్కో అధికారులు ప్రజలకు సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు, ఆస్తమా ఉన్నవారు ఆ ఆమ్ల వర్షాలు కురుస్తున్న ప్రాంతాలను విడిచివెళ్లాలని కోరారు. గురువారం ఉక్రెయిన్.. రష్యాపై అతిపెద్ద డ్రోన్ దాడి చేయడంతో ఈ పరిస్థితులు తలెత్తినట్టు అధికారులు వెల్లడించారు. డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసినట్టు అధికారులు పేర్కొన్నారు. దీంతో దాదాపు 500లకు పైగా విమాన సర్వీసులు రద్దయినట్టు తెలిపారు.

## ఇజ్రాయిల్‌పైఒత్తిడికి ఫ్రాన్స్ డిమాండ్

**పారిస్, జూన్ 20:** లెబనాన్ పై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయల్ బారోట్ శుక్రవారం పేర్కొన్నారు. ఇజ్రాయిల్ పై అమెరికా ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని డిమాండ్ చేసిన అమెరికాఇరాన్ ఒప్పంద నిబంధనలకు సవాలు విసిరేలా దక్షిణ లెబనాన్ లోని సైనిక నియంత్రణ ప్రాంతం అవతల కూడా దాడులు చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేమని ఇజ్రాయిల్ గురువారం ప్రకటించిన సంగతి తెలిసిందే. లెబనాన్ సైన్యానికి మద్దతు పెంపొందించేందుకు ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహించేందుకు తమ దేశం కృషి చేస్తోందని ఆయన మీడియాతో అన్నారు.



## రసాభాసగా ఐరాస సమావేశాలు

**న్యూయార్క్, జూన్ 20:** ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో రసాభాస నెలకొన్నది. ఇజ్రాయిల్ ప్రతినిధి డాన్నీ డాన్, ఐక్యరాజ్యసమితి అధికారి వన్నెసా ఫ్రేజర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. యుద్ధ క్షేత్రాల్లో పిల్లలపై లైంగిక హింస అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఇజ్రాయెల్ ప్రతినిధి, యూఎన్ అధికారి మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం సాగింది. ఇద్దరూ గట్టిగా అరుచుకున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. యుద్ధ క్షేత్రాల్లో లైంగిక హింస నిర్మూలనపై అంతర్జాతీయ దినోత్సవం నేపథ్యంలో చర్చలో పాల్గొన్న ఇజ్రయెల్ ప్రతినిధి డాన్నీ డానన్ మాట్లాడుతూ .. ప్రమీలా పాట్టెన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్‌లో లైంగిక హింస ఘటనలు జరిగాయని, ఆ దేశాన్ని బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రమీలా తన రిపోర్టులో పేర్కొన్నారు. అయితే ఆ నివేదికను ఇజ్రాయెల్ తప్పు పట్టింది. యూఎన్ సెక్రటరీ జనరల్ ఆదేశాల మేరకు ఇలాంటి నివేదికలు తయారు చేశారని డానన్ ఆరోపించారు.

ఆ సమయంలో యూఎన్ ప్రతినిధిగా మీటింగ్‌లో పాల్గొన్న వన్నెసా ఫ్రేజర్ ఇజ్రాయెల్ ప్రతినిధి వ్యాఖ్యలను ఖండించారు. డాన్నీ తీవ్రంగా వాదిస్తున్నా.. ఆ వ్యాఖ్యలను వన్నెసా అడ్డుకున్నారు. వ్యక్తిగత దాడులు చేయవద్దు అని ఆమె అన్నారు. ఇజ్రాయెల్‌లో జరుగుతున్న లైంగిక హింసాత్మక ఘటన గురించి ఆధారాలను సేకరించినట్లు ఆమె చెప్పారు. ఆ సందర్భంలో ఇజ్రాయెల్ ప్రతినిధి డానన్ గట్టిగా అరుస్తూ మాట్లాడారు. నోరు మూసుకోవాలని అన్నారు. మేం యూఎన్ సభ్య దేశ వ్యక్తులమని, మీరు కేవలం యూఎన్ కోసం వర్క్ చేస్తున్నారని, ఇప్పుడు మీరు నోరు మూసుకోవాలని, నోరు మూసుకుంటారా లేదా అని డానన్ ఆగ్రహంగా అన్నారు. పాలస్తీనియా పిల్లల పట్ల వేధింపులు జరుగుతున్నట్లు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా యూఎన్‌లో రిపోర్టు ప్రవేశపెట్టారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## సీఎం సహాయనిధి... పేదల పాలిట పెన్నిధి... ఎమ్మెల్యే కుంభం..



**యాదాద్రి భువనగిరి జిల్లా, 20 జూన్ 2026**

గూడూరు గ్రామానికి చెందిన మంద. ముత్తయ్య గారి అత్యవసర శస్త్ర చికిత్సల నిమిత్తం 2,50,000/- రూపాయల సీఎం సహాయ నిధిని అందించిన భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు... ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్.ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్ధం వాస్తవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు... లబ్ధిదారుడు మంద ముత్తయ్య మాట్లాడుతూ...ఆపదలో ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి...కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి... కాంగ్రెస్ ప్రభుత్వానికి, గూడూరు కాంగ్రెస్ పార్టీ పెద్దమనుషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి... జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి

**24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ సేవలు**

**అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలి**

**భారీ వర్షాలు, ఇతర అత్యవసర పరిస్థితులపై తక్షణ స్పందన**



**ఖమ్మం వుదయం బ్యూరో తజూన్ - 20:**

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి శనివారం తెలిపారు.జిల్లా కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, తదితర అత్యవసర పరిస్థితుల సమాచారాన్ని ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా మొబైల్ నంబర్ 9063211298 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలు, ఇతరాలపై కూడా ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్, ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే సమాచారం అందజేసి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం




**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూన్ 20**

వరంగల్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న 4,309 గుడిసెల వివరాలను సోమవారంనాటికి క్షేత్రస్థాయిలోపరిశీలించి, నిజంగా గుడిసెల్లో నివసిస్తున్న అర్హుల వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన జాబితాను గ్రామైక్య సంఘాలకు అందజేసి, వారి పరిశీలన, తీర్మానం అనంతరం ఎంపీడీవోలకు పంపించాలని సూచించారు. అర్హుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. తొలి దశలో మంజూరైన 5,373 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆగస్టు 15 నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించడంతో పాటు, ఇంటింటికి ఆరు మొక్కలు నాటేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీఆర్‌డీఓ నాగ పద్మజ, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాయిల్డ్ రైస్ మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ మహేందర్ జి



**ములుగు, జూన్ 20 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాయిల్డ్ రైస్ మిల్లింగ్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా, పరస్పర సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాయిల్డ్ రైస్ మిల్లర్లతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ధాన్యం సేకరణ, మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు ఎదురవకుండా చూడాలని, సమస్యలు ఉంటే అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం, మిల్లర్లు, సంబంధిత శాఖల మధ్య మెరుగైన సమన్వయం ఉంటేనే ఈ ప్రక్రియ అనుకున్న సమయానికి పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజల్ హుస్సేన్, డి.ఎం. కృష్ణవేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పలువురు రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్-రెవెన్యూ జాయింట్ సర్వే, భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలి

**అటవీ-రెవెన్యూ సరిహద్దుల స్పష్టతకు జాయింట్ సర్వే కీలకం**

**అక్కినేపల్లి, లింగంపల్లి ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 20 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఫారెస్ట్-రెవెన్యూ జాయింట్ సర్వే, నాన్-క్యాడస్ట్రల్ సర్వే, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం దమ్మపేట మండలంలోని అక్కినేపల్లి, లింగంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.మొదటగా అక్కినేపల్లి గ్రామంలో చేపడుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియ, భూముల హద్దు ల గుర్తింపు, రికార్డుల నమోదు విధానాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్-రెవెన్యూ జాయింట్ సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియలో భూముల సరిహద్దుల నిర్ధారణ ఖచ్చితత్వంతో చేపట్టాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల విస్తీర్ణంలో ఫారెస్ట్-రెవెన్యూ జాయింట్ సర్వే కొనసాగుతోందని, ప్రస్తుతం పనులు ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.తదనంతరం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమైన కలెక్టర్, సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై సమగ్రంగా చర్చించి, పనులకు ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఫారెస్ట్- రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగంగా సర్వే, భూసేకరణ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు, దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు, సర్వేయర్ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గపాడు ఫుట్ పార్క్ భూ వివాదంపై స్పందించిన ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి జూన్ 20 (వుదయం ప్రతినిధి)**

శనివారం సత్తుపల్లి పట్టణం - ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో - ఖమ్మం సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూవివాదం పై స్పందించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విలేకరుల సమావేశం లో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూబుగ్గపాడు ఫుడ్ పార్క్ విషయంలో ఎవ్వరికి తోచినట్టు వారు ఇష్టానూసారంగా మాట్లాడుతున్నారని విలేజర్స్ కు ఉపాది అవకాశాలు ఏర్పాటు చేయ్యటం కోసం బుగ్గపాడు ఫుడ్ ఫార్క్ ఏర్పాటు చేశామని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫుడ్ ఫార్క్ మోత పడిపోతే మన ప్రభుత్వం హయంలో మళ్ళీ తిరిగి ప్రారంభించామని బుగ్గపాడు లో 660 కోట్ల పాజెక్ట్ తో రోయ్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కు కృషీ చేశామని ఇక్కడ పరిశ్రమలు పెట్టాటానికి ఎవ్వరు ముందుకు రాకపోవటంతో దీపక్ నెక్స్ట్ జెన్ కంపెనీ ముందుకు వచ్చిందని,పది సంవత్సరాల నుండి పాడుబడి బోయిన ఫుడ్ పార్క్ ను అభివృద్ధి దశలో నడుపుతున్నంమని.గత కొద్ది రోజులుగా రకరకాల పార్టీల వారు వచ్చి ఇష్టం వచ్చినట్టు విష ప్రచారాలు చేస్తున్నారని అభివృద్ధి చేస్తే చూసి ఉర్వలేరా అని ఫుడ్ పార్క్ ఏర్పాటు కోసం 2008 నుంచి 2014 వరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూసేకరణ జరిగిందని,61.13 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేశారని ఫుడ్ పార్కు ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసి అక్కడున్న వారికి ఉపాది అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందని,109 కోట్లతో ఇప్పటి వరకూ ఫుడ్ పార్క్ ను అభివృద్ధి చేశాం అని కొన్ని కంపెనీలు వచ్చి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకున్నారు,తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించి ఫుడ్ పార్క్ ను మళ్ళీ పునః ప్రారంభించాలని కోరాంమనిగిరిజన ప్రాంతాల్లో భూ ధర ఎక్కువగా ఉంటే కంపెనీలు రావు అని పెద్దలను కోరాంమని

దీపక్ నెక్సట్ జెన్ కంపెనీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టి 3000 మంది యువకులకు ఉపాధి కల్పిస్తాం అని వచ్చారని 650 కోట్ల రూపాయల ప్రాజెక్ట్ దానికోసం వేరే దగ్గర కూడా భూములు చూసామని,బుగ్గపాడు లో అయితే బాగుంటుందని నిర్ణయించి అందరి ఆమోదం తో ఆ కంపెనీకి భూములు కేటాయించడం జరిగిందని,దీనిలో ఎటువంటి చెడు కోణం లేదని ప్రాంత ప్రజలకు మంచి జరుగుతోంది అనే ఉద్దేశ్యం మాదని అన్నారు.ప్రతిపక్ష పార్టీలు రంధ్రన్వేషణ చేసి అభివృద్ధి అడ్డుకోవడం కరెక్ట్ కాదన్నారు.

## పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధనలను అందించాలి

**ఉపాధ్యాయురాలుగా మారి పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్**



**మహబూబాబాద్ జిల్లా జూన్ 20వుదయం జిల్లా ప్రతినిధి**

శనివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లాలోని బయ్యారం మండల పరిధిలో విస్తృతంగా పర్యటించారు, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పిల్లలతో స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ అన్ని విద్యాసంస్థలు కలిపి (1032) ఉన్నాయని, అందులో చదువుతున్న 1 లక్ష 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, స్నాక్స్ అందించాలని, పిల్లలకు అర్థమయ్యే రీతిలో డిజిటల్ తరగతుల ద్వారా విద్య బోధనలు అందించాలని, ప్రతిఒక ఉపాధ్యాయుడు అందుకు అనుగుణంగా పకడ్బందీ ప్రణాళిక ద్వారా టైం టేబుల్ సిద్ధం చేసుకోవాలని, పిల్లలను వ్యక్తిగతంగా గమనిస్తూ ఉండాలని, విద్య అంశాలపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు,బడిబాట కార్యక్రమంలో ఇప్పటివరకు 6వేల 709 మంది విద్యార్థినీ విద్యార్థులు నమోదు చేసుకోవడం జరిగిందని, మరింత విస్తృత ప్రచారం అవగాహన కల్పించి ప్రభుత్వ విద్యా సంస్థలలో అందిస్తున్న సౌకర్యాలను తెలియపరచాలని తద్వారా నమోదు శాతం పెంచేందుకు అన్ని విద్యాసంస్థల సిబ్బంది కృషి చేయాలని సూచించారు, మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది, కిందిస్థాయి ఉద్యోగుల కు కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అట్టి నివేదికలను సమర్పించాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు, ప్రతి ఒక్కరికి టెస్ట్ బుక్కులు ,నోట్ బుక్స్ అందించాలని, తెలుగు అన్ని సబ్జెక్టులతో పాటు ఇంగ్లీషులో ప్రావిణ్యం పొందడం కోసం ఉపాధ్యాయులు ఇంగ్లీషులోనే పిల్లలకు విద్యను అందించాలని, వారితో మాట్లాడాలని తెలిపారు,జిల్లా వ్యాప్తంగా పిల్లలకు విద్యాబోధనలు హెల్త్ ,సానిటేషన్, న్యూట్రిషన్, మెడిటేషన్, క్రీడా, మేధస్సు లను వెలికి తీయాలని, విద్య అంశాలకు సంబంధించి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు.ప్రతిరోజు విద్యాసంస్థలలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్, సరఫరా ఆటంకం లేకుండా చూడాలని, టాయిలెట్ స్, డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించాలని, కోడిగుడ్లు, బాలామృతం, తదితర పౌష్టిక ఆహారం కలిగిన నాణ్యమైన పదార్థాలను అందించాలని అన్నారు, అంగన్వాడి కేంద్రం పరిధిలో శ్యామ్, మ్యామ్ పిల్లలను గమనిస్తూ ఉండాలని వారికి సమయానికి మందులు అందిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, బయ్యారం తహసిల్దార్ నాగరాజు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడిన వారిని "రహవీరులు"గా గుర్తింపు

**రూ.25 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేత**

**- జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్**




**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు సకాలంలో సహాయం చేసి వారి ప్రాణాలను కాపాడిన వారిని కేంద్ర ప్రభుత్వం "రహవీర్" లుగా గుర్తించి ప్రోత్సహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్, తెలిపారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్ (మొదటి 60 నిమిషాలు) లోపు సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు సహకరించిన వ్యక్తిని "రహవీర్"గా గుర్తిస్తారని తెలిపారు.ఈ పథకం కింద ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేసి ఆసుపత్రికి చేర్చిన ప్రతి రహవీర్‌కు రూ.25,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఎంపికైన ఉత్తమ 10మంది రహవీర్లకు రూ.1,00,000 చొప్పున జాతీయ అవార్డు ప్రదానం చేయబడుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాద బాధితులను రక్షించేందుకు ముందుకు వచ్చే వ్యక్తులకు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదురుకావని, ప్రభుత్వం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని స్పష్టం చేశారు.ప్రజలందరూ రహవీర్ పథకం గురించి అవగాహన పెంపొందించుకొని,ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో మానవతా దృక్పథంతో స్పందించి బాధితులకు తక్షణ సహాయం అందించి అమూల్యమైన ప్రాణాలను కాపాడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సర్కారు బడిలో సాఫ్ట్‌వేర్ పాఠాలు విద్యార్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లు



**సూర్యాపేట జిల్లా జూన్: 20 వుదయం ప్రతినిధి**

డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. కోదాడ పట్టణంలోని ఈఎంసీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ శనివారం పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏఐ కోర్సు సిలబస్ పుస్తకాలతో కంప్యూటర్ ఆపరేటింగ్, చాట్ జీపీటీ, ఏఐ స్కిల్స్ అప్లికేషన్, డిజైన్ థింకింగ్, మేకింగ్ ఆఫ్ కోడింగ్, పెయింటింగ్ అంశాలను విద్యార్థులు నేర్చుకోవడం వల్ల సబ్జెక్టు విషయాలకు అన్వయించుకుని సాఫ్ట్‌వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా కంప్యూటర్ విభాగానికి సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించి, ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాలలో జరుగుతున్న నూతన అడ్మిషన్ల డెస్క్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు స్వయంగా అడ్మిషన్లు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓసూర్యనారాయణ, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంఈఓ సలీం షరీఫ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు డి. మార్కండేయ, డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణ మాస్టర్స్ ధీరజ్, రవితేజ, నాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో గణితం, ఇంగ్లీష్‌పై విద్యార్థులకు పాఠాలు!

**తరిగొప్పుల కేజీబీవీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ**

**ప్రతి 15 రోజులకు మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశం**

**ఆహార నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదు, విద్యార్థులకు భరోసా**



**జనగామ, జూన్ 20 (వుదయం ప్రతినిధి) :**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో శ్రమించి చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సాంకేతిక ఆధారిత విద్యా వనరులను పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శనివారం తరిగొప్పుల మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు.గంటపాటు ప్రత్యేక తరగతి.. విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను పరిశీలించిన కలెక్టర్, స్వయంగా వారితో కలిసి దాదాపు గంటసేపు ఇంగ్లీష్, గణిత సబ్జెక్టులపై ప్రత్యేక తరగతి నిర్వహించారు. గణితంలో సులభమైన మెళకువలు, ఇంగ్లీష్ పఠన నైపుణ్యాలు, ఉచ్చారణ మెరుగుపరచుకునే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి కేజీబీవీకి క్వికర్ మ్యాథ్స్, ఎం టైర్ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఉపాధ్యాయులకు కీలక ఆదేశాలు:విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేసేందుకు ప్రతి 15 రోజులకు ఒకసారి మాక్ టెస్టులు నిర్వహించాలి. పరీక్షల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ప్రభుత్వం ఉచితంగా అందించిన 3 సంవత్సరాల 'అన్ అకాడమీ' సబ్‌స్క్రిప్షన్‌ను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకునేలా చూడాలి.ఆహార నాణ్యతపై రాజీ లేదు..పాఠశాల వసతి గృహం, భోజన శాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై ఆరా తీశారు.

పెరుగు పరిమాణం తక్కువగా ఉండటాన్ని గమనించి, విద్యార్థులకు సరిపడా పెరుగు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.పాలల్లో నీళ్లు కలిపినా, భోజనం నాణ్యతగా లేకపోయినా విద్యార్థులు నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ ఇన్స్పెక్టర్లకు 41 దరఖాస్తులు

**ఆయాల నియామకాలకు 17 దరఖాస్తులు**

**మండల విద్యాశాఖ అధికారి చరణ్ సింగ్**



**ఖానాపురం, జూన్ 20 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలోని ప్రీ ప్రైమరీ ఇన్స్పెక్టర్ల కోసం 47 దరఖాస్తులు రాగా, ఆయాల నియామకాల కోసం 17 దరఖాస్తులు ఈ నెల 19 వరకు అందినట్లు మండల విద్యాశాఖ అధికారి మాలోత్ చరణ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని మంగళవారిపేట ఇన్స్పెక్టర్ కోసం 10 దరఖాస్తులు, ఆయా కోసం నాలుగు దరఖాస్తులు, మనుబోతులగడ్డ ఇన్స్పెక్టర్ కోసం 9 దరఖాస్తులు, ఆయా కోసం 8 దరఖాస్తులు, ఖానాపురం ఇన్స్పెక్టర్ కోసం 9 దరఖాస్తులు, ఆయా కోసం నాలుగు దరఖాస్తులు, అశోకనగర్ ఇన్స్ట్రక్టర్ కోసం 13 దరఖాస్తులు, ఆయా ఆయా కోసం 1 దరఖాస్తు అందినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## హసన్ పర్తిలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



**హసన్ పర్తి జూన్20 (వుదయం ప్రతినిధి):**

హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోఫర్టిలైజర్ షాపులను శనివారం స్తానిక సీఐ ఎ మహెందర్, వ్యవసాయ అధికారి అనురాధఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. నిల్వ ఉన్న ఎరువులు, అమ్మకపు రికార్డులు, బిల్లులు, లైసెన్స్ వివరాలను పరిశీలించారు. తనిఖీ అనంతరం వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం మాత్రమే ఎరువులు విక్రయించాలని విక్రయ దారుల కుసూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులను మాత్రమే పంపిణీ చేయాలని తెలిపారు అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలు, రికార్డు లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## స్త్రీ నిధి రికవరీ, రుణాల పంపిణీ 100 శాతం చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మన స్త్రీ నిధి యాప్ వినియోగం తప్పనిసరి**

**అవకతవకలకు పాల్పడే VOAలు, బకాయిలు చెల్లించని సంఘాలపై చర్యలు**

**జూన్ నెలాఖరు నాటికి రికవరీ, క్రెడిట్ లక్ష్యాల్లో గణనీయ పురోగతి సాధించాలి**



**పెద్దపల్లి, జూన్-20 (వుదయం ప్రతినిధి)**

స్త్రీ నిధి రికవరీని 100 శాతానికి పెంచడంతో పాటు రుణాల పంపిణీని శత శాతం పూర్తి చేసే దిశగా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశం లో రికవరీ, రుణాల పంపిణీ, డిజిటల్ సేవల వినియోగం, సుస్థిర జీవనోపాధులు, ఆర్థిక క్రమశిక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో స్త్రీ నిధి రుణ చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగాలని, అన్ని రికవరీలు "మన స్త్రీ నిధి యాప్" ద్వారానే బదిలీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లావాదేవీలలో పారదర్శకత, వేగవంతమైన అడ్జస్ట్‌మెంట్, సమగ్ర సమాచార నిర్వహణ కోసం అన్ని స్థాయిలలో యాప్ వినియోగాన్ని మరింత విస్తరించాలని తెలిపారు.అక్రమాలకు పాల్పడే VOAల అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని స్వయం సహాయక సంఘాలపై అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.రికవరీతో పాటు ఇతర విధుల నిర్వహణలో స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బందికి అన్ని స్థాయిలలో పూర్తి సహకారం అందించాలని,విధుల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.జూన్ నెలాఖరు నాటికి జిల్లా రికవరీని 70 శాతానికి పెంచాలని, క్రెడిట్ లక్ష్యాన్ని కనీసం 30 శాతానికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జీవనోపాధి రుణాల మంజూరును పెంచడంతో పాటు జీరో రికవరీ సంఘాల సంఖ్యను సున్నాకు తీసుకురావాలని సూచించారు.జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల్లో రికవరీ పనితీరు మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెలాఖరు నాటికి గణనీయమైన పురోగతి సాధించేలా క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.మహిళల సుస్థిర జీవనోపాధుల అభివృద్ధికి స్త్రీ నిధి రుణాలను సమర్థవంతంగా వినియోగించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ, సకాలంలో రుణ చెల్లింపులు, క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి సహకారం అందించడం అవసరమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ మీ. కాళిందిని, ADRDO రవీందర్ , స్త్రీ నిధి ఆర్ ఎం ఆర్. దుర్గా ప్రసాద్ గారు, జిల్లా సమాఖ్య అధ్యకురాలు స్వప్న కార్యదర్శి శోభా, కోశాధికారి G. స్వప్న అందరూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు వివిధ శాఖల అధికారులు, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెలుగుల హారంగా వేములవాడ బైపాస్..!

**విప్ ఆది శ్రీనివాస్ చొరవతో శరవేగంగా సెంటర్ లైటింగ్ పనులు**

**పనుల పురోగతిని పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్**



**వేములవాడ, జూన్ 20 {వుదయం ప్రతినిధి } :**

వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ బైపాస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి బైపాస్ రోడ్డులో జరుగుతున్న విద్యుత్ దీపాల ఏర్పాటు పనులను మున్సిపల్ చైర్మన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి వెంట ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలు, వైరింగ్ పనుల పురోగతిని పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బైపాస్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అందుబాటులోకి రావడం వల్ల చీకటి కారణంగా జరిగే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వాహనదారులకు మెరుగైన వెలుతురు లభించడం ద్వారా ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందని పేర్కొన్నారు.పట్టణ ప్రజలతో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో బైపాస్ రోడ్డులో చేపట్టిన సెంటర్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధి దిశగా మరో ముందడుగు వేస్తూ వేములవాడ బైపాస్ త్వరలోనే వెలుగుల హారంగా మారనుంది.

## మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం

**డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యంగా సమష్టిగా కృషి చేద్దాం: జిల్లా కలెక్టర్**




**కరీంనగర్ జూన్ 20 (వుదయం మండలం):**

కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. యువతను మత్తు బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించవచ్చని పేర్కొన్న ఆమె, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఈ నెల 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు, గ్రామ సభల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామని, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
ఈ నెల 22 నుంచి విద్యార్థులతో పోస్టర్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం, విద్యాసంస్థలను సందర్శించి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 26న ర్యాలీలు, గ్రామ సభలు, డ్రగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ పోలీస్, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో ఒక్కటైన దంపతులు

**రాజీమార్గమే రాజమార్గం న్యాయమూర్తి యేగి జానకి**

**ధర్మపురి కోర్టులో విజయవం తంగా జాతీయ లోక్ అదాలత్**



**ధర్మపురి జూన్20(వుదయం ప్రతినిధి):**

ధర్మపురి కోర్టు ఆవరణలో శనివా రం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఇరుపక్షాల అంగీకారంతో మొత్తం 629 కేసు లు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయి.ఇందులో 67 క్రిమినల్ కేసులు,562 పెట్టి కేసులు ఉన్నట్లు కోర్టు వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ రాజీమార్గమే రాజమా ర్గం అని పిలుపునిచ్చారు. కక్షిదారులు పంతాలు, పట్టింపులకు పోకుండా తమ వివాదాలను పరస్పర అవగాహ నతో పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమ యంలో,ఎలాంటి ఖర్చు లేకుండా కేసు లు పరిష్కారమవుతాయని తెలిపా రు. దీనివల్ల ఇరుపక్షాల మధ్య సఖ్యత పెర గడంతో పాటు కోర్టులపై కేసుల భారం తగ్గుతుం దని ఆమె స్పష్టం చేశారు.ఈ లోక్ అదాలత్ వేదికగా ఒక ఆనందక రమైన సంఘటన చోటుచేసుకుం ది. గత కొంతకాలంగా మనస్పర్ధల కార ణంగా విడివిడిగా ఉంటున్న ఒక దంపతులకు న్యాయమూర్తి, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. దాంతో తమ తప్పులను తెలుసుకున్న ఆ దంపతులు, పాత పగలను విడ నాడి మళ్లీ కలిసి జీవిం చేందుకు అంగీకరించారు. ఈ సంద ర్భంగా న్యాయమూర్తి ఆ దంపతులను ప్రత్యేకంగా అభినందించి,సంతోషక రమైన కుటుంబ జీవితాన్ని కొనసాగిం చాలని ఆకాంక్షించారు. విడిపోయిన ఒక కుటుంబం మళ్లీ ఇక్కడ ఒక్కటవ్వడమే లోక్ అదా లత్ సాధించిన అసలైన విజయా నికి నిదర్శనమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు ప్రత్యేకచొరవ చూపారు. ఈకార్య క్రమంలో ధర్మపురి సీఐ రాంనర సింహారెడ్డి, ధర్మపురి ఎస్ఐ మహే ష్, వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్, బుగ్గారం ఇన్‌చార్జ్ ఎస్ఐ రవీంద ర్, ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మామిడాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, అప్పాల నిరంజన్, రౌతు రాజేష్,న్యాయ వాదు లు బత్తిని ఇంద్రకరణ్, కలమడుగు హరిప్రసాద్, కోర్టు సూపరింటెండెంట్ భీష్మాచారి, కక్షిదారులు పాల్గొన్నారు.

## మల్యాల మండల కేంద్రంలో పోలీస్ అధికారుల ప్రత్యేక తనిఖీలు



**మల్యాల మండలం జూన్ 20 ( వుదయం ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్, IPS మార్గదర్శకాలు మేరకు, శనివారం రోజున జగిత్యాల జిల్లా బాంబ్ డిటెక్షన్ మరియు డాగ్ స్క్వాడ్ బృందం మల్యాల మండలాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా మల్యాల పోలీసులతో కలిసి మండల పరిధిలో విస్తృతంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.మల్యాల మండల కేంద్ర పరిధిలోని మల్యాల క్రాస్ రోడ్ ప్రాంతం, కొండగట్టు బస్ స్టాండ్ పరిసరాలు, దుకాణాలు, విగ్రహాల ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయ భవనాలు మరియు ఇతర ముఖ్య ప్రదేశాలలో సోదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాంబ్ డిటెక్షన్ టీమ్‌తో పాటు గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల గుర్తింపులో నైపుణ్యం కలిగిన డాగ్ స్క్వాడ్ కుక్కను వినియోగించారు. అనుమానాస్పద ప్రదేశాలు, దుకాణాలు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా గంజాయి సరఫరా జరుగుతుందేమో అన్న అనుమానంతో ప్రత్యేక దృష్టి సారించారు.ఈ ప్రత్యేక తనిఖీల లక్ష్యం ప్రజా భద్రత, శాంతి భద్రత పరిరక్షణతో పాటు యువతలో మత్తు పదార్థాల వ్యసనం మరియు వాటి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం. ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంపొందించడం మరియు నేరాలను ముందుగానే అరికట్టడం లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు కట్టుబడి ఉంది. నేరాల నివారణ మరియు నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందస్తు చర్యలు చేపడుతోంది. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యానికి తీవ్రమైన హానికరమైనవి, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రజలు గంజాయి వంటి నిషేధిత పదార్థాలను పూర్తిగా బహిష్కరించి, వాటి వినియోగం లేదా సరఫరా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఆరోగ్యకరమైన, సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

## "నాయకుల కాళ్లు కాదు.. కాలర్ పట్టుకోండి"

**– రైతు పాండురంగ మృతిపై కేటీఆర్ ఆవేదన**

**– "కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులను చంపుతోంది" అంటూ తీవ్ర విమర్శలు**



**ఆదిలాబాద్, జూన్ 20 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్రంలో జరుగుతున్న రైతుల మరణాలు సాధారణ ఆత్మహత్యలు కావని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల ఫలితంగా జరుగుతున్న "ప్రభుత్వ హత్యలే" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పంటలు కొనుగోలు చేయకపోతే నాయకుల కాళ్లు పట్టుకోవడం కాదు, వారి కాలర్ పట్టుకుని నిలదీయాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు.ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన జొన్న రైతు పాండురంగ ఆత్మహత్యకు పాల్పడగా, శనివారం కేటీఆర్ మాజీ మంత్రి జోగి రామన్న, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జన్సన్ నాయక్ తదితరులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరపున రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పాండురంగ ఎంతో కష్టపడి సాగు చేసే ఆదర్శ రైతు అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.3,720 వస్తుందనే ఆశతో పాండురంగ దాదాపు నెల రోజుల పాటు మార్కెట్ యార్డులో జొన్నల కుప్ప వద్ద వేచిచూశారని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో అవినీతి, లంచాల డిమాండ్లు ఎదురవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ప్రాణాలు తీసుకున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు."తానే పండించిన పంట కుప్పపైనే విషం తాగి చనిపోవడం కంటే రైతు జీవితంలో పెద్ద విషాదం మరొకటి లేదు" అని భావోద్వేగం వ్యక్తం చేశారు. లక్షన్నర రూపాయల పంట రుణం మాఫీ కాకపోవడం, కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోవడం దురదృష్టకరమని అన్నారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని విమర్శించిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతుబంధు నిధుల ఆలస్యం, రైతు బీమా క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండడం, రూ.500 బోనస్ అమలు కాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతు పాండురంగ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆయన ముగ్గురు పిల్లల విద్యాభారం ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తూ, "ఇంకా రెండేళ్లు ఓపిక పట్టండి.. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని రైతు పక్షపాత ప్రభుత్వం వస్తుంది" అంటూ భరోసా ఇచ్చారు.కేటీఆర్ పర్యటనతో పొన్న గ్రామంలో రాజకీయ వేడి నెలకొనగా, ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యలపై మరోసారి చర్చకు దారి తీసింది.

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి: కలెక్టర్

**నిజామాబాద్, జూన్ 20 :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల వివరాలను పొందుపరుస్తూ ఆయా శాఖల వారీగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం అన్ని శాఖల అధికారులు, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసిల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణ తీరును పర్యవేక్షించి, తగిన దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించిందని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాకు స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, సీనియర్ ఐ.ఎ.ఎస్ డాక్టర్ యోగితారాణా త్వరలోనే జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును సమీక్షించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా శాఖల ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో, వార్డులు, మున్సిపల్ పట్టణాల వారీగా నిర్వహించిన గ్రామ సభలు, ఇతర కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ సోమవారం సాయంత్రం లోపు సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన అంశాలతో పాటు కొత్తగా వినూత్న రీతిలో ట్రాన్స్ జెండర్ల నిషేధంపై



సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించడం, మారుమూల పల్లెలకూ ఆర్టీసీ బస్సు సర్వీసుల విస్తరణ, శ్రమదానం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు విస్తృత స్థాయిలో చేరవేసేందుకు సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల సేవలను వినియోగించుకోవడం వంటి వినూత్న కార్యక్రమాలను కూడా జిల్లాలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు.

## రైతు ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం: బిఆర్ఎస్ ధ్వజం

**అలవికాని హామీలతో అధికా రంలోకి వచ్చిఇప్పుడు మొండి చేయి**

**యూరియా పంపిణీలో యాప్ ల పేరిట కొర్రీలు**

**స్మార్ట్‌ఫోన్ లేని రైతుల పరిస్థితేం టి**

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో అన్నదాతల అయోమయం**

**ధర్మపురిలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం**



**ధర్మపురి, జూన్20 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల తీవ్ర వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని బిఆర్ ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం స్థానిక ఎస్.హెచ్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల.శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డి రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులను దారుణం గా వంచించిందని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రెండు పంటలకు రైతు బంధు ఇస్తే తాము మూడు పంటలకు ఇస్తామని, ఏ పంట పం డించినా బోనస్ అందిస్తామని నమ్మ బలికి గద్దెనెక్కిన కాంగ్రెస్, ఇప్పు డేమో రైతులకు మొండిచే యి చూపిస్తోందని విమర్శించారు. గతంలో 33 రకాల పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించి,నేడు కేవలం 7 రకాల పంటలకే పరిమి తం చేయడం రైతులను మో సం చేయడం కాదా అని ప్రశ్నించారు.క్యాబినెట్ సమావేశం అనంతరం వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వర రావు చేసిన వ్యాఖ్యలు రైతుల గుండె ల్లో పిడుగులా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంత మేరకు పంట కొనుగోలు చేయ మంటే, తాము అంత వరకే కొంటా మని మంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రైతుల గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. ప్రభు త్వాల తీరుతో అసలు ఏ పంట పండిం చాలో, ఒకవేళ పండించినా కొను గోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతలు తీవ్ర అయోమయంలో కొట్టుమి ట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుప డదు. కేసీఆర్ పాలనలో సకా లంలో రైతుబంధు,యూరియా అంది రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో రైతుల కన్నీళ్లే మిగులుతున్నాయి. రాష్ట్రంలో కనీసం రైతుల కు యూ రియా బస్తాలు కూడా సరిగ్గా సరఫరా చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ధ్వజమె త్తారు.ఎకరానికి రెండు యూరియా బస్తాలు ఇస్తామని చెప్తూ ఈ నెల ఒక బస్తా, వచ్చే నెల మరో బస్తా ఇస్తామనడం హాస్యాస్పదం గా ఉందన్నారు. వీటికి కూడా యాప్ ల ద్వారానే తీసుకోవాలనే నిబంధనలు పెట్టడంపై వారు తీ వ్రంగా మండిపడ్డారు. గ్రామాల్లో చదువురాని,స్మార్ట్‌ఫోన్లు లేని సామాన్య రైతుల పరిస్థితి ఏమి టని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులకు తక్షణమే న్యాయం చేయాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, మండల కన్వీనర్ అయ్యోరి.రాజేష్, పట్టణ కన్వీ నర్ బండారి రంజిత్,వెల్గటూర్, బుగ్గా రం, ఎండపెల్లి, ధర్మారం మాజీ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్, మ హేష్, సింహా చలం జగన్, రాచూరి శ్రీధర్, గొ స్కుల జలంధర్ తో పాటు మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ మండలాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ధాన్యం మాయాజాలం.. నకిలీ ట్రక్ చీటీలతో రూ.91 లక్షల స్వాహా

**రాజన్న సిరిసిల్ల, జూలై 20 ( వుదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ ట్రక్ చీటీలను సృష్టించి ధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ సుమారు రూ.91 లక్షల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన కేసులో ఆరుగురు నిందితులను సిరిసిల్ల టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.14.16 లక్షల నగదు స్వాధీనం చేసుకోగా, రూ.46.21 లక్షలను బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాం మేనేజర్ ఉత్కం విజయ్, అతనితో పనిచేస్తున్న వేములవాడ రూరల్ అర్చన పల్లి గ్రామానికి చెందిన వాసాల గణేష్ కలిసి ఐకేపీ కేంద్రాల నుంచి ధాన్యం వచ్చినట్లు నకిలీ ట్రక్ చీటీలను రూపొందించినట్లు విచారణలో తేలిందన్నారు. రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్‌చార్జ్ గడ్డం స్వామి సహకారంతో నకిలీ పత్రాలను రూపొందించి, వాటిని సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని తెలిపారు. అలాగే డీఎంట కార్యాలయంలో మండల స్థాయి కో–ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కమ్మరి రాజశేఖర్, బద్దెనపల్లి పీఏసీఎస్ ఇన్‌చార్జ్ గాజుల నవీన్ సహకారంతో మరో లారీ ధాన్యానికి సంబంధించి నకిలీ ట్రక్ చీటీ సృష్టించి నిధులను పొందినట్లు వెల్లడించారు. వివిధ ఐకేపీ కేంద్రాల నుంచి అపారెల్ పార్క్ గోదాంకు వచ్చిన 10 లారీల ధాన్యాన్ని గోదాంలో దించకుండా ఆన్‌లైన్‌లో మాత్రం దించినట్లు నమోదు చేసి, ఆ ధాన్యాన్ని వేములవాడకు చెందిన చెపూరి మధుకర్‌కు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం సిద్దిపేటకు చెందిన కమిషన్ ఏజెంట్ ద్వారా వివిధ రైస్ మిల్లులకు విక్రయించి వచ్చిన మొత్తాన్ని పరస్పరం పంచుకున్నట్లు విచారణలో తేలిందన్నారు.జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్. నరసింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టిందన్నారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితులు ఉత్కం విజయ్, కమ్మరి రాజశేఖర్, చెపూరి మధుకర్, వాసాల గణేష్, గాజుల నవీన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.



## ప్రత్యేక విస్తృత పునర్విమర్శ - 2026 ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, జూన్ 20 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక విస్తృత పునర్విమర్శ 2026 కార్యక్రమంపై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించి, ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక విస్తృత పునర్విమర్శ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**నెరెళ్ల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**
**నేరెళ్ల ప్రభుత్వ బడిలో ఉపసర్పంచ్ కుమారుడి అడ్మిషన్**



ధర్మపురి,జూన్ 20(వుదయం ప్రతినిధి): మండలంలోని ఎంపీపీఎస్ నెరెళ్ల పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశా ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చిన గ్రామ ప్రముఖులు విద్యార్థు ల అడ్మిషన్ల ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్నారు. గ్రామ ఉపసర్పంచ్ తన కుమారుడిని ఇదే పాఠశాల లో చేర్పించడం విశేషం. ఈ కార్య క్రమానికి గ్రామ సర్పంచ్ కాసరాపు బాలాగౌడ్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, అవసరమైన అన్ని రకాల విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమురయ్య, హెడ్‌మాస్టర్ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం : ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

**యూరియా బుకింగ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలి**
**బోనస్ పొందాలంటే ప్రభుత్వం గుర్తించిన ఏడు వరి రకాలనే సాగు చేయాలి**
**జిల్లాలో యూరియా కొరతకు తావులేదు**
**యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లు, వ్యవసాయ అధికారులు, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, జూన్–20 (వుదయం ప్రతినిధి) యూరియా సరఫరాలో యాప్ ఆధారిత విధానాన్ని అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి తో కలిసి యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.

గత రబీ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్‌ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్–44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులు, డీలర్లను ఆదేశించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత ఖరీఫ్ సీజన్‌లో అధికారులు, డీలర్లు, రైతుల సహకారంతో జిల్లాలో యూరియా సమస్య తలెత్తలేదని, అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో 26 వేల మెట్రిక్ టన్నుల అవసరం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉండగా, వారం రోజుల్లో మరో 4 వేల మెట్రిక్ టన్నులు రైల్వే ద్వారా చేరనున్నాయని, అదనంగా ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి మరో 2 వేల మెట్రిక్ టన్నుల సరఫరా అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యూరియా కొరతకు అవకాశం లేదని, అంతర్గత సరఫరా వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారానే యూరియా విక్రయాలు జరగాలని, మండలాల వారీగా అవసరమైన నిల్వలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిరోజూ బుకింగ్‌లను పర్యవేక్షించాలని తెలిపారు. రైతులకు అవసరానికి మించి యూరియా అందకుండా, ఎవరూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాప్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తిన వెంటనే 8 నుంచి 10 గంటల్లో పరిష్కరించాలని, జిల్లాలో ఆందోళనతో అధిక కొనుగోళ్లు జరగకుండా అధికారులు, డీలర్లు రైతులతో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. గత సీజన్‌లో అక్రమాలకు పాల్పడిన కొన్ని దుకాణాలపై చర్యలు తీసుకున్నామని, ఈసారి ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా కేవలం యాప్, ఈ–పాస్ విధానంలోనే యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



పెద్దపల్లి, జూన్ 20 (పెద్దపల్లి వుదయం కరస్పాండెంట్):మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్ శామీర్‌పేటలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో డాక్టర్ యాకయ్య కుమార్తె డాక్టర్ శ్రావ్య, డాక్టర్ లక్ష్మీనారాయణల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు. అనంతరం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కేవెన్ ఫంక్షన్ హాల్‌లో సిద్ధిపల్లి గ్రామానికి చెందిన ఎలువాక మల్లయ్య––లక్ష్మీ దంపతుల కుమార్తె ప్రియాంక, రఘు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్‌లో బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి పటేల్––కావ్య పటేల్‌ల వివాహ వేడుకలో పుట్ట మధుకర్, శైలజ దంపతులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని రహదారిపై రాస్తారోకో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన నాయకులు



కరీంనగర్ జూన్ 20 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో కల్వర్టు నిర్మాణం పూర్తిచేయాలని దాదాపు మూడు గంటలపాటు తెలంగాణ రక్షణ సేన నాయకులు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచాయి. పోలీసులు వచ్చి రాస్తారోకో విరమించాలని కోరిన ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు ధర్నా విరమించేది లేదని చెప్పడంతో స్థాన స్థానిక ఎమ్మెల్యే ఫోన్ చేసి గుంజపడుగు హరిప్రసాద్ తో మాట్లాడి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ మానకొండూరు నుండి అన్నారం, లలితాపూర్, పోచంపల్లి మార్గాల్లో ఉన్న కల్వర్టులు అధ్వానంగా మారి ఘోర ప్రమాదాలకు నిలయాలుగా మారినాయి ముఖ్యంగా అన్నారం కల్వర్టు వద్ద కార్లు, లారీలు, బస్సులు, బైకులు ప్రమాదానికి గురికాని రోజంటూ లేదని. గతంలో డిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కవ్వంపల్లి సత్యనారాయణ ఇదే విషయంలో అనేక ఆందోళన చేసి ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి రాగానే రోడ్లన్నీ బాగు చేస్తామని మాటలు చెప్పి ఇప్పుడు మాత్రం ప్రజలను గాలికి వదిలేశారని వారు అన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఈ రోడ్లను ఎందుకు బాగు చేయలేదో చెప్పలని వారు అన్నారు. రెండేళ్లు గడుస్తున్నా ఎందుకు రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులతో మండల నాయకులు ఏమైనా లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని గుర్తుచేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం మానకొండూరు మండలంలోని రోడ్లను వెంటనే బాగు చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి విగ్రహానికి పాలాభిషేకం



మంథని, జూన్ 20:
మంథని పట్టణంలోని బొక్కల వాగు బ్రిడ్జి వద్ద ఉన్న కీర్తిశేషులు, మాజీ కార్మిక శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి విగ్రహానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పల పోచమల్లు, మంథని డివిజన్ అధ్యక్షుడు ఎడ్ల కిష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొని గడ్డం వెంకటస్వామి సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా అప్పల పోచమల్లు, ఎడ్ల కిష్టయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రతి నెల 20వ తేదీన గడ్డం వెంకటస్వామి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిస్తూ ఆయన సేవలను ప్రజలకు గుర్తు చేస్తున్నామని తెలిపారు.

# మా నాన్న బంగారం...

**నేడు ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం...**




జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి ) జూన్ మూడవ ఆదివారం జరుపుకునే ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం ఓ నాన్నా నీ మనసే వెన్న.. అమృతం కన్నా అది ఎంతో మిన్న అంటూ నాన్న మీదున్న ప్రేమను ఎన్ని పాటలుగా మలిచినా అన్నీ ఇచ్చే వాడిని దేవుడు అనరు.. నాన్న అంటారు ఆ ప్రేమానురాగాలకు గుర్తుగా మొదలైనదే ఈ ఫాదర్స్ డే కాని నేడు నాన్న లపై జీవిత చరమాంఖంలో పిల్లల వేధింపులు ఆగడం లేదు ఉమ్మడి జిల్లాల్లో కరీంనగర్ జగిత్యాల పెద్దపల్లి సిరిసిల్ల జిల్లాల్లో కొందరు నాన్న లు ఆత్మహత్యలు చేసుకున్న ఇంట్లోంచి వెళ్ళ గొట్టిన ఉదంతాలున్నాయి ఓ వృద్ధ తండ్రిని ధర్మపురి పుణ్య క్షేత్రానికి వెళ్లుదామని తీసుకో చ్చి జగిత్యాల బస్ స్టాండ్ లో విడిచి వెళ్ళగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రెండు రోజులు తన ఇంటిలో ఆశ్రయమిచ్చి మూడో రోజు ఆ వృద్ధుడి ఇంటికి తీసుకెళ్లి కొడుకు కోడలుకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించారు చివరకు ప్రభుత్వ ఉద్యోగులయినా కొందరు తమ తండ్రులను పోషించడం లేక సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయిస్తున్నారు ఆయన ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన చట్టం మేరకు కలెక్టర్లకు ఫిర్యాదు చేయిస్తున్నారు

# తెలంగాణ వ్యవసాయాభివృద్ధికి జగిత్యాల జిల్లా ఆదర్శం...

**డిజిటల్ సేవలు...పారదర్శక పాలన.. రైతు సంక్షేమమే లక్ష్యం...**
**రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలకు చేరువలో జగిత్యాల జిల్లా...**
**మొబైల్ యాప్ లో యూరియా బుక్ చేసుకోవడంలో జిల్లా రైతుల ఆసక్తి...**



జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతు సంక్షేమం అభివృద్ధి కోసం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది రైతు భరోసా రైతు బీమా ఉచిత విద్యుత్ సాగునీటి ప్రాజెక్టులు వ్యవసాయ యాంత్రీకరణ వంటి కార్యక్రమాలతో పాటు ఇటీవల వ్యవసాయ సేవలను డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తోంది ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే వ్యవసాయాభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోంది తెలంగాణ లోని వ్యవసాయ జిల్లాల్లో జగిత్యాల ఒకటి గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో విస్తరించిన ఈ జిల్లా ప్రధానంగా వరి మొక్కజొన్న పత్తి సోయాబీన్ పసుపు మామిడి కంది వంటి పంటల సాగుకు ప్రసిద్ధి చెందింది జిల్లాలోని రైతులు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోంది వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో గత రబీ లో యూరియా కోసం రైతుల అవస్థలు గుర్తించి రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా కలెక్టర్ ఆదేశం సారం కీళ్ల వ్యాసాయ షాక్ ద్వారా యూరియా సరఫరాని క్రమ బద్ధికరించడానికి డీలర్ ల వద్దనే ఒక యాప్ ఉపయోగించి యూరియా సరఫరా చేయడం జరిగినది తర్వాత తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్ నుంచే యూరియా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది రైతులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పూర్తి అవగాహనా కల్పించారు గతంలో ఎరువుల కోసం రైతులు విక్రయ కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది కొన్నిసార్లు ఎరువుల కొరత ఉందనే అపోహలతో పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడేది దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఇప్పుడు యూరియా బుకింగ్ యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకునే అవకాశం ఉండటంతో రైతులకు ఎంతో సౌలభ్యం కలిగింది జిల్లాలో ఇప్పటి వరకు 18,958 మంది రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను వినియోగించారు వీరు మొత్తం 58,241 యూరియా బస్తాలను బుక్ చేసుకున్నారు అందులో 41,315 యూరియా బస్తాలను విజయవంతంగా కొనుగోలు చేశారు ఈ గణాంకాలు యాప్‌పై రైతులకు ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయియాప్ ద్వారా బుకింగ్ చేసిన రైతులకు కేటాయించిన విక్రయ కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారు దీంతో రైతులు అనవసరంగా తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రత్యేక విధానం పూర్తిగా పారదర్శకంగా ఉండటం విశేషం రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తోంది వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పిస్తూ యాప్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు డిజిటల్ సేవలపై రైతుల్లో చైతన్యం పెంచుతున్నారు జిల్లాలో ప్రస్తుతం 90,898 యూరియా బస్తాల నిల్వలు అందుబాటులో ఉన్నాయి రైతుల అవసరాలకు అనుగుణంగా నిరంతర సరఫరా కొనసాగుతోంది ఎరువుల కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేదని రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు ముఖ్యంగా వరి సాగు ఎక్కువగా ఉండే జగిత్యాల జిల్లాలో యూరియా అవసరం అధికంగా ఉంటుంది ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందివ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం వల్ల రైతులకు సమయం ఆదా కావడంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతున్నాయి మొబైల్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు నేరుగా రైతుల చేతుల్లోకి చేరుతున్నాయి ఇదే డిజిటల్ తెలంగాణ లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది జగిత్యాల జిల్లా రైతులు కూడా ఈ మార్పును స్వాగతిస్తున్నారు మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా యూరియా బుక్ చేసుకోవడం ఎప్పుడు ఎక్కడ యూరియా లభిస్తుందో తెలుసుకోవడం విక్రయ కేంద్రాల్లో రద్దీ తగ్గడం వంటి ప్రయోజనాలు పొందుతున్నారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా వ్యవసాయ వ్యవస్థను ఆధునీకరించే దిశగా అడుగులు వేస్తోంది రైతుల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రత్యేక సేవలను అందిస్తోందిరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ వ్యవసాయ విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తున్నాయి రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయి వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి జిల్లాలోని రైతులు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగిందని యాప్ ద్వారా ఎరువులు పొందడం సులభమైందని చెబుతున్నారు వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి జగిత్యాల జిల్లా ఒక విజయవంతమైన ఆదర్శంగా నిలుస్తోంది

# వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బచ్చు వంశీకృష్ణ బాధ్యతలు స్వీకారం

**– సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామని హామీ.**




వేములవాడ, జూలై 20 టవుదయం ప్రతినిధిఊ : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలోని వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణను నియమించారు. పట్టణంలోని మున్నూరు కాపు భవనంలో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో బచ్చు వంశీకృష్ణను లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ లయన్స్ అనంతుల శివప్రసాద్ ప్రకటించారు. వంశీకృష్ణ తో పాటునూతనతో పాటు ప్రధాన కార్యదర్శిగా కొమ్మ నటరాజ్, కోశాధికారిగా డాక్టర్ వినయ్ లను నియమించినట్లు ఆయన ప్రకటించారు. వీరితోపాటు 14 మంది డైరెక్టర్లను సైతం నియమిస్తూ ప్రకటన జారీ చేశారు. అనంతరం నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలను విరివిగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. క్లబ్బు సభ్యత్వం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ చీకటి సంతోష్ కుమార్, తీగల వెంకటేశ్వరరావు,రాపెల్లి శ్రీధర్, మారం కుమార్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, నగుబోతు రవీందర్, రాజేందర్, మోటూరి శ్రీనివాస్, జమీల్ అహ్మద్ లతోపాటు సీనియర్ జర్నలిస్టులు, న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వార్షిక విద్యా ప్రణాళికపై ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్



మంథని, జూన్ 20: (వుదయం ప్రతినిధి )మంథని మండల వార్షిక విద్యా ప్రణాళికపై మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నివేదికల నిర్వహణతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో మంథని మండలానికి మరింత మంచి స్థానం తీసుకురావాలని కోరారు. పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండికేటర్ల మదింపులో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఇదే ఉత్సాహంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ బాయ్స్, జీహెచ్ఎస్, ఆరెంద పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, జె. సురేష్ కుమార్, ఈదులపల్లి నరసింహారావులు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్‌లోని అన్ని సామర్థ్యాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేసి స్కూల్ కాంప్లెక్స్ ర్యాంకింగ్‌ను పెంచాలని కోరారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు సుమలత కూడా గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం మల్లెపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎగ్గడి సురేష్ గత విద్యా సంవత్సరంలో పాఠశాల హాజరును 90 శాతానికి పెంచినందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అందజేసిన ప్రశంసాపత్రాన్ని ఎంఈవో, స్కూల్ కాంప్లెక్స్ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అరుదైన గుర్తింపు పొందిన ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మల్లయ్య, సుప్రజ, రాధిక, స్వప్నతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ళి8:14 జూఎ, 20/6/2026ళి ం91 99121 33919: జుఅ

# చక్కని ఆరోగ్యం

# ఈ సమస్యలు ఉన్న వారికి మామిడిపండు చాలా డేంజర్!



వేసవిలో అందరికీ గుర్తొచ్చేది మామిడి పండు. వయసుతో సంబంధం లేకుండా అందరూ మామిడి పండ్లను ఇష్టపడతారు. పండిన మామిడి పండ్లను ముక్కలుగా కోసుకుని తినడం ఒక అద్భుతమైన అనుభూతి. అయితే, మామిడి పండ్లు తిన్న తర్వాత మొటిమలు రావడం, బరువు పెరగడం, రక్తంలో చక్కెర పెరగడం, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయనే ఆందోళన చాలా మందిలో ఉంది. అయితే, కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్న వారు వీటిని తినకూడదు. ఎందుకంటే, తిన్న దగ్గర నుంచి కొత్త సమస్యలు స్టార్ట్ అవుతాయి. కాగా.. అసలు మామిడికి ఎవరు దూరంగా ఉండాలో నిపుణులు



స్పష్టత ఇస్తున్నారు.

మామిడి పండులో పలు రకాల పోషకాలు ఉన్నాయి. విటమిన్ A, విటమిన్ C, విటమిన్ E పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాకుండా, ఇందులో విటమిన్ B6, ఫోలేట్, కెరోటినాయిడ్లు కూడా ఉంటాయి. ఇవి శరీర కణాల అభివృద్ధికి, కంటి చూపు మెరుగుపడటానికి సహాయపడతాయి. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారు మామిడి పండ్లను ఎంత తక్కువ తీసుకుంటే అంత మంచిది. వీటిని తినడం వల్ల కడుపులో అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మామిడి పండ్లు సహజంగానే తియ్యగా ఉంటాయి.ఎందుకంటే దీనిలో షుగర్ కంటెంట్ ఎక్కువ ఉంటుంది. అలాగే, దీనిలో క్యాలరీలు కూడా ఉంటాయి. వీటిని అదే పనిగా తింటే బరువు అమాంతం పెరుగుతారు. డయాబెటిస్ ఉన్న వారు మామిడి పండ్లను తినకపోవడమే మంచిది లేదంటే షుగర్ లెవెల్స్ పెరిగిపోతాయి. అలాగే, మధుమేహంతో ఇబ్బంది పడేవారు కూడా వీటికి ఎంత దూరం ఉంటే అంత మంచిది. ముందుగా మామిడి పండును తినే ముందు 2–3 గంటలు నీటిలో నానబెట్టడం మంచిది. ఇలా చేస్తే పండులోని వేడి తగ్గుతుంది. ఫైటిక్ యాసిడ్ తగ్గుతుంది. మొటిమలు, కడుపు నొప్పి సమస్యలు తగ్గుతాయి. మామిడి పండును భోజనంతో కలిపి తినడం మంచిది కాదు. ఇలా చేస్తే జీర్ణక్రియ సరిగ్గా జరగదు. గ్యాస్, ఉబ్బరం, మొటిమలు రావచ్చు. భోజనం చేసిన 2–3 గంటల తర్వాత లేదా భోజనం ముందు ఒక గంటకు తినడం మంచిది. మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లను మితంగా తీసుకోవడం, సరైన సమయంలో తినడం చాలా ముఖ్యం. ఆహారం తీసుకున్న 1–2 గంటల తర్వాత తినడం మంచిది. ముఖ్యంగా మధ్యాహ్న భోజనానికి, సాయంత్రం స్నాక్స్‌కి మధ్యలో తీసుకోవడం మంచిది. మామిడి జ్యూస్ కంటే పండును నేరుగా తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే జ్యూస్‌లో పీచుపదార్థం తగ్గిపోతుంది.

# ఉసిరి జ్యూస్ - గోధుమ గడ్డి రసం..

## రెండింట్లో లివర్ ఆరోగ్యానికి ఏది బెస్ట్..!?

లివర్ సమస్యలు ప్రస్తుత కాలంలో పెరిగిపోతున్నాయి. మారుతున్న ఆహారపు అలవాట్లతో ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అధిక కార్బోహైడ్రేట్లు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి వంటివి లివర్



ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. లివర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారాల్లో ఉసిరిరసం, గోధుమ గడ్డి రసం రెండూ శక్తివంతమైన పానీయాలు అని చెప్పవచ్చు. వీటి పోషక విలువలు, ప్రయోజనాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంలో ఈ రెండిట్లో ఏది బెస్ట్ అనే సందేహాలను నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. శరీరం ఆరోగ్యకరంగా ఉండాలంటే లివర్ కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పేరుకునే మలినాలను తొలిగించుకొనే పానీయాలు ఎంతో అవసరం. అలాంటి వాటిలో ఉసిరి మేలు చేస్తోంది. టానిన్స్ వంటి ప్రత్యేక సమ్మేళనాలు లివర్‌లో హానికర పదార్థాలు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో ఉసిరి రసం తోడ్పాటు అందిస్తుంది. ఉసిరి ఎక్స్‌ట్రాక్ట్ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇక గోధుమ గడ్డి రసాన్ని గ్రీన్ బ్లడ్ గా చెబుతారు. ఇందులో సుమారు 70 శాతం క్లోరోఫిల్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని ఆల్కలైన్ స్థితిలో ఉంచడంలో సహాయపడుతుంది. వీటి ద్వారా లివర్ ఎంజైమ్‌ల స్థాయిలను సమతుల్యం చేయవచ్చని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, ఉసిరి రసం వల్ల లిపిడ్ నియంత్రణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి లివర్ కణాల నష్టాన్ని తగ్గిస్తుంది. బెంగాల్ లో కొత్త చరిత్ర జీవన శైలి.. ఒత్తిడి అధిగమించటం అవసరం. కాగా, గోధుమ గడ్డి రసం కణ స్థాయిలో డిటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. క్లోరోఫిల్ అధికంగా ఉండటం వల్ల శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహకరిస్తుంది. అలాగే లివర్ ఎంజైమ్‌లను నియంత్రించి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ ను పెంచి ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. దీనిలోని బయో ఫ్లేవనాయిడ్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉసిరి రసం ఫ్యాటీ లివర్ నియంత్రణ.. లివర్‌లో కొవ్వు తగ్గించడంలో ఇది కొంత మెరుగైన ఫలితాలు ఇస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో 15 మి.లీ ఉసిరి రసం, 15 మి.లీ గోధుమ గడ్డి రసం కలిపి గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. అదే సమయంలో సమతుల్యత పాటిస్తూ ఆహారం.. జీవన శైలి.. వ్యాయామం.. ఒత్తిడి తగ్గించుకోవటం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల్లో అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# రోజుకో గ్లాస్ తాగితే చాలు..

ఈ మధ్యకాలంలో చాలామందికి బరువు తగ్గడం ఓ పెద్ద సవాల్‌గా మారింది. మరి దానికోసం ఓ ఇంటి చిట్కాను ముందుకు తెచ్చేశాం. నిమ్మ, తేనె, వేయించిన



జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తయారుచేసే ఈ వాటర్ జీవక్రియను వేగవంతం చేసి కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా అధిక బరువు సమస్య చాలామందిని వేధిస్తోంది. దాదాపు 90 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. ఈ సమస్యను వంటింటి చిట్కాలతో ఈజీగా పరిష్కరించవచ్చు. నిమ్మ, తేనె, వేయించిన జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తయారుచేసే ఈ వాటర్ బరువు తగ్గడానికి అద్భుతంగా సహాయపడుతుంది. ఈ వాటర్ తయారీకి మూడు ముఖ్యమైన పదార్థాలు అవసరం: నిమ్మకాయలు, స్వచ్ఛమైన తేనె, వేయించి పొడి చేసిన జీలకర్ర. వీటితో పాటు 150 మిల్లీలీటర్ల గోరువెచ్చని నీళ్లు కావాలి. నిమ్మరసం బరువు తగ్గడానికి చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే డయాస్పిన్, హెస్పెరిడిన్, సిట్రిక్ యాసిడ్ లాంటి అనేక రకాల పదార్థాలు జీవక్రియను(మెటబాలిజం) వేగవంతం చేసి శరీరంలోని కొవ్వును కరిగించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడతాయి. దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు, పైగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. స్వచ్ఛమైన తేనె బరువు తగ్గడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. అయితే, చక్కెర వ్యాధిగ్రస్తులు తేనెను అధికంగా వాడటం మంచిది కాదు కాబట్టి, వారు వైద్యుల సలహా తీసుకోవడం లేదా దీనిని మినహాయించడం మంచిది. జీలకర్ర మన వంటింట్లో సంవత్సరం పొడవునా లభించే ఒక దివ్యమైన ఆహార ఔషధం. దీన్ని కొద్దిగా వేయించి పొడి చేసుకుంటే సరిపోతుంది. జీలకర్ర కూడా బరువు తగ్గడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి తీసుకోవాలి?

గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని



ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కు వగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నా రు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయిం చిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు.దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది. డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.

# సమ్మర్ స్పెషల్ లస్సీ..

ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దాంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండల కారణంగా చాలామంది ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చేశారు. ఫ్రైలు, నాన్ వెజ్ ఐటెమ్స్ ను పక్కనపెట్టేస్తున్నారు. సూప్‌లు, జ్యూస్ లు తయారు చేసుకుని వాటిని లాగించేస్తున్నారు. అయితే లస్సీ అనగానే అందరికీ నోరూరుతుంది. లస్సీ ఎక్కువగా బయటే దొరుకుతుంది. కానీ లస్సీని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. రోడ్ సైడ్ ఉన్న టేస్ట్ కు ఏమాత్రం తగ్గకుండా లస్సీ టేస్టు ఉంటుంది. మరి తక్కువ పదార్థాలతో సూపర్ టేస్టీగా ఉండే లస్సీని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇక్కడ చూద్దాం.. లస్సీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. పెరుగు ఒక కప్పు, చల్లటి నీరు లేదా పాలు అర కప్పు, చక్కెర రెండు టేబుల్ స్పూన్ లు, యాలకుల పొడి చిటికెడు, ఐస్ క్యూబ్స్ ఐదు లేదా ఆరు, డ్రై ఫ్రూట్స్ కొద్దిగా తీసుకోవాలి. ఇప్పుడు సూపర్ టేస్టీ లస్సీ తయారీ విధానం చూస్తే.. ముందుగా పెరుగును తీసుకుని దాన్ని బ్లెండర్ లో వేసి స్మూత్ గా చేసుకోవాలి. ఆ తర్వాత అందులో చక్కెర, యాలకుల పొడి వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో నీళ్లు లేదా పాలు తగినన్ని పోసి మళ్లీ బ్లెండింగ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇప్పుడు అదే మిశ్రమంలో ఐదు లేదా ఆరు ఐస్ క్యూబ్స్ వేయాలి. బాగా కలపాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని గ్లాసులో పోసి డ్రైఫ్రూట్స్ తో మొత్తం గార్నిష్ చేసుకోవాలి. అంతే సూపర్ టేస్టీ లస్సీ రెడీ అయినట్టే.. ఇప్పుడు చల్లగా లస్సీని సర్వ్ చేసుకోవడమే.. వేసవిలో లస్సీ సూపర్ టేస్టీగా ఉంటుంది. అంతేకాక చాలా ఆరోగ్యం కూడా.. మీరూ ఓసారి ట్రై చేయండి..



# చక్కెర మానేస్తే జరిగే అద్భుతాలు

చక్కర ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదమేనని వైద్య నిపుణులు పదేపదే చెబుతుంటారు. అయితే ఒక్క పది రోజులు షుగర్ తీసుకోవడం మానేస్తే శరీరంలో జరిగే అద్భుతాను చూసి మారే ఆశ్చర్యపోతారు. చక్కెర అనేక వ్యాధులకు కారణమవుతుంది. శరీరానికి అవసరమైన దాని కంటే ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరానికి నష్టం జరుగుతుంది. అందుకే చాలా మంది చక్కెరను వదులుకోవాలని సలహా ఇస్తారు. వరుసగా పది రోజులు ఆహారం నుండి చక్కెరను తొలగిస్తే శరీరంలో అనేక మార్పులను రు గమనించవచ్చు. చక్కెర తినడం వల్ల మెదడులో డోపమైన్ విడుదల అవుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మొదట్లో ఉత్సాహంగా అనిపించవచ్చు. కానీ చక్కెర లేని ఆహారాన్ని తినడం అలవాటు చేసు కున్న తర్వాత, శరీరంపై అనేక సానుకూల ప్రభావాలను చూడటం ప్రారంభిస్తారు. చక్కెరను వదులుకుంటే, మరింత తాజాగా ఉంటారు. చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల ఉబ్బరం తగ్గుతుంది. రోజంతా ఉత్సా హంగా అనిపిస్తుంది. దీనితో పాటు ఒకటి నుండి రెండు కిలోల బరువు తగ్గుతుంది. చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అందుకే చక్కెరను మానేయాలని వైద్య నిపుణులు పదేపదే సూచిస్తుంటారు.



# ఖాళీ కడుపుతో ఓ కప్పు కరివేపాకు టీ తీసుకోండి చాలు..!!

కరివేపాకు వంటకాల్లో ఒక అనివార్యం. రుచితో పాటు, ఈ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం కూడా. యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, విటమిన్ సీ, ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉండే కరివేపాకు, శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడుతుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడుతున్న వారు కరివేపాకును గోరువెచ్చని నీటిలో మరిగించి తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. అంతేకాకుండా, కరివేపాకు సారం జీర్ణాశయంలోని ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరిచి, మొత్తం జీర్ణశక్తిని పెంపొందించడానికి ఉపకరిస్తుంది. దీనికి ఉండే యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా సానుకూల ప్రభావం చూపుతాయి. కరివేపాకు రుచి, సువాసనలకే పరిమితం కాదు. దీనిలోని యాంటీ–ఒబేసిటీ, మెటబాలిక్ బూస్టర్ లక్షణాలు బరువు తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. మరిన్ని కనుగొనండి చక్కెర టీ పోషకాహార ప్రణాళిక ఆయుర్వేద ఉత్పత్తులు యాంటీ ఒబేసిటీ టీ బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న



వారికి ఇది ఒక అద్భుతమైన సహజ పరిష్కారం. ఈ ఆకులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరంలోని కొవ్వును సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు. కరివేపాకులో ఉండే కర్బజోల్ ఆల్కలాయిడ్ జీర్ణవ్యవస్థ పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇది కొవ్వు ఆమ్లాలను విడగొట్టి, శరీరంలో కొవ్వు నిల్వను నిరోధిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ శరీరంలోని వ్యర్థాలను సమర్థవంతంగా బయటకు పంపడానికి సహాయపడుతుంది. తద్వారా బరువు తగ్గడానికి నేరుగా దోహదపడుతుంది. ఈ ఆకుల్లోని డైటరీ ఫైబర్, విటమిన్–బి శరీర మెటబాలిక్ రేటును పెంచుతాయి. ఎక్కువ కేలరీలు బర్న్ అయ్యి, శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. కరివేపాకులోని ఆల్కలాయిడ్లు శరీర జీవక్రియలను మెరుగుపరుస్తాయి. ఇది కొవ్వు నిల్వను నిరోధించి, శరీర ఆకృతిని మెరుగుపరుస్తుంది. కరివేపాకు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది స్థూలకాయం, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కరివే



పాకులోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విష పదార్థాలను సమర్థవంతంగా తొలగిస్తాయి. టాక్సిన్స్ తొలగింపు బరువు తగ్గడానికి ఒక సులువైన మార్గం. ఎందుకంటే అవి శరీరంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతాయి. ఇది ఫ్యాటీ లివర్, అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బరువు తగ్గడానికి కరివేపాకును వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. నీటిలో కొన్ని ఆకులను మరిగించి కరివేపాకు టీగా తాగవచ్చు, లేదా ఉదయం పరగడుపున కొన్ని పచ్చి ఆకులను నమలడం మంచిది. వంటకాల్లో కరివేపాకును చేర్చడం వల్ల రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది అతిగా తినడాన్ని నియంత్రించి, కేలరీల తీసుకోవడం తగ్గిస్తుంది. సహజంగా బరువు తగ్గడానికి కరివేపాకు ఒక అద్భుతమైన మార్గం. సరైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామంతో కలిపి వాడినప్పుడు ఉత్తమ ఫలితాలు లభిస్తాయి. దీనిని మితంగా వాడాలి.

## దేశ విదేశీ మారకపు నిల్వలు తగ్గాయ్



మన విదేశీ మారకపు నిల్వలు జూన్ 12తో ముగిసిన వారంలో 9.985 బిలియన్ డాలర్లు తగ్గి 671.625 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్‌బీఐ తెలిపింది. విదేశీ మారకపు నిల్వల్లో కీలకమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 846 మిలియన్ డాలర్లు పెరిగి 544.290 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వల విలువ 10.754 బిలియన్ డాలర్లు తగ్గి 103.821 బిలియన్ డాలర్లుగా నమోదైంది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 66 మిలియన్ డాలర్లు తగ్గి 18.699 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద భారత నిల్వల స్థితి 11 మిలియన్ డాలర్లు తగ్గి 4.815 బిలియన్ డాలర్లుగా నమోదైంది.




# దేశంలో అతిపెద్ద ఐపీఓ.. జియో!



దేశ ఇంజినీరింగ్ నిపుణులు భారత్‌కు ప్రత్యేకమైన ఏఐ (కృత్రిమ మేధ)ని నిర్మించాలని ముకేశ్ అంబానీ సూచించారు. 'ఎక్కడో నిర్మించిన ఏఐకి వినియోగదారుగా భారత్ ఉండకూడదు. ఏఐలో అంతర్జాతీయ దిగ్గజంగా భారత్ ఎదగాలి' అని అన్నారు. గతేడాది ప్రారంభించిన రిలయన్స్ ఇంటెలిజెన్స్.. లాభదాయక ఏఐ మౌలికవసతులు, ప్లాట్‌ఫాం, సర్వీసెస్‌లను వినియోగదార్లు, కంపెనీలు, ప్రభుత్వాలకు భారీ స్థాయిలో అందించే లక్ష్యంతో ఉందని వివరించారు. అందుకే గూగుల్, మెటా, ఎన్‌విడియాలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నామని తెలిపారు. 'ప్రతి ఒక్కరికీ, ప్రతి చోటా బ్రాడ్‌బ్యాండ్ అందిస్తామని పదేళ్ల కిందట ఇచ్చిన హామీని జియో నెరవేర్చింది. ఇపుడు ప్రతి ఒక్కరికీ, ప్రతిచోటా ఏఐ అందిస్తామని రిలయన్స్ ఇంటెలిజెన్స్ వాగ్దానం చేస్తోంద'న్నారు. ప్రపంచం అందిపుచ్చుకునే వినూత్నతను మన యువ ఇంజినీర్లు వాళ్లు సృష్టించేందుకు సహకరిస్తామని చెప్పారు. 'ప్రతి భారతీయ భాషలో శక్తిమంత, విశ్వసనీయ, అందుబాటు ధరలో లభించే ఏఐ నిర్మించాలి. రైతులు, విద్యార్థులు, డాక్టర్లు, పచారీ కొట్టు యజమానులు, కార్మికులు, కుటుంబాలకు ఏఐ సాధికారతనివ్వాలి. మన సవాళ్లకు పరిష్కారం మనమే కనుగొనాల'ని పేర్కొన్నారు.

# ఇన్‌యాక్టివ్ వాలెట్‌లకే 'ఛార్జీలు'.. ఫోన్‌పే అప్‌డేట్




వాలెట్ ఇన్‌యాక్టివ్ ఛార్జీలపై యూజర్ల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఫోన్‌పే స్పందించింది. ప్రీపెయిడ్ వాలెట్‌ల (Phonepe wallet)కే ఈ ఛార్జీలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. లింకు అయిన బ్యాంక్ ఖాతా, యూపీఐ ట్రాన్సక్షన్‌లపై ఎలాంటి ప్రభావం చూపబోదని స్పష్టం చేసింది. రెగ్యులర్ లావాదేవీలు కొనసాగించొచ్చని సూచించింది. ఏడాది పాటు ఎలాంటి డిజిటల్ చెల్లింపులు చేయని ఫోన్‌పే వాలెట్‌లపై ఛార్జీలు వసూలు చేస్తామని యూజర్లకు ఫోన్‌పే సందేశాలు పంపిస్తోంది. వీటిని ఇన్‌యాక్టివ్ వాలెట్‌గా పరిగణించి నిర్వహణ ఛార్జీల పేరిట 3 నెలలకు రూ.100 చొప్పున వసూలు చేస్తామని అందులో పేర్కొంది. అయితే, వాలెట్‌లో సరిపడనంత బ్యాలన్స్ లేకుంటే ఛార్జీలను బ్యాంకు ఖాతా నుంచి వసూలు చేస్తుందా? యూపీఐ లావాదేవీల్లో కట్ చేస్తుందా? అని యూజర్ల నుంచి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలోనే ఫోన్‌పే స్పందించింది. యూజర్లందరికీ ఇన్‌యాక్టివ్ అలర్ట్‌లు వస్తున్నా.. కేవలం ప్రీపెయిడ్ వాలెట్‌లకే ఇది వర్తిస్తుందని పేర్కొంది. బ్యాంకు ఖాతా, యూపీఐ లావాదేవీలు, క్యాష్‌బ్యాక్ రివార్డులపై ఎలాంటి ప్రభావం చూపబోదని పేర్కొంది. అదేవిధంగా కూడా ఆ ప్రభావం ఉండబోదని పేర్కొంది. వాలెట్‌లో సరిపడనంత బ్యాలెన్స్ లేకపోయిన నెగటీవ్ ఛార్జీలు ఉండబోవని పేర్కొంది. వాలెట్ ఇన్‌యాక్టివ్ కోసం పూర్తిగా కేవైసీని అప్‌డేట్ చేయాల్సిన అవసరం లేదని.. ఓటీపీ వెరిఫికేషన్, వాలెట్ ట్రాన్సక్షన్ చేస్తే సరిపోతుందని పేర్కొంది. ఇన్‌యాక్టివ్ ఛార్జీలను వాలెట్ కార్యకలాపాలకు వినియోగిస్తామని ఫోన్‌పే స్పష్టం చేసింది.

# 16 రకాల ఔషధాలను నిషేధించిన కేంద్రం



ప్రజారోగ్యం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యాంటి బయాటిక్స్, టాపికల్, కాస్మటిక్స్‌కు సంబంధించిన 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలను నిషేధించింది (India ban drug combinations). వీటి తయారీ, విక్రయం, సరఫరా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఔషధాల కలయిక వల్ల చికిత్స నయం కావడానికి ఎలాంటి శాస్త్రీయపరమైన ఆధారాల్లేవని నిరూపితమైనట్టు పేర్కొంది. డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డుకు చెందిన నిపుణుల కమిటీ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రెండు, మూడు రకాల ఔషధాలను ఒకే మోతాదులో కలిపి ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలను తయారుచేస్తారు. వీటి పనితీరుపై డీటీఏబీ కొన్నేళ్లుగా సమీక్షిస్తోంది. ఈ క్రమంలోనే చికిత్స మెరుగుదలకు ఎలాంటి ప్రయోజనం లేని 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధం విధించాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు యాంటిబయాటిక్స్, టాపికల్, కాస్మటిక్స్‌కు చెందిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్లను కేంద్రం బ్యాన్ చేసింది.


# ఎక్స్ఛేంజీల ద్వారా మళ్లీ షేర్ల బైబ్యాక్ ఆగస్టు 1 నుంచి: సెబీ బోర్డు ఆమోదం



మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ బోర్డు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా ఓపెన్ మార్కెట్ బైబ్యాక్ పద్ధతిని గతంలో నిలిపి వేయగా, అందులో కొన్ని మార్పులతో ఆగస్టు 1 నుంచి పునరుద్ధరించనున్నట్లు సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. దీంతో పాటు మ్యూచువల్ ఫండ్‌లకు ఇంట్రాడే బారోయింగ్ (రుణాలు) నిబంధనలను సడలించడం, ఇన్వెస్టర్ మరణిస్తే, సెక్యూరిటీల బదిలీ ప్రక్రియను సరళీకరించడం వంటి కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. 66 రోజుల్లోనే పూర్తి చేయాలి: గతంలో షేర్లబైబ్యాక్‌కు 6 నెలల సమయం ఉండేది. ఇకపై ఆఫర్ ప్రారంభమైన రోజు నుంచి 66 పనిదినాల్లోపే పూర్తి చేయాలి. బైబ్యాక్ కాలపరమితిలోని మొదటి సగభాగంలోనే, కేటాయించిన నిధుల్లో కనీసం 40 శాతాన్ని కంపెనీ తప్పనిసరిగా వాడాలి. గతంలో కంపెనీలపై పడే పన్ను భారాన్ని ఇకపై వాటాదార్లపైకి (మూలధన లాభాల రూపంలో) మార్చారు. దీని వల్ల ఓపెన్ మార్కెట్‌లో షేర్లు అమ్మినా లేదా బైబ్యాక్‌లో టెండర్ చేసినా పన్ను ఒకేలా ఉంటుంది. ఈ సమాచారాన్ని ఇమెయిల్/ఎస్ఎంఎస్ ద్వారా కూడా మదుపర్లకు తెలియజేయాలి. మార్కెట్ ఔట్‌ఫ్లో, రావాల్సిన నిధుల మధ్య ఉండే సమయ వ్యత్యాసాన్ని అధిగమించడానికి మ్యూచువల్ ఫండ్స్ ఇంట్రాడే బారోయింగ్ లైన్‌లు వాడుకోవడానికి సెబీ అనుమతించింది. కేవలం రిడెంప్షన్ పేఔట్‌ల కోసమే కాకుండా, అసెట్ క్లాస్‌ల మధ్య పే-ఇన్/పే-ఔట్ సెటిల్‌మెంట్ టైమింగ్స్, ఫారెక్స్ సెటిల్‌మెంట్లు, డెరివేటివ్స్ పొజిషన్ల మార్క్ టూ మార్కెట్ (ఎంటీఎం) మార్జిన్ చెల్లింపుల కోసం కూడా ఫండ్ హౌస్‌లు ఇంట్రాడే రుణాలు తీసుకోవచ్చు. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఏఐఎఫ్‌లు) వేగంగా నిధుల సమీకరణ చేపట్టడానికి గరుడ విధానాన్ని సెబీ ప్రవేశపెట్టింది. చిన్న మొత్తాల క్లెయిమ్‌లను వేగంగా సెటిల్ చేయడం కోసం క్విక్ ట్రాన్స్‌మిషన్ ప్రాసెసింగ్ (క్యూటీపీ) విభాగాన్ని సెబీ ప్రవేశపెట్టింది. రూ.10000 లోపు భౌతిక సెక్యూరిటీల క్లెయిమ్‌లకు; రూ.30,000 లోపు ఉన్న డీమ్యాట్ సెక్యూరిటీల క్లెయిమ్‌లకు ఈ విధానం అందుబాటులో ఉంటుంది. తక్కువ డాక్యుమెంట్‌లతో సులభంగా షేర్లను బదిలీ చేసుకునే పరిమితులను సెబీ సవరించింది. ఒక నమోదిత కంపెనీకి గతంలో రూ.5 లక్షలుగా ఉన్న పరిమితిని రూ.10 లక్షలకు పెంచారు. ఒక బెనిఫిషియల్ ఓనర్ (బీఓ) ఖాతాకు గతంలో ఉన్న రూ.15 లక్షల పరిమితిని రూ.30 లక్షలు చేశారు. వారసులకు ఇబ్బందులను తగ్గించడానికి, బదిలీ సమయంలో మళ్లీ పాన్‌కార్డ్ ఇవ్వాలనే నిబంధనను తొలగించారు. కోర్టు నుంచి విల్ ప్రొబేట్ పొందాలనే నిబంధనను సెబీ మినహాయించింది. విడివిడిగా అఫిడవిట్‌లు, ఎన్ఓసీలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, రెండూ కలిపి ఒకే అఫిడవిట్ కమ్ ఎన్ఓసీ సమర్పించడానికి అనుమతి ఇచ్చారు. ఒరిజినల్ లేదా అటెస్టెడ్ కాపీలతో పాటు, క్యూఆర్ కోడ్ ఉన్న మరణ ధ్రువీకరణ పత్రాల కాపీలను కూడా డిజిటల్ వెరిఫికేషన్ కోసం అంగీకరిస్తారు. విదేశాల్లో జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం, భారతీయ బ్యాంకుల విదేశీ శాఖలు లేదా వాటితో అనుబంధం ఉన్న అంతర్జాతీయ బ్యాంకుల ద్వారా సులభంగా వెరిఫికేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించారు.




## 'దేశ ద్రోహి' అని తిట్టాడు.. గంభీర్‌పై శ్రీశాంత్ ఆరోపణలు



తాజాగా ఓ ఇంటర్వ్యూలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచాడు. మరీ ముఖ్యంగా భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది. గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా తప్పించి.. ధోనిని జట్టుకు మెంటార్‌గా చేయాలని వ్యాఖ్యానించాడు. ఇప్పుడు మళ్లీ గంభీర్‌ను టార్గెట్ చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశాడు. తనను గతంలో 'దేశద్రోహి' అని గంభీర్ అన్నట్లు శ్రీశాంత్ తెలిపాడు. శ్రీశాంత్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. 'లెజెండ్ క్రికెట్ లీగ్‌లో మేమిద్దరం ప్రత్యర్థులుగా ఆడాం. తొలి బంతినే అతడు ఫ్లిక్ చేయడానికి ముందుకొచ్చాడు. అతడి గేమ్ ఏంటో నాకు తెలుసు. గంభీర్ చాలా మంచి క్రికెటర్. అందులో ఎలాంటి అనుమానం లేదు. అతడి కోచింగ్ గురించి పెద్దగా తెలియదు. ఆ తర్వాత నేను బౌన్సర్‌ను సంధించా. ఆ సమయంలో అతడు ఓ మాట అన్నాడు. నన్ను తిట్టాడు. నన్ను ఫిక్సర్‌గా పిలిచాడు.

# లియోనెల్ మెస్సిపై చర్యలు తీసుకోవాలి: అల్జీరియా ఫిర్యాదు



ఫిఫా ప్రపంచ కప్ 2026 తొలి మ్యాచ్‌లోనే అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి హ్యాట్రిక్ కొట్టాడు. దీంతో అర్జెంటీనా 3-0 తేడాతో అల్జీరియాను చిత్తు చేసింది. అయితే, మెస్సిపై అల్జీరియా వరల్డ్ కప్ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మెస్సి వ్యవహరించినా.. రెడ్ కార్డు ఇవ్వలేదని అల్జీరియా ఆరోపించింది. తాజాగా ఫిఫా వద్ద అధికారికంగా ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మెస్సి కాలు అల్జీరియా కెప్టెన్ మాండీ పిక్కను తాకినట్లు వీడియోల్లో కనిపించిందని.. అయినా సరే రిఫరీ చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు లేఖలో అల్జీరియా పేర్కొంది. ఇక అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ అలెక్సిస్ అలిస్టర్ కూడా తమ ఆటగాడు ఇబ్రహీం మజా మోచేతిని తాకినట్లు అల్జీరియా ఆరోపణలు చేసింది. ఈ మ్యాచ్‌కు పోలాండ్‌కు చెందిన షిమోన్ మార్సినియక్ రిఫరీగా వ్యవహరించాడు. అర్జెంటీనా-ఫ్రాన్స్ మధ్య జరిగిన 2022 ప్రపంచ కప్ ఫైనల్‌కూ అతడే రిఫరీ కావడం గమనార్హం. నెయ్‌మర్ వచ్చేస్తాడు.. ఐదుసార్లు ప్రపంచ కప్ విజేత అయిన బ్రెజిల్ ఈసారి డ్రాతో తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. అయితే, ఇవాళ జరిగిన రెండో మ్యాచ్‌లో హైతీని చిత్తు చేసి విజయాలబాటలోకి వచ్చింది. ఈ రెండు మ్యాచుల్లోనూ స్టార్ ఆటగాడు నెయ్‌మర్ జూనియర్ లేకపోవడం గమనార్హం. గాయం కారణంగా అతడు విశ్రాంతి తీసుకున్నాడు. ఈ క్రమంలో బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు అభిమానులకు శుభవార్త. వచ్చే బుధవారం స్కాట్లాండ్‌తో మ్యాచ్‌కు అతడు అందుబాటులో ఉంటాడని బ్రెజిల్ మేనేజ్‌మెంట్ చెబుతోంది. ఆ జట్టు కోచ్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించాడు. 34 ఏళ్ల నెయ్‌మర్ మిడ్‌ఫీల్డర్‌గా ఇప్పటివరకు 129 అంతర్జాతీయ మ్యాచుల్లో 79 గోల్స్ సాధించాడు.



## ఆ సాకుతో.. మధ్యలోనే ఐపీఎల్‌ను వీడేవారిని నిషేధించాలి: గావస్కర్

ఐపీఎల్ సమయంలో విదేశీ క్రికెటర్లు వ్యవహరించే తీరుపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. బీసీసీఐ ఎన్ని చర్యలు తీసుకున్నా.. ఏదొక కారణం చెప్పి సీజన్ మధ్యలోనే వెళ్లిపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో భారత బోర్డు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. లేని గాయం పేరు చెప్పి వెళ్తున్న వారిపైనా నిషేధం విధించాలని పేర్కొన్నారు.



ఇలా ఫేక్ ఇన్‌జ్యూరీతో మధ్యలో వైదొలగడం వల్ల ఫ్రాంచైజీలకు చాలా కష్టంగా మారుతోందని తెలిపారు. "వేలంలోకి వచ్చి.. ఏదైనా ఫ్రాంచైజీ తీసుకున్నాక తాము అందుబాటులో ఉండటం లేదని చెప్పేవారిపై బీసీసీఐ రెండేళ్ల నిషేధం విధించడం బాగుంది. అదే సమయంలో మరొక నిర్ణయం తీసుకోవాలి. కొందరు విదేశీ ఆటగాళ్లు టోర్నీ సమయంలో గాయం పేరు చెప్పి బయటకు వెళ్లిపోతున్నారు. వారికి ఇక్కడి తుది జట్టులో అవకాశం రాకపోవడంతో స్వదేశాలకు వెళ్లి లోకల్ టోర్నీల్లో ఆడుతున్నారు. అలాంటివారిపైనా బీసీసీఐ నిషేధం విధించేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఐపీఎల్ అంటే చాలామంది విదేశీ ఆటగాళ్లు తేలికగా తీసుకుంటారు. కొన్నిసార్లు తమ బోర్డులతో కుమ్మక్కై గాయపడినట్లు సాకుగా చెబుతారు. వేలంలోకి ప్రవేశించే ముందు అంగీకరించినవిధంగా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. చివరి నిమిషంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వల్ల ఫ్రాంచైజీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోలేకపోతున్నాయి" అని గావస్కర్ వెల్లడించారు. 'ఇక్కడ ఓ విషయం గుర్తుపెట్టుకోవాలి. ప్లేయర్ ఫీజులో ఆయా బోర్డులకు 10 శాతం వెళ్తుంది.

## అఫ్గాన్‌తో మూడో వన్డే.. నిలకడగా ఆడుతున్న భారత ఓపెనర్లు



అఫ్గాన్ నిర్దేశించిన 219 పరుగుల లక్ష్యఛేదనలో భారత ఓపెనర్లు నిలకడగా ఆడుతున్నారు. యశస్వి జైస్వాల్ (20), రోహిత్ (10) పరుగులతో ఉన్నారు. 5 ఓవర్లకు భారత్ స్కోరు 42/0. భారత్‌తో జరుగుతున్న మూడో వన్డేలో అఫ్గానిస్థాన్ 44.2 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. ఆరంభంలో ప్రసిద్ధ్ కృష్ణ (5/23) చెలరేగడంతో ఓ దశలో 36 పరుగులకే అఫ్గాన్ నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో నాలుగో స్థానంలో వచ్చిన హష్మతుల్లా షాహిది (102; 131 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), ఆరో స్థానంలో వచ్చిన అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (50; 56 బంతుల్లో) జట్టును ఆదుకున్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 105 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ ఐదు వికెట్ల ప్రదర్శన చేయగా.. గూర్నూర్‌బ్రార్, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబె ఒక్కో వికెట్ పడగొట్టారు. 40.1 ఓవర్ (హర్ష్ దూబె బౌలింగ్) వద్ద అఫ్గాన్ బ్యాటర్లు పిచ్ మీద పరుగెత్తారు. దీంతో అంపైర్లు ఆ రన్‌ను లెక్కలోకి తీసుకోలేదు. మరోవైపు పెనాల్టీగా భారత్‌కు 5 రన్స్ ఇచ్చారు. దీంతో బ్యాటింగ్ మొదలు పెట్టకుండానే టీమ్ఇండియాకు 5 పరుగులు వచ్చాయి. టీమ్ఇండియాతో జరుగుతున్న మూడో వన్డేలో అఫ్గాన్ బ్యాటర్ హష్మతుల్లా షాహిది (102★) సెంచరీ బాదాడు. 128 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో అతడికిది తొలి సెంచరీ. 44 ఓవర్లకు అఫ్గాన్ స్కోరు 217/9. భారత్‌తో మూడో వన్డేలో అఫ్గానిస్థాన్ ఆలౌట్‌కు చేరువైంది. ఆ జట్టు ఐదు బంతుల వ్యవధిలో మూడు వికెట్లు కోల్పోయింది. హర్ష్ దూబె వేసిన 40.3 ఓవర్‌కు రషీద్ ఖాన్ (5).. ప్రిన్స్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చాడు. తర్వాత అదే ఓవర్‌లో చివరి బంతికి ఘజన్‌ఫర్ (1) రనౌటయ్యాడు. వాషింగ్టన్ సుందర్ వేసిన 41.1 ఓవర్‌కు ఫరీద్ అహ్మద్ (0) కూడా రనౌట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు సుందర్ బౌలింగ్‌లో (39.6 ఓవర్) హష్మతుల్లా సింగిల్ కోసం పిచ్‌పై డేంజర్ ఏరియాలో పరుగెత్తడంతో భారత్ ఖాతాలో ఐదు పెనాల్టీ పరుగులు జోడించారు. 42 ఓవర్లకు అఫ్గాన్ స్కోరు 206/9. హష్మతుల్లా షాహిది (91★)తోపాటు జియావుర్ రెహ్మాన్ క్రీజులో ఉన్నాడు. టీమ్ఇండియాతో జరుగుతున్న మూడో వన్డేలో నాలుగో స్థానంలో వచ్చిన అఫ్గాన్ బ్యాటర్ హష్మతుల్లా షాహిది (81★) సెంచరీ దిశగా దూసుకుపోతున్నాడు. నిలకడగా ఆడుతూ 63 బంతుల్లో అర్ధ శతకం అందుకున్న ఇతను.. ఇప్పుడు సెంచరీపై కన్నేశాడు. 35 ఓవర్లకు అఫ్గాన్ స్కోరు 183/5. హష్మతుల్లాతోపాటు మహ్మద్ నబీ (14★) క్రీజులో ఉన్నాడు. భారత్‌తో జరుగుతున్న మూడో వన్డేలో అఫ్గాన్ ఐదో వికెట్ కోల్పోయింది. అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (50; 56 బంతుల్లో) హాఫ్ సెంచరీ చేసి వెనుదిరిగాడు. ప్రిన్స్ యాదవ్ బౌలింగ్‌లో (28.2 ఓవర్) ప్రసిద్ధ్ కృష్ణకు క్యాచ్ ఇచ్చాడు. దీంతో అజ్మతుల్లా, హష్మతుల్లా షాహిది (55★) ఐదో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 36 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఈ జోడీ ఆదుకుంది. వీరు ఐదో వికెట్‌కు 114 బంతుల్లో 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 28.2 ఓవర్లకు అఫ్గాన్ స్కోరు 141/5.

## ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కూ హార్దిక్ దూరం!

ఇప్పటికే అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ఇంగ్లాండ్‌తో సిరీస్‌కూ దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ సమయంలో తగిలిన గాయం నుంచి అతడు పూర్తిగా కోలుకోలేదని వార్తలు



వస్తున్నాయి. అందుకు ఇంకా సమయం కావాలని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఐదు టీ20లు, మూడు వన్డేలు (England ODIs) ఆడేందుకు భారత్ జట్టు ఇంగ్లాండ్ వెళ్లనుంది. జులై 1 నుంచి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఫార్మాట్‌లోకి పునరాగమనం చేయడానికి పాండ్య ఎదురు చూస్తున్నాడు. దీంతో సెలెక్టర్లు ఈ సిరీస్‌కు పాండ్యకు బదులుగా మరో ఆటగాడిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్య పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అయితే, గాయం కారణంగా వన్డే సిరీస్‌లకు అందుబాటులో లేకపోవడం అతడి అవకాశాలకు దెబ్బతీయనుంది. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా వన్డే ప్రపంచ కప్ జరగనుంది. ఈ క్రమంలో పాండ్యను ఫిట్‌గా ఉంచాల్సిన అవసరం ఉందని సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ ఇటీవల పేర్కొన్నారు. అతడిని తాము ఎప్పుడైనా గ్రౌండ్‌లోకి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు




## కేవీఎన్ ప్రొడక్షన్స్ #NN5 మూవీ హ్యూమరస్ క్రియేటివ్ పోస్టర్

**వుదయం సినిమా** రైజింగ్ యంగ్ స్టార్ నార్నె నితిన్ 'మ్యాడ్', 'ఆయ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు. 'జూనియర్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన రాధా కృష్ణతో సరికొత్త రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ కోసం జతకట్టారు. #NN5 చిత్రాన్ని ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. పలు చిత్ర పరిశ్రమలలోని ప్రముఖ తారలతో భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్లను నిర్మించడంలో పేరుగాంచిన కేవీఎన్ ప్రొడక్షన్స్, ప్రస్తుతం దర్శకుడు బాబీ కొల్లితో మెగాస్టార్ చిరంజీవి చేయబోయే చిత్రంతో సహా అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మిస్తోంది.




## 'కామ్రేడ్ కళ్యాణ్' సాంగ్ లాంచ్ ఈవెంట్



**వుదయం:** భిన్నమైన కథలు, ఎంటర్‌టైనింగ్ పెర్ఫార్మెన్స్‌ తో అలరిస్తున్న 'కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' శ్రీ విష్ణు, సరికొత్త నేపథ్యంతో కూడిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో, కోన వెంకట్ సమర్పణలో, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ LLP బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన లభించింది. 1992 నాటి ఆంధ్ర–ఒడిశా సరిహద్దు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఇందులో మహిమ నంబియార్ కథానాయికగా నటిస్తోంది. చిత్ర బృందం ఈ రోజు ఈ సినిమాలోని మొదటి పాట 'ఒరియా పిల్ల'ను లాంచ్ చేశారు.ఈ పాట 'కామ్రేడ్ కళ్యాణ్'లోని రొమాంటిక్ వరల్డ్ ని పరిచయం చేస్తూ, ఒక సున్నితమైన ప్రేమకథను ప్రజెంట్ చేసింది. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ మెలోడీ, ఆకట్టుకునే ట్యూన్‌తో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలను పలికించింది. వింటేజ్ మాధుర్యాన్ని గుర్తు చేసే ఈ గీతానికి సిద్ శ్రీరామ్ తన మంత్రముగ్ధం చేసే వాయిస్ తో ప్రాణం పోశారు. ప్రేమలో మొదటిసారి కలిగే ఆనందం, అమాయకత్వం ఆయన తన స్వరంతో అద్భుతంగా పలికించారు.భాస్కరభట్ల అందించిన సాహిత్యం ఓ ఒరియా యువతిపై ప్రేమలో పడిన యువకుడి భావాలను ఎంతో అందంగా ఆవిష్కరించింది. సహజంగా ప్రవహించే పదాలు పాటలోని మృదుత్వాన్ని మరింత పెంచి వెంటనే లిజినర్స్ కు కనెక్ట్ అయ్యేలా చేస్తున్నాయి.విజువల్‌గా కూడా ఈ పాట ఆకట్టుకుంటోంది. ప్రేమలో మునిగిపోయిన యువకుడిగా శ్రీవిష్ణు తన సహజమైన నటనతో మెప్పించగా, మహిమా నంబియార్ తన అందంతో, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది.మధురమైన స్వరాలు, హృదయాన్ని తాకే సాహిత్యం, సిద్ శ్రీరామ్ గానం, అందమైన విజువల్స్ కలిసి 'ఒరియా పిల్ల'ను ఒక చార్ట్‌బస్టర్‌గా నిలిపాయి. ఈ పాటతో 'కామ్రేడ్ కళ్యాణ్'పై అంచనాలు మరింత పెరిగాయి.

## 'నాగబంధం' ప్రేక్షకులకు గ్రాండ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ అందిస్తుంది




**వుదయం సినిమా:** 'DJ టిల్లు'తో సంచలన విజయాన్ని అందుకున్న రచయితదర్శకుడు విమల్ కృష్ణ, మరో విభిన్నమైన వినోదాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈసారి ఆయన 'చిలక ప్రొడక్షన్స్' బ్యానర్‌పై 'అనుమాన పక్షి' అనే యునిక్ కామెడీ చిత్రం కోసం యంగ్ హీరో రాగ్ మయూర్‌తో జతకట్టారు. రాజీవ్ చిలక, రాజేష్ జగతియాని, హీరాచంద్ దండ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాగ్ మయూర్ సరసన మెరిన్ ఫిలిప్ కథానాయికగా నటిస్తున్నారు. రమణ గోగుల ఆలపించిన ఈ చిత్రంలోని మొదటి పాట 'గులాబ్ జామ్' ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. తాజాగా చిత్ర బృందం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసింది. టీజర్‌లో రాగ్ మయూర్ పోషించిన పాత్రను పరిచయం చేశారు. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ, తన తల్లిదండ్రులను, ప్రేయసిని కూడా అనుమానించే స్వభావం ఉన్న యువకుడిగా కనిపించిన తీరు ఆకట్టుకుంది.

## "హ్రీం" మూవీ టీజర్ లాంచ్



**వుదయం సినిమా :** పవన్ తాతా, చమింద వర్మ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "హ్రీం". ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీమతి సుజాత మల్లాల సమర్పణలో శివ మల్లాల నిర్మిస్తున్నారు. హారర్, మిస్టికల్ థ్రిల్లర్ స్టోరీతో దర్శకుడు రాజేష్ రావూరి రూపొందిస్తున్నారు. ఈ రోజు "హ్రీం" సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. దిగ్దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి చేతుల మీదుగా ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అచ్చిరెడ్డి మాట్లాడుతూ హ్రీం మూవీ టీజర్ చాలా బాగుంది. నిర్మాతగా శివ మల్లాల ప్యాషన్ తెలుస్తోంది. ఆయన ప్రొడ్యూసర్ గా మంచి పేరు తెచ్చుకుని మరిన్ని పెద్ద చిత్రాలు నిర్మించాలి. హీరోయిన్ చమింద వర్మకు ఈ సినిమాతో పేరు రావాలి. అలాగే హీరో పవన్ కు కూడా ఆల్ ది బెస్ట్. రాజీవ్ కనకాల హీరో కావాల్సినవాడు. క్యారెక్టర్ యాక్టర్ గా ఇప్పుడు ఇండస్ట్రీకి మోస్ట్ వాంటెడ్ గా మారాడు. తనికెళ్ల భరణి గారు కూడా ఒక మంచి ఇంపార్టెంట్ రోల్ చేశారు. ఇలాంటి అనుభవజ్ఞులైన నటులు ఈ సినిమాలో మనల్ని భయపెడుతూ ఎంటర్ టైన్ చేయబోతున్నారు. డైరెక్టర్ రాజేష్ రావూరి హ్రీం చిత్రంతో విజయాన్ని అందుకోవాలి. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ హ్రీం అనే మంచి చిత్రాన్ని శివ మల్లాల నిర్మించడం సంతోషంగా ఉంది. టీజర్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాకు పేరు హ్రీం అయినా క్రీమ్ లా అనిపిస్తోంది. హీరోయిన్ చమింద వర్మ చాలా బాగా పర్ ఫార్మ్ చేసింది. రాజీవ్ కనకాల, బెనర్జీ, తనికెళ్ల భరణి..ఇలా కాస్టింగ్ అంతా బాగున్నారు. ఈ సినిమా త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారు. ఎప్పుడు వచ్చినా ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ చిత్ర నిర్మాణం అంటే భయపడుతుంటాం. కానీ మా శివ మాత్రం ప్రొడక్షన్ లో నష్టపోడనే ధైర్యం, నమ్మకం నాకు ఉన్నాయి. ఎందుకంటే అతనికి ఆ పరిజ్ఞానం, లౌక్యం ఉంది. ఈ సినిమాతో వచ్చిన డబ్బులతో మరిన్ని సినిమాలు నిర్మించే అవకాశం శివకు కలగాలని కోరుకుంటున్నా. అన్నారు.

## 'భరతవర్ష' నుంచి ఫస్ట్ సింగిల్ 'వీర జయధీర' రిలీజ్



**వుదయం:** టి. గోపీచంద్ ప్రతిష్టాత్మక చారిత్రక యాక్షన్ చిత్రం 'భరతవర్ష' ప్రతి ప్రమోషనల్ కంటెంట్ తో అంచనాలను పెంచుతూనే ఉంది. సంకల్ప్ దర్శకత్వంలో, శ్రీనివాస చిట్టూరి శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి పవన్ కుమార్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. క్రీ.శ. 642 నేపథ్యంలో సాగే ఈ చిత్రం, విజువల్ గా అద్భుతమైన గ్లింప్స్, టైటిల్ టీజర్ తో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు, చిత్ర నిర్మాతలు ఫస్ట్ సింగిల్ 'వీర జయధీర' విడుదల చేశారు. 'వీర జయధీర' కథానాయకుడి ప్రయాణాన్ని, అతని పరివర్తనను ఆవిష్కరించే పవర్ ఫుల్ పాట గా నిలిచింది.

## 'మకుటం' నుంచి విశాల్ పాడిన 'రైజ్ ఆఫ్ లింగా' పాట విడుదల

**వుదయం:** వెర్సటైల్ హీరో విశాల్ ప్రస్తుతం 'మకుటం' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ మూవీతో విశాల్ దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ ప్రాజెక్ట్‌కి రవి అరుసు కథను అందించారు. విశాల్ 35వ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న ఈ 'మకుటం'ని సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రంగా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. విశాల్ సరసన ఈ చిత్రంలో అంజలి, దుషార విజయన్ నటిస్తున్నారు. ఇప్పటి వరకు 'మకుటం' నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, హీరోయిన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ ను క్రియేట్ చేశాయి.విశాల్ ఈ చిత్రంలో మూడు డిఫరెంట్ లుక్స్, షేడ్స్‌లో కనిపించబోతోన్నారు. తాజాగా విశాల్ ఈ సినిమాలో లింగా అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతోన్నారు. ఈ మేరకు 'రైజ్ ఆఫ్ లింగా' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటను చూస్తుంటే సినిమాలో హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతోన్నట్టుగా తెలుస్తోంది. 'రైజ్ ఆఫ్ లింగా' పాటని విశాల్, జీవీ ప్రకాష్ సంయుక్తంగా ఆలపించారు. ఇక ఈ పాట ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా రికార్డులు క్రియేట్ చేసేలా కనిపిస్తోంది. జూలైలో మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని టీం ప్లాన్ చేస్తోంది. 'మకుటం' మూవీకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు.



## కిరణ్ అబ్బవరం "చెన్నై లవ్ స్టోరీ"



**వుదయం సినిమా :** హీరో కిరణ్ అబ్బవరం "చెన్నై లవ్ స్టోరీ" మూవీ నుంచి మరో సెన్సేషనల్ సాంగ్ 'జిగితార..' వచ్చేసింది. శనివారం సాయంత్రం తిరుపతిలో జరిగిన గ్రాండ్ మ్యూజికల్ ఫెస్ట్ లో ఈ పాటను రిలీజ్ చేశారు. 'జిగితార..' పాటకు అనంత శ్రీరామ్ బ్యూటిఫుల్ లిరిక్స్ అందించగా, సింగర్ కార్తీక్ లవ్ ఫీల్ ప్రతిధ్వనించేలా పాడారు. 'మెలొడీ బ్రహ్మ' మణిశర్మ తనదైన శైలిలో, తనకే సొంతమైన బాణీలో వినసొంపుగా కంపోజ్ చేశారు. 'జిగితార..' పాట ఎలా ఉందో చూస్తే 'జిగితార..జిగితార..దిగినావా మనసారా, ఆకసాన్ని వీడి ఈ ఆకతాయికై భూమి చేరినావు నా మౌన దేవతై, బతకాలనున్నదే ఇక నీకు బానిసై, ప్రతి రోజు నీకిలా సేవ సేయడానికై..' అంటూ ప్రేయసి కోసం ఏదైనా చేసే ప్రేమికుడి మనసుకు అద్దం పడుతూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట "చెన్నై లవ్ స్టోరీ" సినిమాలో శ్రీ గౌరి ప్రియ హీరోయిన్ నటిస్తోంది. "కలర్ ఫొటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో ఈ సినిమా రూపొందుతోంది.

## 'దేశ సంచారి' సాంగ్ లాంచ్

'రావు బహదూర్' కోసం చేసిన డ్యాన్సులు నా కెరీర్‌లోనే చాలా స్పెషల్



**వుదయం సినిమా :** 'రావు బహదూర్' కోసం చేసిన డ్యాన్సులు నా కెరీర్‌లోనే చాలా స్పెషల్. ఇందులోని పాటలు కథను ముందుకు నడిపిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయి: 'దేశ సంచారి' సాంగ్ లాంచ్‌లో హీరో సత్యదేవ్ సత్యదేవ్ 'రావు బహదూర్' నుంచి వింటేజ్ గ్లామర్ సెకండ్ సింగిల్ 'దేశ సంచారి' సాంగ్ లాంచ్

సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ థ్రిల్లర్ 'రావు బహదూర్' చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. వెంకటేష్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమే కాకుండా కథ, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, 'ఓ సుందరి' పాట, టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ రోజు చిత్ర బృందం రెండో పాట 'దేశ సంచారి' ని విడుదల చేసింది. 'దేశ సంచారి' పాట ఆల్బమ్‌కు రెట్రో టచ్, విన్టేజ్ గ్లామర్‌ను తీసుకొచ్చే ప్రత్యేక గీతంగా నిలిచింది. సంగీత దర్శకుడు స్మరణ్ సాయి అందించిన ఈ కంపోజిషన్ ఉత్సాహ భరితమైన బీట్‌లు, ఆకట్టుకునే హుక్స్‌తో అదిరిపోతుంది. వింటేజ్ మాధుర్యాన్ని గుర్తు చేస్తూనే, నేటి ప్రేక్షకులకు కూడా కనెక్ట్ అయ్యేలా ఈ పాటను తీర్చిదిద్దారు. రెహమాన్ అందించిన సాహిత్యం, హేమచంద్ర, ప్రియాంక గజానన్ పాడిన తీరు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి స్వరాలు పాటలోని విన్టేజ్ ఫీల్‌ను మరింత బలంగా ప్రజెంట్ చేశాయి. ఈ పాటలో ప్రధాన ఆకర్షణ దాని విజువల్ ప్రెజెంటేషన్. భారీ స్థాయిలో రూపొందించిన పబ్ సెటప్‌లో సత్యదేవ్, హైడీ కరోలా శ్రవణ్ ముప్పిరి కొరియోగ్రఫీ చేసిన సాల్సా స్టయిల్ లో డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రతి ఫ్రేమ్‌ను మరింత ప్రత్యేకంగా మార్చాయి. రెట్రో వైబ్, అద్భుతమైన మ్యూజిక్, స్టైలిష్ విజువల్స్‌తో 'దేశ సంచారి' పాట సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న 'రావు బహదూర్'లో ఒక రిఫ్రెషింగ్ మ్యూజికల్ మూమెంట్‌గా నిలుస్తోంది.

## కంప్లీట్ రోలర్ కోస్టర్ లవ్ ఎంటర్ టైనర్ "లవ్ జాతర"



టీజర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ అచ్చిరెడ్డి మాట్లాడుతూ హ్రీం మూవీ టీజర్ చాలా బాగుంది. నిర్మాతగా శివ మల్లాల ప్యాషన్ తెలుస్తోంది. ఆయన ప్రొడ్యూసర్ గా మంచి పేరు తెచ్చుకుని మరిన్ని పెద్ద చిత్రాలు నిర్మించాలి. హీరోయిన్ చమింద వర్మకు ఈ సినిమాతో పేరు రావాలి. అలాగే హీరో పవన్ కు కూడా ఆల్ ది బెస్ట్. రాజీవ్ కనకాల హీరో కావాల్సినవాడు. క్యారెక్టర్ యాక్టర్ గా ఇప్పుడు ఇండస్ట్రీకి మోస్ట్ వాంటెడ్ గా మారాడు. తనికెళ్ల భరణి గారు కూడా ఒక మంచి ఇంపార్టెంట్ రోల్ చేశారు. ఇలాంటి అనుభవజ్ఞులైన నటులు ఈ సినిమాలో మనల్ని భయపెడుతూ ఎంటర్ టైన్ చేయబోతున్నారు. డైరెక్టర్ రాజేష్ రావూరి హ్రీం చిత్రంతో విజయాన్ని అందుకోవాలి. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ హ్రీం అనే మంచి చిత్రాన్ని శివ మల్లాల నిర్మించడం సంతోషంగా ఉంది. టీజర్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాకు పేరు హ్రీం అయినా క్రీమ్ లా అనిపిస్తోంది. హీరోయిన్ చమింద వర్మ చాలా బాగా పర్ ఫార్మ్ చేసింది. రాజీవ్ కనకాల, బెనర్జీ, తనికెళ్ల భరణి..ఇలా కాస్టింగ్ అంతా బాగున్నారు. ఈ సినిమా త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారు. ఎప్పుడు వచ్చినా ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

వుదయం సినిమా : పవన్ తాతా, చమింద వర్మ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "హ్రీం". ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీమతి సుజాత మల్లాల సమర్పణలో శివ మల్లాల నిర్మిస్తున్నారు. హారర్, మిస్టికల్ థ్రిల్లర్ స్టోరీతో దర్శకుడు రాజేష్ రావూరి రూపొందిస్తున్నారు. ఈ రోజు "హ్రీం" సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. దిగ్దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి చేతుల మీదుగా ఈ చిత్ర

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.